## VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 31

# విషయ సూచిక


**దేవుడు**

దైవత్వము యొక్క విశిష్టత 11

మానవునితో నేడు దేవుడు ఎట్లు మాట్లాడుచున్నారు? 16

**దేవుని గ్రంథము**

దేవుని ఆలయము 20

దేవుని గ్రంథాలయము 22

దేవుని వలన కలిగిన బైబిలు 25

బైబిలును మనం ఎందుకు తెలిసికొనాలి? 28

వాక్యము యొక్క ఏడు వింతలు 30

నీవు ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా? 32

**క్రీస్తు – క్రీస్తు సంఘము**

రాజులకు రాజైన యేసుక్రీస్తు 34

నీవెవరికొరకు చూచుచున్నావు? 37

నమ్మశక్యము కాని యేసు 38

మనము చూడగలిగితే 40

పునరుత్థానుడైన క్రీస్తు 42

**క్రైస్తవుడు – ఆరాధన**

క్రైస్తవుడు యెవరు? 45

రక్షణానందము 49

రక్తమా? నీరా? 51

గొప్ప విలువ గల ముత్యము 54
అపొ.కా. 8:1-3లో గొప్ప సంఘటనలు 56
పరిశుద్ధ దేవుని ఆరాధన 58
ఇచ్చుటలో 12 రకములైనవారు 61

క్రైస్తవ జీవితము


నాలుక సమస్యలను తెచ్చునా? 64
అహంకార దృష్టి 66
లేనివాటిని పలుకు అబద్ధ సాక్షి 68
నిరపరాధులను చంపు చేతులు 70
దుర్యోచనలు యోచించు హృదయము 73
కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములు 76
అన్నదమ్ములలో జగడము పుట్టించువాడు 79
తీర్పునాడు నీవేమి చెబుతావు? 82
ఎవడును అతిశయింపకుండునట్లు 84

ప్రత్యేకాంశములు

ఎస్తేరు 85
యెఫ్తా యొక్క కుమార్తె 88
ఇస్కరి యోతు యూదా 92

**Editorials:**

Soul Conscious - Louis Rushmore 3
What Happens in Baptism? - Jerry Bates 6
You Can't Argue with God's Word - J.C. Choate 8



# Soul Conscious

### Louis Rushmore

*"Male pattern blindness"* is a phrase that I have heard on occasion being muttered by some woman, maybe even my wife, regarding men and perhaps me in particular. That expression is likely to occur, for instance, if I were unable to find something in the refrigerator, although whatever for which I was searching was plainly in view. (I tend to think, however, if there is such a thing as "male pattern blindness," there must also exist sometimes "female pattern blindness.") Someone else might utter another idiom when something obviously visible cannot be discovered, such as, "If it were a snake, it would've bitten you!" All of us, I suppose, on occasion are oblivious to what should be obvious to us. Most of the time, though, our "blindness" when trying to locate something is relatively unimportant, and pertains to mundane matters associated with daily life.

Yet, it is a serious human failing when we appear to be blinded to spiritual matters, which pertain to one's eternal life. It is alarming when the children of God seem to have little concern for their own spiritual wellbeing and even less interest in the spiritual welfare of other people. The priority of seeking spiritual pursuits ahead of material needs was clearly stated by our Lord Jesus Christ. *"Therefore do not worry, saying, 'What shall we eat?' or* **'What** *shall we drink?' or 'What shall we wear?' For* **after** *all these things the Gentiles seek. For your* **heavenly** *Father knows that you need all these things. But seek first the kingdom of God and His righteousness, and all these things shall be added to you* "(Matthew 6:31-33

NKJV). Nevertheless, the children of God have a long history of being blinded to spiritual things. ***"And in them the prophecy of Isaiah is fulfilled, which says: 'Hearing you will hear and shall not understand, And seeing you will see and not perceive; For the hearts* of this *people have* grown *dull. Their ears are hard of hearing, And their eyes they have closed, Lest they should see with their eyes and hear with their ears, Lest they should understand with their hearts and turn, So that I should heal* them"** (Matthew 13:14-15; Isaiah 6:9-10).

Is it any wonder that our Lord called upon His disciples to look beyond the material world in which they lived? Jesus Christ challenged His followers to be **soul conscious** when He said, ***"Do you not say, 'There are still four months and then comes the harvest'? Behold, I say to you, lift up your eyes and look at the fields, for they are already white for harvest!"*** (John 4:35). Jesus was not talking about farming and harvesting a physical crop at the conclusion of a growing season. Rather, He used an example from agriculture to emphasize the requirement for His disciples to participate in His ministry ***"to seek and to save*** **that** ***which is lost"*** (Luke 19: 10). This is consistent with our Lord's parting words to HIS apostles immediately preceding His Ascension. " ...***Go into all the world and preach the gospel to every creature. He who believes and is baptized will be saved...*** " (Mark 16: 15).

**Individual Christians need to be soul conscious.** We must realize that our own bodies are merely vehicles that house our respective souls. The soul within an individual is comparable to a person riding inside of a vehicle such as an automobile. The car is not the person, but the person is in the car; the car and the rider inside it are separate. Eventually, the vehicle's passenger will leave it, and ultimately, one's soul will leave his body (James 2:26), unless the Second Coming occurs in one's lifetime (1 Thessalonians 4: I 5).

We must develop the disposition of identifying ourselves first and primarily as souls while secondarily identifying with the bodies that house our respective souls. Christians need to look at family members, friends, neighbors, coworkers, classmates and people in general differently from


the way in which we typically view them. Purpose to look at them from the inside out - visualizing them as souls before we identify and classify them respecting their bodily characteristics (e.g., faces, stature, gender and race). Everyone is foremost a precious soul, each soul by itself more valuable than all of this world's wealth were it amassed together (Matthew 16:26). Christians must be soul conscious.

**The Churches of Christ need to be soul conscious.** Individual congregations and collectively the congregations that comprise the brotherhood or universal church need to view humanity on the basis of their souls. The soul conscious church will view itself first as an assembly of souls and only secondarily think of itself along the lines of a collection of physical bodies. Instead of focusing primarily on gender, generations and race, think first and primarily of the souls within the children of God. Looking beyond the confines of congregational membership, see the world for what it is spiritually· billions of precious souls that happen to be housed presently in mortal bodies.

(Of course, faithful Christians must be aware of gender specific roles assigned by Scripture to men and to women. The emphasis herein is only to look to the spiritual nature of humankind to promote spiritually healthy behavior and improve evangelistic outreach to non-Christians and unfaithful Christians.)

Parents, your children are souls abiding in temporary dwellings bodies. Brethren, your family members are souls wrapped in flesh. Souls are everywhere around us wherever we see anyone. Every person on planet earth is a soul in need of the Gospel of Jesus Christ and the salvation that it offers and the eternal life it promises. Truly, with souls around everyone of us, the spiritual fields are white unto harvest.

**Be soul conscious! See souls through spiritual glasses.** Our own salvation and the redemption of the souls of others is dependent upon you as well as the Lord's church being soul conscious. What do you see when you view the persons with whom you interact?



# What happens in Baptism?


Jerry Bates

There are few religious acts about which there is more controversy than baptism. Most of the Christian world does not believe that it has anything to do with our salvation. Many say that it is only a symbolic ritual to show what has already taken place in our hearts and our lives, namely, the forgiveness of our sins. No passage speaks against this attitude more clearly than Romans *6:3-4*. ***"Or do you know that as many as of us as were baptized into Christ Jesus were baptized into His death? Therefore we were buried with Him through baptism into death, that just as Christ was raised from the dead by the glory of the Father, even so we also should walk in newness of life".*** We need to understand that Romans 6 is not about baptism. It is about sin. The word "sin" appears 16 times in this chapter. Paul was encouraging Christians to remember what took place when they were baptized. I do not know of anyone who questions the fact that faith in the sacrifice of Christ is the basis for our forgiveness. Thus, the question is, **"When are our sins washed away?"**

Paul said' that it occurs in baptism. Baptism is much more than a mere symbol or ritual. It is more than a physical act of obedience. In Romans 6:2, Paul taught that we died to sin when we were baptized. In 6:3, Paul declared that we are baptized into Jesus Christ as well as baptized into His death.

Most people would agree that it is the blood of Jesus that actually washes away our sins (Revelation I :5), but how can we contact the blood of Jesus? The blood of Jesus was shed at the

cross. When Jesus died, a soldier put a spear into the side of Jesus, and blood and water flowed out (John 19:34). When we are baptized, we are baptized into the death of Jesus, which is where the blood was shed. Thus, we come in contact with the blood of Jesus, which washes away our sin. No one can be saved without dying to sin. No one can be saved without being united with Christ. No one can be saved without contacting the blood of Jesus. All of these occur in baptism, according to the apostle Paul.



Paul also said that after baptism, we are raised to walk in newness of life. In baptism, Paul wrote how our baptism is, in effect, a re-creation of the death, burial and resurrection of Jesus. Jesus ended His physical life, but only to begin a new resurrected life. In like manner, we die to sin; thus, we end our previous lives of sin and begin new lives of purity. **We do not just change a few things or erase a few mistakes. We start new lives.** This makes baptism the physical point at which our old lives end and our new lives begin. ***"Therefore, if anyone is in Christ, he is a new creation, old things have passed away, behold, all things have become new"*** (2 Corinthians 5: 17). Consequently, we begin a life of single-minded devotion to Jesus.

Considering what Paul penned that happens at baptism, how can anyone say that baptism is only a ritual or a symbol? While it is a symbol, what it symbolizes actually comes to pass, not by the power of any man or the water, but by the power of God. †



# You Can't Argue with God's Word

*J.C. Choate*

So many people want only the portion of God's Word that suits their belief, practice or situation. This leads them to accept part of it and to reject the rest. They try to explain, argue and reason it away. This is an abuse and a misuse of Holy Writ. We should want the truth and all the truth in a verse of Scripture. We should not stop there, however, but go on to accept the truth in every other verse. We should want to know all of the Lord's will for us. We should want to obey the whole truth and teach it to others. Willful ignorance or rejection of any part of God's Word will not help us or anyone else. **Partial truth is not enough.**

There are those who teach that all one must do to be saved is to believe. Verses like John 3: 16; 3:36; 5:24 and Acts 16:31 are used to support this. In view of what other verses teach, there might be some argument as to whether this is all that God requires, but there can be no argument about the necessity of belief or faith itself. We know that these verses definitely teach that one must believe. Yet, these are not the only verses of Scripture to be considered when it comes to the salvation or the soul. Perhaps those who use these verses to teach "faith only" have isolated them. Maybe they have misunderstood and limited the meaning of faith.

Christ told us that one must **repent** or perish (Luke 13:3). Paul said that God commands all


men everywhere to repent (Acts 17:30). There are other verses that teach and emphasize the need for repentance. One might conclude that the most important thing that one must do to be saved is to repent of his sins. At the same time, one might argue that there is more to salvation than this. Regardless, there is one point on which there can be no argument and that is that God requires the sinner to repent of his sins.

There are several verses that stress the necessity of baptism (Acts 22:16; Romans 6:3). Does this mean that "baptism only" saves? Is not faith necessary? What about repentance? These questions may be brought up and discussed, but there can be no doubt about the necessity of baptism, if one is going to accept all of the truth of God's will. Peter told the people on the day of Pentecost that they should repent and be baptized for the remission of their sins (Acts 2:38). Though nothing is said about faith, the question that was asked about salvation shows clearly that they believed already. However, regardless of which points are left out, the question is: What is stated? ***"Repent, and let every one of you be baptized in the name of Jesus Christ for the remission of sins..."***. There can be no discussion on this point. **All we can do is accept it.**

Whether we are dealing with the plan of salvation or some other subject, we ought to approach our study of the Bible with the attitude that we are going to accept all the truth in every verse and that we are going to accept every command in every statement.

Obviously, the Lord has not given all the truth in one verse, or even in a number of verses. Neither has He given all the commands of the Gospel in one verse. We cannot stop with one verse or two on any subject, but we must go on to read and study all of God's Word and harmonize it. We must accept all the truth in any given verse and then go on to the next verse. By so doing, we will be able to sec all that the Lord requires of us. Only by believing and obeying the whole truth can we be saved. There can be no argument about this.

Certainly, we should never find ourselves in a situation where we are forced to argue with God's Word. Neither should we ever put ourselves in a position where we have to reject any truth



in order to stay with some belief we have already accepted. If we do, we will lose every time-and, finally, **that decision to reject portions of God's Word will cause our souls to be lost eternally.** What a tragic price to pay for human pride or stubbornness, or whatever attitude might cause us to close our minds to truths that we don't want to accept!

It is vital that we remember the words of our Lord, ***"He that rejects me, and receives not my words, has one that judges him: the word that I have spoken, the same shall judge him in the last day. For I have not spoken of myself; but the Father which sent me, he gave me a commandment, what I should say, and what I should speak. And I know that his commandment is life everlasting: whatsoever I speak therefore, even as the Father said unto me, so I speak"*** (.John 12:48-50).


Even our Lord did not have the temerity to change God's message. Surely, no human would dare to do such a thing.

†

# దైవత్వము యొక్క విశిష్టత

## (The Importance of The God Head)

*- Jerry Bates*



దైవత్వాన్ని గూర్చి పలుమంది పలు విధాలుగా చెబుతారు గాని అది చాలా ప్రాముఖ్యమైన అంశము. దేవుని అర్థము చేసికొనడం మనకు కష్టం. అది ఆశ్చర్యము కాదు. పరిమితి గల జ్ఞానముతో పరిమితి లేని దేవుని మనం అర్థం చేసికొనడానికి ప్రయత్నించుచున్నాము గనుక యిది ఆశ్చర్యము కాదు. అయినను ఈ ప్రాముఖ్యాంశమును క్రైస్తవులు గ్రహించుకోవాలి. దైవత్వము

అనగా తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడు కలిసి ఒకే దేవుడై యున్నారు. వీరు ముగ్గురైయున్నను ఒకే దేవుడై యున్నారు. లాటిన్ భాషలో ఆయన ముగ్గురైయున్న ఒకే దేవుడని చెప్పబడింది. ఈ సిద్ధాంతము గ్రహించు కొనుటకు కష్టమైనందున అనేకులు దానిని బహిరంగముగా కాదందురు. లేదా వారు దానిని మార్చుదురు. అందు వలన యేసు యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు దైవత్వాన్ని వారు నిరాకరించు దురు. ఈ పాఠములో దైవత్వాన్ని గూర్చిన సిద్ధాంతము ప్రాముఖ్యమా? అను ప్రశ్నకు జవాబును వెదుకుదాం. తదుపరి యేసు ప్రభువు యొక్క దైవత్వాన్ని గూర్చిన బైబిలునందలి పరిపూర్ణ ఋజువులను గమనించుదాం. చివరిగా దైవత్వాన్ని గూర్చిన బోధ మనకు అవసరమా? యను దానిని పరిశీలించుదాం.

### ఈ సిద్ధాంతమును కొందరు ఎందుకు నిరాకరించుదురు?

ఈ సిద్ధాంతము వలన ప్రయోజనం యేమీ లేదని కొందరు చెబుతారు. దైవత్వము యదార్థము కాకపోతే నైతిక, సాంఘిక వాదనలలో మార్పు యేమీ వుండదు అని వారు భావిస్తారు. క్రైస్తవ సాహిత్యము పెద్దగా మార్చబడవలసిన అవసరం యేమీ వుండదు. దైవత్వాన్ని గూర్చిన సిద్ధాంతాన్ని చాలా మంది క్రైస్తవులు ఎరుగరు గనుక దీనిని గూర్చి మనం పట్టించుకోనక్కరలేదు. సత్యాన్ని గూర్చి చెప్పినప్పుడు దానితో నాకేమి పని యని చాలా మంది చెబుతారు. మరియు ఈ సిద్ధాంతము వలన క్రైస్తవులు పలు విధములుగా చీలిపోయారు. అందువలన దీనిని విసర్జించాలని వారంటారు.

దైవత్వాన్ని గూర్చిన సిద్ధాంతము వలన యితర మతముల వారు క్రైస్తవ్యాన్ని హేళన చేస్తారు. క్రైస్తవులు కూడ బహుళ దేవుండ్లనే కలిగియున్నారని వారందురు. ఒక విధంగా చూస్తే త్రియేకుడైన దేవుడనుట ఆశ్చర్యం కలిగించును. ఇంకో విధంగా చూస్తే అది స్వవిరుద్ధము! అందువలన దీనిని గూర్చి బోధించ నక్కర్లేదని చాల మంది చెబుతారు.

### దైవత్వము యొక్క ప్రాముఖ్యత

అయితే ఈ సిద్ధాంతము చులకన యైనది కాదు. ఏలయనగా అది దేవుని తత్వాన్ని గూర్చినట్టిది. దైవత్వములో ఒక అంశము అవతారము; దేవుడు మానవునిగా అవతరించుట. మానవునికి శోధనలు బాధలు సంభవించినప్పుడు దేవుడెక్కడ వున్నాడు? అని ప్రశ్నిస్తారు. అయితే మానవుని సాధకబాధకాల యెడల దేవుడు ఉదాసీనుడు కాదని క్రీస్తు అవతారము సూచించుచున్నది. ఈ లోకాన్ని రక్షించుట కొరకు ఆయన ఈ లోకంలో ఒక భాగమయ్యారు. యేసు దైవత్వములో ఒక భాగమైయుంటే ఆయన యిష్టపూర్వకముగానే బలి అయ్యారు.

తదుపరి, దైవత్వము మిగతా మతాల నుండి క్రైస్తవ్యాన్ని వేరు చేయుచున్నది. పలు మతములున్న ఈ సమాజంలో అన్ని మతములు సమానమేయను బోధ కొందరిలో యున్నది. వాటి మధ్యనున్న విభేదములు పరిష్కరింపబడవచ్చును లేదా వాటిని లెక్క చేయనక్కరలేదు. అయితే దైవత్వము అట్టి నమ్మికను అసాధ్యపరచును. దైవత్వము ఇంకొక మతమునకు అంటు కట్టబడదు. అది అసాధారణమైనది.

## ఎవరికి ప్రార్థించాలి?

మనం ఎవరికి ప్రార్థన చేయాలి? అనే అంశమును క్రైస్తవులు సాధారణంగా తర్కించుచుందురు. తండ్రియైన దేవునికి తప్ప మరెవనికిని ప్రార్థన చేయరాదని బైబిలు చెప్పుచున్నందున ప్రార్థనలన్నీ తండ్రియైన దేవునికే సమర్పించబడాలి. అందువలన దైవత్వములోని ప్రతి వ్యక్తి వేరొకని నుండి వేరుగాయున్నట్లు యిది చిత్రీకరించుచున్నది. దైవత్వములో ఆయా వ్యక్తులు కొన్ని ప్రత్యేక పనులు నిర్వహించుచున్నట్లు కనబడినను అన్ని విషయములలో వారు ఏకమై ఆయా పనులు చేయుచున్నారు.

క్రీస్తు నామమున మనము దేవునికి ప్రార్థన చేయునప్పుడు పరిశుద్ధాత్ముడు మనకు సహాయము చేయును (రోమా 6:26,27; యోహాను 15:16; 16:23). గనుక మనము తండ్రియైన దేవునికి ప్రార్థన చేయుచుండినను ప్రార్థనకు జవాబిచ్చుటలో ముగ్గురు ఏకమై యుందురు. అందువలన దైవత్వములోని వేర్వేరు వ్యక్తుల మధ్య యున్న ఈ ప్రత్యేకతను మనము తెలిసికొనవలసి యున్నది. మన ప్రార్థనలు, ఆరాధన అంతయు తండ్రియైన దేవునికి ఒక్కరికే గాక త్రియేక దేవునికి ఉద్దేశించబడినవి.

## దైవత్వములో ఒక్కొక్కరిని ఎట్లు గ్రహించుకొనుచున్నాము?

ఒకరితో నొకరికి గల సంబంధమును బట్టి దైవత్వము మనకు ఒక మాదిరియై యున్నారు. దైవత్వములోని ముగ్గురు మూర్తులు నిత్యత్వము, సర్వ సమానత్వము కలిగియున్నారు. వేరొక పాఠములో యేసు తన్ను తాను తగ్గించు కొనుటను గూర్చి తెలిసికొందుము. అయితే యేసు యొక్క తగ్గింపుతత్వము ఆయన అవతారమును గూర్చినట్టియై యున్నదేగాని, అది ఆయన నిత్యతత్వ మును గూర్చి కాదు. తండ్రియైన దేవుడు, యేసు ఏకమైయున్నలాగున మనమును ఏకమై యుండాలని యేసు చెప్పారు (యోహాను 17:11,21). ఆయన శిష్యులమైన మనము అందరము ఏకమైయుండా లనునది గ్రహించుకోవా లంటే, దైవత్వము లోని ఏకత్వము, ఐక్యతలను గ్రహించు కోవాలి.

మొదటిగా, క్రైస్తవులందరు విలువలో సమానులే. వారిలో అనేకులకు

వివిధమైన తలాంతులు శక్తి సామర్థ్యాలు, పనులు ఉండవచ్చునేమో గాని దేవుని దృష్టిలో మనందరము విలువలో సమానులమే. "క్రీస్తులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు. దాసుడని స్వతంత్రుడని లేదు. పురుషుడని స్త్రీయని లేదు. యేసు క్రీస్తు నందు మీరందరు ఏకముగా యున్నారు" (గలతీ 3:27). గనుక ఒకరి కంటె మరొకరు ఎక్కువని గాని తక్కువ యని గాని యెంచుట సమంజసము కాదు. ఒకని కంటె యొకడు ఎక్కువయని తక్కువయనే భావముల వలన సంఘము లో అనేక సమస్యలు ఉత్పన్నమగును. దైవత్వములోని ముగ్గురు మూర్తుల మధ్య అధికార వాంఛయున్నట్లు మనము ఎన్నడు ఊహించలేము. ఆయన సంఘములో కూడ అట్లే యుండవలెను.

రెండవదిగా ఒకని కంటె మరి యొకడు హెచ్చింపబడకూడదు. సంఘ ములో బోధకుడు పెద్దలు మిగతా వారి కంటె ఎక్కువ కనబడచు యుందురు. మిగతావారి కంటె కొందరికి హెచ్చు తలాంతులు ఉండవచ్చును. సంఘము నకు వారు చేయు పరిచర్యలు కొందరి కంటే ఎక్కువగా యుండవచ్చును. కొందరి ఆర్థిక ఉన్నతస్థితిని బట్టి వారు మిగతావారి కంటె ఎక్కువ ఇయ్యు వచ్చును. అట్టి పరిస్థితులలో వారిని మిగతా వారి కంటె మిన్నగా ఎంచుచుండ వచ్చును. యిది మానవ సహజనైజము. అయితే దేవునిలో అట్టి నైజము యేమీ లేదు. ఇక్కడ రెండు ఉదాహరణలు గమనించవచ్చును. బీద విధవరాలు రెండు కాసులు మాత్రమే యిచ్చినను, ధనికులందరి కంటే ఆమె ఎక్కువ యిచ్చె నని యేసు ఆమెను అభినందించుచు చెప్పెను. యాకోబు పత్రిక రెండవ అధ్యాయములో సంఘములో ధనికులను హెచ్చుగాను బీదలను తక్కువగాను చూచుట యాకోబు ఖండించెను. క్రైస్తవులందరినీ విలువలోను, స్థాయిలోను దేవుడు సమానముగా చూచును. మనము కూడ అట్లే ప్రవర్తింపవలెను.

ఇంకా 1కొరింథీ 12వ అధ్యాయ ములో పౌలు సంఘమును శరీరముతో పోల్చుచున్నాడు. భౌతిక శరీరములో అనేక అవయవములుండినను, ప్రతి అవయవమునకు ఒక ప్రత్యేక పని యుండును. అట్లే సంఘములో కూడ అనేక మంది సభ్యులుండినను వారందరు ఒకే శరీరమై యుందురు మరియు ప్రతి వాని పని వేర్వేరుగ యుండును. అయినను బలహీన సభ్యులు ప్రాముఖ్యులు కారని ఎంచరాదు. సరిగదా ప్రతివాడు శరీర క్షేమాభివృద్ధి కొరకు కృషి చేయవలెను. మన శరీరములో ఏ చిన్న అవయవము సరిగ పనిచేయకపోతే ఆ శరీరము ఆరోగ్యవంతము కాదని తలంచుదుము. అట్లే సంఘములో సభ్యులందరు ఏకమై, సరిసమానముగా ఎంచబడకపోతే అది ఆరోగ్యవంతమైన సంఘము కాదు.

ఇదే సూత్రము స్థానిక సంఘముల మధ్యను కూడ అనుసరించుచుండవలెను. ఒక స్థానిక సంఘము యొక్క పని మిగతా స్థానిక సంఘముల పై ప్రభావము చూపునను సంగతిని పలుమారులు మరతురు. స్థానిక సంఘములు ఒకదాని కంటె ఇంకొకటి పెద్దదిగా కనబడుటకు పోటీపడుదురు. అభివృద్ధి జెందు నుద్దేశ్యములో దోషమేమియు లేదు గాని, మనం మిగతా స్థానిక సంఘములను కూడ మనస్సునందుంచుకొనవలెను. వ్యాపార సంస్థలతో క్రైస్తవ్యమును పోల్చరాదు. వ్యాపార సంస్థలు మిగతా వాటిని నాశనం చేసి తామే గొప్పగా వుండాలని పోటీపడుదురు. వ్యాపార విషయాల్లో అట్టిది సహజం. సంఘము లయితే తమ వనరులను యితరులకు కూడ వాడుచు ఆయా స్థానిక సంఘములు బలవడునట్లు వయోగపడవలెను. దైవత్వములోని ముగ్గురు మూర్తులలో ఒకరు మిగతావారికి కంటే ఘనముగా ఉండుటకు ఎన్నడు ప్రయత్నించరు. అట్టిది అసంభవము.

ఇదే సూత్రము మన కుటుంబము లలో కూడ కనబడును. కుటుంబములో ఏ సభ్యుడు కూడ మిగతా వారి కంటే ఎక్కువ కాదు, తక్కువ కాదు. అట్లే కుటుంబ క్షేమాభివృద్ధి నిమిత్తము అందరు కష్టపడి పనిచేయవలెను. దైవత్వములో ముగ్గురు మూర్తులు ఏకమై యుండి ఒకే గమ్యము కొరకు కలసి పని చేయుదురు.

**ముగింపు :**

మన జీవితంలో దైవత్వము యొక్క ప్రభావమును మనం ధ్యానించుచయు న్నాము. దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్ముడు తన సేవకుల జీవితములలో నివసింతురు. గలతీ 2:21లో "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను. ఇక మీదట జీవించువాడను నేను కాదు గాని, క్రీస్తే నా యందు జీవించుచున్నాడని" పౌలు వ్రాసాడు. మన ద్వారా దేవుడు జీవించాలంటే మనం దేవుని యొక్క తత్వమును గ్రహించుకోవాలి. క్రైస్తవుల వలె మనం ఒండొరుల యొక్క సంబంధులము అని తరచు మనం చెప్పుకొందుము. గాని అదెట్లో మరతుము. ప్రేమ వలన మనం ఫలానివిధముగా నడుచుకోవాలని చెప్పుచుయుంటాము. అది వాస్తవమే. అయినను అది దేవునిదే ఏలయనగా దేవుడు ప్రేమయై యున్నారు (1 యోహాను 4:8).

మనం ఒండొరుల యెడల ఎట్లు ప్రవర్తిస్తావెూయననుది చివరకు దైవత్వములో యున్న ఏకత్వము ప్రేమ వలన సంభవించును. దైవత్వాన్ని మనం నిర్మూలించితే మన జీవిత ఆధారమును కోల్పోయినట్లే. అదెంత ప్రాముఖ్యమో నీవు గమనించాలి!

— జెర్రీ జేట్స్

# మానవునితో నేడు దేవుడు మాట్లాడుచున్నారా?
## (Does God Speak To Man Today?)

*- J.C. Choate*



బైబిలు నందు పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన కలవు. బైబిలు సంపూర్ణమైన దేవుని వాక్యము. దాని యందు దేవుని మాటలు కలిగి ఉన్నదిగా గ్రహించవలెను. క్రీస్తు సిలువ వేయబడక మునుపు పాత నిబంధన ప్రజలకు దేవుని వాక్యముగా ఉండేది. క్రీస్తు మరణించిన తరువాత క్రొత్త నిబంధన దేవుని వాక్యమైయున్నది. మనము ఏ విధముగా రక్షింపబడాలో, ఏ విధముగా జీవించాలో, ఏ విధముగా పరలోకమునకు వెళ్లగలమో క్రొత్త నిబంధన తెలియజేస్తుంది.

దేవుడు నేడు మనుష్యునితో మాట్లాడుదురా? అని మీరు అడగవచ్చు. ఆ ప్రశ్నకు సమాధానం అవును. ముందుగా మనము దేవుడు ఉన్నాడని నమ్ముచున్నాము. ఉనికిలో ఉన్న ప్రతీదీ ఆయన సృజనాత్మక సామర్థ్యానికి నిదర్శనం. ఏమీ లేని దాని నుండి ఏదీ రాదు. నిత్యం దేవుడు ఉన్నాడు. "ఆయన భూమ్యాకాశములను సృజించెను" (ఆది కాండం 1:1). అయితే నరుని నిర్మాణం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే అతని

సృజించిన వానిని మహిమపరచడం. క్రొత్త నిబంధనలో మనము ఈ విధముగా చూడగలము. "సకల యుగములలో రాజై యుండి, అక్షయుడును, అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక. ఆమెన్ (1తిమోతి 1:17). బలవంతముగా దేవునికి విధేయత చూపుట వలన దేవుడు మహిమపరచ బడరు. అతడు విధేయత లేదా అవిధేయత ఎంచుకొనవచ్చును. మనుష్యుడు జ్ఞానముతో నిర్ణయము తీసుకొనుటకు దేవుడు అతని ముందు మంచి చెడు రెండు ఉంచెను. అందువలన దేవుడు తన చిత్తము వివరించుటకు మనుష్యునితో మాట్లాడెను. అలాగుననే పాపము గురించి హెచ్చరించి దాని పర్యవసనాలు తెలిపెను. దేవుడు మనుష్యుని యొక్క నిర్ణయం అతని ఇష్టానికే వదిలేసెను.

దేవుడు మనుష్యునితో ఎల్లప్పుడు మాట్లాడెను. క్రొత్త నిబంధనలో హెబ్రీ గ్రంథకర్త ఈలాగు చెప్పెను. "పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను (హెబ్రీ 1:1-2). ఈ వాక్య భాగము నుండి చాలా తెలిసికొనవచ్చును. ముందుగా దేవుడు నానా సమయములలో నానా విధములుగా మాట్లాడెనని మనకు తెలియజేస్తుంది. రెండవదిగా దేవుడు పూర్వకాలమందును, యుగముల అంతమందును మాట్లాడెనని తెలియ జేస్తుంది. పూర్వకాలమందు పాత నిబంధనలో కనుపరచినట్లు దేవుడు మన పితరులతో లేదా ఇంటి పెద్దలతో నేరుగా మాట్లాడేవాడు. వారు ఆయన మాటను వారి కుటుంబాలకు తెలియజేసేవారు. ఉదాహరణకు దేవుడు నోవాహుతోను, అబ్రహాముతోను ఇతరులతో ఆ కాలమందు మాట్లాడెను. అటు తరువాత యిర్మియా, యెషయా, మోషే లాంటి ప్రవక్తల ద్వారా దేవుడు మానవులతో మాటలాడెను. దేవుని యొక్క చిత్తము శాశ్వతముగా ఉంచబడులాగున ప్రజలు చదువులాగున ఈ కాలములో ఆయన వాక్యము వ్రాయబడియున్నది.

చివరిగా, దేవుడు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా క్రొత్త నిబంధనలో వెల్లడిపరచినట్లు మనతో మాట్లాడెను. యేసుక్రీస్తు మరియు ఆయన శిష్యుల సమక్షంలో పరలోకము నుండి దేవుడు ఈలాగు వినిపించెను. "ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనాందించుచున్నాను, ఈయన మాట వినుడి" (మత్తయి 17:5). శిష్యుడైన యోహాను ఇలా చెప్పెను.. "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను. కృపయు, సత్యమును యేసుక్రీస్తు ద్వారా

కలిగెను" (యోహాను 1:17).

క్రీస్తు స్వయంగా ఇలా చెప్పెను "ఎవడైనను నా మాటలు విని యు వాటిని గైకొనకుండిన యెడల నేనతనికి తీర్పుతీర్చను; నేను లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదు గాని లోకమును రక్షించుటకే వచ్చితిని! నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును! ఏలయనగా నా అంతట నేను మాటలాడలేదు. నేను ఏమనవలెనో యేమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకాజ్ఞ యిచ్చి యున్నాడు. మరియు ఆయన ఆజ్ఞ నిత్య జీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నా" ననెను (యోహాను 12:47-50).

దేవుడు ఎల్లప్పుడు మనుష్యునితో మాట్లాడెను అని చెప్పబడియున్నది. ఏమి తోచని స్థితిలో మానవజాతిని అంధకారములో ఆయన ఎప్పుడూ విడిచిపెట్టలేదు. అలా కాకుండా, మనము జ్ఞానవంతమైన నిర్ణయాలు తీసుకొనులాగున ఆయన చిత్తాన్ని తెలియపరచెను.

క్రీస్తు పూర్వము, దేవుడు మానవులతో ఒక నిబంధన చేసెను. తరువాత ఇశ్రాయేలు ప్రజలు దానిని మోషే ధర్మ శాస్త్రముగా పిలిచిరి. గలతీ 3:19, 24-25 ప్రకారముగా మనము చూచినట్లైతే "అలాగైతే ధర్మ శాస్త్రమెందుకు? ఎవరికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చు వరకు అది అతిక్రమములను బట్టి దానికి తరువాత ఇయ్యబడెను... కాబట్టి మనము విశ్వాస మూలమున నీతిమంతులమని తీర్చుబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక బాల శిక్షకుని క్రింద ఉండము.

పాత నిబంధనను కొట్టి వేయుటకై తన ప్రియ కుమారుడైన యేసుక్రీస్తును సిలువ మరణమునకు అప్పగించెను. దేవుడు మనకు క్రొత్త నిబంధన యిచ్చెను. హెబ్రీ 10:9-10లో ఈవిధంగా చూడగలము. "ఆయన నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చి యున్నానని చెప్పుచున్నాడు. ఇవన్నియు ధర్మశాస్త్రము చొప్పున అర్పింపబడుచున్నవి. ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటి దానిని కొట్టివేయుచున్నాడు. యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము.

దీనిని బట్టి మనము చూచినట్లైతే క్రీస్తు తనకు తాను సిలువకు అప్పగించుకొని రెండవ నిబంధనను స్థిరపరచుటకు మొదటి దానిని కొట్టివేసెను. అది క్రొత్త నిబంధనగా పిలువబడుతుంది.

ఎప్పుడైనా మనతో దేవుడు మాట్లాడు

చున్నారా లేదా అనే ఆలోచన పైకి వచ్చినప్పుడు, చాలా మంది దేవుడు నేరుగా మనుష్యునితో మాట్లాడే పరంగా ఆలోచిస్తూ ఉంటారు. మనకు క్రొత్త నిబంధన రూపంలో దేవుని యొక్క చిత్తము వ్రాయబడి యున్నప్పటికీ, కొంత మంది బైబిలులో ఉండే విధంగా కాకుండా దేవుడు వారికి వినిపించే స్వరములో దర్శనమందు, కలలోను లేదా ఇతర మార్గముల ద్వారా మాట్లాడతాడని చెప్పడం మనం వింటాము. బైబిలు మనకు అలా చెప్పటం లేదు.

మనము ఈ విషయములు స్పష్టం చేసుకుందాం. దేవుడు మనతో మాట్లాడుచున్నారు, ఆయన కుమారుని ద్వారా మాట్లాడుచున్నారు, క్రీస్తు వాక్యము ద్వారా మాట్లాడుచున్నారు. వాక్యము క్రొత్త నిబంధన రూపంలో భద్రపరచబడి యున్నది. కాబట్టి మనము ఎప్పుడైతే క్రొత్త నిబంధనలోని దేవుని వాక్యము చదువుతామో అప్పుడు దేవుడు మనతో మాట్లాడుచున్నారని మనము గ్రహించాలి. దేవుని వాక్యము జీవమై యున్నది. ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా వుండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది (హెబ్రీ 4:12). నీ వాక్యమే సత్యము (యోహాను 17:17). దేవుని వాక్యము శాశ్వతమగు జీవము కలిగినది (1పేతురు 1:23). "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చు వాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును (యోహాను 12:48).

కాబట్టి దేవుని వాక్యము యధావిధిగా ఉంచవలెను. మనము ఏదీ జతపరచ కూడదు, తీసివేయకూడదు. ఈ గ్రంథ మందున్న ప్రవచన వాక్యములను విను ప్రతి వానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా - ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షము లోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండ చేయును (ప్రకటన 22:18-19). దేవుడు ఆయన చిత్తము యావత్తు మనకు బైబిలు ద్వారా తెలియ పరచెను. కాబట్టి ఎవరైనా దేవుడు తనకు క్రొత్త వర్తమానము తెలియజేసెను అని చెప్పినట్లయితే అతడు మోసపోయి నట్లును, అలాగే ఇతరులను మోసపరచు టకు ప్రయత్నిస్తున్నట్లును మనము గ్రహించ వలసిన అవసరము ఉన్నది.

- జె.సి. ఛోట్

# దేవుని ఆలయం
## (God's Template)

*- John Harris*



కొరింధులో యున్న క్రీస్తు సంఘమునకు పౌలు ఇట్లు చెప్పాడు. "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" (1కొరింధీ 6:19,20). కొరింధులోని ప్రజలు ఈ లోకభారములను విడిచి సువార్తకు విధేయులై నిజదేవుని, యేసుక్రీస్తును అంగీకరించిరి. వారు క్రైస్తవులు, క్రీస్తు సంఘస్థులు అయిరి. "మీరు మీ సొత్తుకారు" అని పౌలు వారికి చెప్పాడు. మన దేహము దేవునికే చెందును. ఆయన తన స్వరక్తముతో మనలను కొన్నారు. మన శరీరాత్మలు ఆయనవే. అందువలన మన దేహముతో దేవుని మహిమ పర్చాలి.

క్రైస్తవుడైన వాడు తన శరీరాన్ని దుర్వినియోగం చేసినా, అపవిత్ర పరచినా అతడు దేవుని ఆత్మ నివసించు ఆలయాన్ని అపవిత్రపరుచును. "మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడు చేసిన యెడల దేవుడు వానిని పాడు చేయును" (1కొరింధీ 3:16,17). మనం దేవుని ఆలయమై యున్నాము. గనుక, దేవునితో

పాడుచేయబడకుండు నిమిత్తము మన దేహములను అపవిత్రపరచకూడదు.

పాపమును గూర్చి మత శాఖల వారు వివిధ రీతులుగ బోధింతురు. ఆత్మయే పాపం చేయును గాని దేహము కాదని కొందరంటారు. మరి కొందరేమో శరీరమే గాని ఆత్మ పాపము చేయదంటారు. అయితే ఈ సమస్యకు బైబిలే జవాబిచ్చుచున్నది : "పాపము చేయువాడే మరణము నొందును" (The Soul that sinneth, it shall die) అని యెహెజ్కేలు 18:4లో పరిశుద్ధాత్ముడు చెప్పారు. గనుక "శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి" యని అపో.పౌలు చెప్పాడు (రోమా 6:12). మరల శరీర కార్యములు చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని అతడు చెప్పాడు. అవేవనగా, "జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి" (గలతీ 5:20,21). మానవుని ఆత్మ పాపము చేయును. ఆ పాపము శరీరముతో చేయును. అందువలనే, "మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసు రాకడ యందు నిందారహితముగాను సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక" యని పౌలు ప్రార్థించాడు (1థెస్స 5:23).

కొందరు పొగత్రాగుచు, వారి దేహములను దేవునికి పవిత్రమైన ఆలయముగా యుంచుచున్నామని తలస్తారు. అయితే "పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనాలని" మనకు చెప్పబడి యున్నది (రోమా 12:1). క్రైస్తవులైన వారు పొగత్రాగుచు, మద్యపానము వగయిరా చేయుచు తమ శరీరములను పవిత్రముగా ఎట్లుంచుకొనగలరో నేనెరుగను. పొగ త్రాగుట వలన శరీరానికి ఎంత హాని కలుగునో ఏ వైద్యుని అడిగినా చెప్పును. రోగియైన వానికి వైద్యుడవసరమని యేసు చెప్పారు. సిగరెట్లు తయారుచేసే కంపెనీల వాళ్లే పొగత్రాగుట హానికరమని చెబుతారు. అట్లు ప్రకటిస్తారు. అయినా కోట్లాది ప్రజలు తమ డబ్బిచ్చి హాని కొని తెచ్చి కొనుచున్నారు.


క్రైస్తవులు తమ శరీరములను పవిత్రముగా ఉంచుకోవాలి. ఆత్మ నివసించు గృహమది. మన శరీరాలను పాడు చేసుకొంటే, దేవుడు మనలనే బాధ్యులుగా ఎంచును. అందువలన మన హృదయాలను, దేహములను ఎల్లవేళలా పవిత్రంగా ఉంచుకోవాలి.

- జాన్ హేరిస్

# దేవుని గ్రంథాలయము

## (God's Library)

*- Mike Benson*



దేవునికి అన్నీ తెలుసు కాబట్టి ఆయన చదువు వారని చెప్పుటలో కొంతమట్టుకు మనకు ఆశ్చర్యం కలుగవచ్చును (కొలస్స 2:13; 2దినవృ 16:9). ఆయనకున్న గ్రంథాలయము బ్రహ్మాండమైనది. దాని లోని ప్రతి ప్రతిని ఆయన సునిశితముగా పఠించును. సర్వశక్తుడు గ్రంథములకు కర్తయే గాక ఆయన కడు జాగ్రత్తగా చదువును. అందువలన ప్రతి పేజీలో యున్న ప్రతి సంగతిని గూర్చి ఆయనకు పరిచయమున్నది.

అయితే దేవుని గ్రంథాలయములో ఎటువంటి గ్రంథములుంటాయని నీవడుగ వచ్చును. దిగువ అత్యంత ప్రసిద్ధమైన గ్రంథముల జాబితా ఇయ్యబడియున్నది.

### బైబిలు

దేవుని గ్రంథాలయములో యున్న అత్యంత ఆసక్తికరమైన గ్రంథము ఆయన వ్రాసినదే (1కొరింథి 2:12; 2తిమోతి 3:16; 2పేతురు 1:20,21). దానిని ఆయనే 1600 సంవత్సరముల కాలములో వ్రాయించారు. బైబిలు గ్రంథము ప్రతి యేటా అసంఖ్యాకముగా అమ్ముడగుచున్నది. మరియే ఇతర గ్రంథము లేనంతగా అనేక భాషలలోనికి తర్జుమా చేయబడియున్నది. నిజానికి దానికదే ఒక గ్రంథాలయమై యున్నది.

అది ఒకే గ్రంథమైనను అందు 66 పుస్తకములున్నవి.

"దేవుని గ్రంథములో దేవుని మనస్సు, మానవుని స్థితి, రక్షణ మార్గము, పాపుల వినాశము, విశ్వాసుల సంతోషము ఇమిడి యున్నవి. దాని ఉపదేశములు పవిత్ర మైనవి. దాని కట్టడలు పాటించదగినవి. దాని చరిత్ర సత్యమైనది. దాని తీర్మానములు మార్పు జెందనివి. జ్ఞానివై యుండుటకు దానిని చదువుము. క్షేమముగా యుండుటకై దానిని నమ్ముము. పరిశుద్ధుడవై యుండుటకు దానిని అభ్యసింపుము. నిన్ను నడిపించుటకు వెలుగును, బలపరచుటకు ఆహారమును, ప్రోత్సాహపరచుటకు ఆదరణయు దానిలో కలవు.

"అది ప్రయాణీకుని పటము, యాత్రికుని కర్ర, నావికుని దిక్సూచి, సైనికుని ఖడ్గము వంటిది. క్రైస్తవునికది దేవుని నిబంధన, దానిలో పరదైసు తిరిగి సంపాదింపబడుటయు, పరలోక ద్వారములు తెరువబడుటయు చూడగలము".

"క్రీస్తే దాని అద్భుత అంశము. మానవుని బాగు చేయుటయే దాని గురి. దేవుని మహిమపరుచటయే దాని ముఖ్యాంశము. దీనితో మన మనస్సును నింపుకొనవలెను, హృదయము నది ఏలవలెను. పాదములను నడిపించ వలెను. దానిని పలుమారులు నిదానముగను, ప్రార్థన పూర్వకముగను చదువుము. అది ఐశ్వర్యపు గని, మహిమతో నిండిన పరదైసు, ఆనంద ప్రవాహమునకు నిలయము. నీవు జీవించుచున్నపుడే అది నీకియ్యబడినది.

"తీర్పు సమయమున అది విప్పబడును, నిరంతరము జ్ఞాపకము చేసి కొనబడును. అది మహాగొప్ప బాధ్యతకు సంబంధించినది. మంచి పని వానికి తగిన బహుమానము ననుగ్రహించును. దాని యందున్న పవిత్ర వాక్కులను చులకనగా చూచినవానిని శిక్షకు పాత్రునిగా చేయును.

అంత్యదినమందు దేవుడు ఈ గ్రంథమును తెరచునను సంగతి గమనించదగినది. మరియు దాని వలననే అందరికీ తీర్పు తీర్చును (కీర్తన 119:172; యోహాను 8:32; 12:48; 17:1; అపొ.కా. 17:3; రోమా 2:16). "తీర్పు పొందబోవు వారికి తగినట్టుగా మాట్లాడుడి; అలాగుననే ప్రవర్తించుడి" (యాకోబు 2:12).

## అకౌంటు పుస్తకములు

దేవుని గ్రంథాలయములో మూడు సంపుటిలు కలవు. వాటిలో ఈ భూమి మీద ఉద్భవించిన ప్రతి మానవుని లెక్క లిఖింపబడియున్నది. "గనుక మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగించవలెను" (రోమా 14:12; మత్తయి 12:36; 1 పేతురు 4:5).

మొదటి సంపుటిలో మన క్రియలు లిఖింపబడి యుండును. మరణించిన

ప్రతివానికి తన క్రియల చొప్పున తీర్పు తీర్చబడును (ప్రకటన 20:12-14; మత్తయి 16:27; రోమా 2:6-2; 2-కొరింథి 5:10; యోహాను ·2:12; యూదా 1:14,15; ప్రకట 2:23; 22:12).

రెండవ సంపుటిలో మనమాడిన మాటలు లిఖించబడియుండును. "నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్ప వలసియుండును" (మత్తయి 12:36; యాకోబు 2:12; యూదా 14,15).

మూడవ సంపుటిలో మన రహస్యములు లిఖించబడియుండును. "గూఢమైన ప్రతియంశమును గూర్చి దేవుడు విమర్శ చేయునపుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదేగాని, చెడ్డదే గాని తీర్పులోనికి తెచ్చును" (ప్రసంగి 12:14; రోమా 2:16; 1కొరింథి 4:5; ప్రకటన 2:2).

మనలో ప్రతివాడు తన జీవిత చరిత్రను వ్రాయుచున్నాడు. మరియు మనమేమి వ్రాయుచున్నామో దానిని దేవుడెరుగును (కీర్తన 1:6; 44:21; 94:11; లూకా 16:15). "నేను నడుచు మార్గము ఆయనకు తెలియును" (యోబు 23:10).

## జీవ గ్రంథము

ఈ గ్రంథమును గూర్చి క్రొత్త నిబంధనలో ఏడుమారులు చెప్పబడినది. ఫిలిప్పీ పత్రికలో ఒకమారును (ఫిలిప్పీ 4:3), ప్రకటన గ్రంథములో ఆరు మారులును చెప్పబడియున్నది (ప్రకటన 3:5; 13:8; 17:8; 20:12,15; 21:27; 22:19). పాత నిబంధనలో కూడ దానిని గూర్చి సంబోధింపబడినది (నిర్గమ 32:32; కీర్తన 69:28; యెషయా 4:3; దానియేలు 12:1; మలాకీ 3:16). అది యూదులు తమ వంశావళిని గూర్చిన గ్రంథము యొక్క జ్ఞాపకార్థమై నట్టున్నది (నెహెమ్యా 7:5, 64; 12:22,23; యెష 4:3; యెహెజ్కే 13:9). ఒకడు జీవించునంత కాలము అతని పేరు ఈ గ్రంథములో యుండును. గాని అతడు మరణించిన తరువాత అతని పేరు దాని నుండి తొలగించబడును. అదే విధముగా జీవ గ్రంథము దేవుని నీతిమంతుల పట్టికయై యున్నది. ఆయన యొక్క కృపను పొందినవారి విశిష్టమైన పట్టిక అది. దేవుని కుటుంబములోనికి మనము జన్మించినప్పుడు మన పేర్లు అందులో చేర్చబడతాయి. ఆయన స్వాస్థ్యమును మనం నిరాకరింప నంతకాలము మన పేర్లు అందులోనే ఉంటాయి (ప్రకటన 3:5).


దేవుడు గ్రంథ పిపాసియని మనం చెప్పవచ్చును. ఆయన ఉదాహరణను మనం పాటించిన యెడల మనకు మేలు (ప్రకటన 1:3).

- మైక్ బెన్సన్

# దేవుని వలన కలిగిన బైబిలు

## (The Devine Origin of the Bible)

*- Kevin Moore*



బైబిలు దేవుని నుండి కలిగిన దానినని ఆరోపించుకొనుచున్నది. మానవుని ప్రతీ ఆత్మీయావుసరమును అది తీర్చునట్టిది (2తిమో 3:14-17). బైబిలు లేఖకులు తాము వ్రాసినది దేవుని నుండి పొందిరియని చెబుతారు, పరిశు

ద్ధాత్మావేశము వలన వారు దానిని లిఖించారు (2పేతురు 1:16-21). దేవుడు ఏర్పరచుకొనిన ప్రత్యేక మనుష్యులకు దేవుని వర్తమానమును పరిశుద్ధాత్ముడు వారికి బయలుపరచెను. వారు వ్రాసిన దానిని మనం చదువునప్పుడు, దైవప్రేరణతో వారు వ్రాసినట్లు గ్రహించుకొనగలము (ఎఫెసీ 3:1-5). అయితే ఈ మాటలు సత్యమో కాదో మనకెట్లు తెలియును? ఋజువులేమైనా యున్నవా?

## బైబిలు యొక్క ఆశ్చర్యకరమైన ఐక్యత

బైబిలులో యున్న 66 పుస్తకములు 1600 సంవత్సరముల కాలములో 40 మంది లేఖకులచే వ్రాయబడెను. బైబిలు లేఖకులు వివిధ కాలములలోను, ప్రదేశములలోను, వివిధ సంస్కృతులతోను విభజింపబడి వారందరు ఒక పరిశుద్ధ గ్రంథమును తయారు చేయుటలో దేవునికి సహకరించిరి. వారు వ్రాసిన దానిలో గొప్ప ఐక్యత, ప్రయోజనం కలిగియున్నది. బైబిలు గనుక కేవలము మానవుల అభిప్రాయముల గ్రంథమే అయితే దాని నిండా స్వవిరుద్ధ సంగతులు, ఒకరితో ఒకరు పొసగని అభిప్రాయములు వుండును. బైబిలు యొక్క ఆశ్చర్యకరమైన ఐక్యత అది ఒకే ఒక్క ఆత్మ నుండి కలిగెనని నిర్ధారణ యగుచున్నది. అది మార్పు లేని దేవుని పరిశుద్ధాత్మయే (2తిమో 3:16).

## బైబిలు నందలి ఖచ్చితమైన వాస్తవములు

పురావస్తు శాస్త్రము బైబిలు వాస్తవమని పదే పదే నిరూపించుచున్నది. హిత్తీయులను గూర్చి బైబిలులో 40 చోట్ల చెప్పబడినది (ఆది.కా. 23:10; 26:34 మొ॥నవి). బైబిలు ఒక్కటి మాత్రమే వీరిని గూర్చి చెప్పియున్నది. 1906లో టర్కీ దేశపు మధ్య భాగములో జరిగిన త్రవ్వకములలో హిత్తీయుల ముఖ్య పట్టణము కనుగొనబడినది. మరొక విషయం సర్గోను అను అష్షూరు దేశ రాజును గూర్చి యెషయా 20:1లో మాత్రమే చెప్పబడియున్నది. అతని గూర్చి ఏ చరిత్రాత్మక రికార్డులలో ఎక్కడా కనబడలేదు. అయితే 1843లో అతని రాజభవనము, దేవాలయము, అనేకమైన రికార్డులు బయటపడినవి. అవి నీనెవ పట్టణ సమూహములో యుండెను. 1800 సం॥లో సర్ విలియం రామ్సే అనునతడు బైబిలు నమ్మతగినది కాదని నిరూపించుటకు ప్రయత్నించుట మొదలు పెట్టాడు. అయితే అనేక సంవత్సరముల మట్టుకు జరిపించిన ప్రయత్నాలు, కనుగొన్న సత్యాలను బట్టి బైబిలు యదార్థమని అతడు అంగీకరించక తప్ప లేదు.

కైసరయ దగ్గర జరిపిన త్రవ్వకాలలో పిలాతు మొదటి శతాబ్ధములో యుండిన రోమా చక్రవర్తియేయని బయటపడినట్లు టైమ్స్ మేగజైన్ 1961లో ప్రచురించినది.

మానవులు వ్రాసిన చరిత్ర గ్రంథములలో యున్న అనేక తప్పుల వలె గాక బైబిలు నందున్న సంగతులు నూటికి నూరు పాళ్లు యదార్థము.

## నెరవేర్చబడిన ప్రవచనములు

పాత నిబంధనలో 800 పైగా ప్రవచనములున్నవి. అవి ఆయా రాజ్యముల ఔన్నత్యమును గూర్చియు, పతనమును గూర్చి చెప్పబడినవి. బైబిలు చెప్పినట్లు అవి అక్షరాలా నెరవేరెను. మెస్సీయను గూర్చిన 300 ప్రవచనములు కూడా అందున్నవి (లూకా 24:27,44; యోహాను 5:39). పీటర్ డబ్ల్యు స్టోన్ అను గణితజ్ఞుడు వీటిలో 8ని మాత్రమే మనము తీసికొంటే, వాటిని నెరవేర్చుటకు ఎవనికైనా ఒకటిలో 100,000,000, 000,000,000 ఛాన్సు వున్నదని చెప్పాడు. వందలాది సంవత్సరములకు ముందే చెప్పబడిన ప్రవచనములు నెరవేర్చుట ఏ మానవునికి సాధ్యము కాదు.

## నాశనము గావించబడకపోయిన బైబిలు

బైబిలు గ్రంథమును నాశనము చేయాలని కోకొల్లలుగా ప్రయత్నములు చేయబడినవి. మరి యే గ్రంథము అట్టి పరిస్థితిని ఎదుర్కొనలేదు. క్రీ॥పూ॥ 100 సంవత్సరము దరిదాపులో సిరియా రాజైన ఏంటియోకస్ ఎపిఫేనస్ అనునతడు కనబడిన ప్రతి లేఖన భాగమును తగులబెట్టేసాడు. మరియు లేఖనముల ప్రతిని కలిగియుంటే మరణ శిక్ష విధించాడు. క్రీ॥శ॥ 303లో రోమన్ చక్రవర్తియైన డయోక్లేషియన్ బైబిలు ప్రతులన్నిటిని తగులబెట్టాలని ఆదేశించాడు. తద్వారా క్రైస్తవ్యాన్ని తుద ముట్టించాలని తలంచాడు. "క్రైస్తవ మతము నాశనం గావించబడింది, దేవుండ్ల ఆరాధన పునరుద్ధరించబడింది" యని అతడు లిఖింపబడిన మెడల్స్‌ను తయారుచేయించాడు. క్రీ॥శ॥ 1700 లలో వోల్టెయిర్ అను నాస్తికుడు, "ఇక వంద సంవత్సరములలో క్రైస్తవ మతము సమూలముగా నాశనము గావించ బడునని" చెప్పాడు. ఇవ్విధమైన ఎన్ని దాడులు బైబిలుపై చేయబడినా బైబిలు ఇంకా నిలిచేయున్నది. సరిగదా దాని శత్రువులందరు "ప్రభువు వాక్యము ఎల్లప్పుడు నిలుచును" అని దేవుని వాక్యమును స్థిరపరచుచున్నారు (1పేతురు 1:23-25).

– కెవిన్ మూర్



# బైబిలును ఎందుకు తెలిసికోవాలి?
## (Why Know The Bible?)

*- Frank J. Dunn*

**1) నిత్య జీవమును సంపాదించుకొనుటకు బైబిలును నీవు తెలిసికొనాలి :** "అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవమని" యేసు ప్రభువు చెప్పారు (యోహాను 17:3). దేవుని గూర్చియు, క్రీస్తును గూర్చియు తెలిసికొను పరిపూర్ణ స్థావరము బైబిలు ఒక్కటి మాత్రమే.

**2) అత్యున్నత శ్రేష్టమైన గ్రంథమును తెలిసికొనుటకు నీవు బైబిలును తెలిసికొనాలి :** దేవుడే దానికి గ్రంథకర్త గనుక అది ఉత్కృష్టమైన గ్రంథము. దాని లేఖకులు నలువది మంది గాని గ్రంథకర్త ఒక్కడే. లేఖకులందరు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారు (2పేతురు 1:21). "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2తిమో 3:16).

**3) నీవెవరవో తెలిసికొనుటకు బైబిలును తెలిసికొనాలి :** బైబిలు వలన మాత్రమే నీ ఆరంభము, నీ పని, నీ నిత్య గమ్యములను గూర్చి తెలిసికొనగలవు. నీవెక్కడ నుండి వచ్చావు? ఇక్కడ ఎందుకున్నావు? నీవెక్కడికి వెళ్లుచున్నావు? అనే ప్రశ్నలకు బైబిలు ఒక్కటి మాత్రమే జవాబిచ్చుచున్నది. నీవు పరిణామము వలన కలిగిన ఫలితము కాదు గాని దేవునిచే సృజింపబడినవాడవు. దేవుడు మానవుని తన స్వరూపమందు, తన పోలికె చొప్పున చేసారు గనుక మానవుడు నైతిక బాధ్యత గల జీవించు ఆత్మ అయ్యాడు (ఆది.కా. 1:26-27; 2-7). మనము దేవుని మహిమపర్చుటే మన కర్తవ్యము. తద్వారా దేవుని తత్వమును అలవరచుకొనుచు అంతిమ తీర్పునకు సిద్ధపడాలి. మన ప్రవర్తనను గూర్చి ఆయనకు లెక్క అప్పగించాలి (రోమా 14:11-12).

**4) పాపము నుండి రక్షించబడుటకు నీ బైబిలును నీవు తెలిసికొనాలి :** బైబిలు ఒక్కటి మాత్రమే మానవుని పాపవిమోచనను గూర్చిన ముఖ్య వర్తమానము కలిగియున్నది. "రక్షింపబడుటకు నేనేమి చేయవలెను?" అను ప్రశ్నకు జవాబిచ్చుచున్నది. "తండ్రి తన కుమారుని లోక రక్షకుడుగా ఉండుటకు పంపియున్నాడు" (1యోహాను 4:14). ఆయన పాపులను

సువార్త ద్వారా రక్షించును. సువార్త పాపులను రక్షించుటకు దేవుని శక్తియై యున్నది (రోమా 1:16). అందువలన యేసు "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడునని" చెప్పారు (మార్కు 16:15-16).

**5) మన ప్రభువు సంఘమును, దాని ప్రాముఖ్యతను గుర్తించుటకు నీవు బైబిలును తెలిసికొనాలి :** క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుట ద్వారా ఒకడు సువార్తకు లోబడినప్పుడు అతడు నీటి మూలముగాను, ఆత్మ మూలము గాను తిరిగి జన్మించినవాడగును (యోహాను 3:3-5). అట్లు దేవుని కుటుంబ సభ్యుడగును. అది క్రీస్తు యొక్క ఆత్మీయ శరీరము. దానికి క్రీస్తే శిరస్సు (ఎఫెసీ 1:22-23). క్రీస్తుకు ఒకే ఒక్క శరీరము న్నది (ఎఫెసీ 4:4). అదే ఆయన సంఘము (కొలస్స 1:18). ప్రభువు సంఘు సభ్యులు క్రైస్తవులని క్రొత్త నిబంధనలో పిలువబడిరి (అపొ.కా. 11:26). వారు ఏ డినామినేషన్‌కు చెందినవారు కారు. క్రైస్తవులు మాత్రమే.

**6) క్రైస్తవ జీవనము గూర్చి, ఆరాధన, పరిచర్యలను గూర్చి తెలిసికొనుటకు నీవు బైబిలును తెలిసికొనాలి :** ఆత్మావేశ లేఖనములు మాత్రమే క్రీస్తు సంఘము యొక్క బోధయై యున్నది. ప్రతి సత్కార్యమును జరిగించుటకు లేఖనములు మాత్రమే మనకు సహాయ పడును (2తిమో 3:16-17). "మనము భక్తిహీనతను, ఇహ లోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము ఈ లోకములో స్వస్థ బుద్ధితోను, భక్తితోను బ్రతుకుచుండ వలెనని" బైబిలు ఒక్కటి మాత్రమే బోధించుచున్నది (తీతు 2:12-13).

**7) క్రీస్తు యేసు నందు దేవుని ఉన్నతమైన గమ్యమును చేరుకొనుటకు బైబిలును తెలిసికొనాలి (ఫిలిప్పీ 3:14) :** "ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్టమైన జ్ఞానము నిమిత్తము" అపొ. పౌలు సమస్తమును నష్టముగా ఎంచు కొన్నాడు (ఫిలిప్పీ 3:8). పౌలు వలె యుండుటకు మనము ప్రయత్నించాలి. అతడు తన జీవిత అంతిమ ఘడియలకు చేరుకొనేసరికి "నేను మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసము కాపాడుకొంటిని. ఇక మీదట నా కొరకు నీతి కిరీటముంచబడియున్నది. ఆ దిన మందు నీతి గల న్యాయాధిపతి యైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండా తన ప్రత్యక్షతను ఆపేక్షించు వారందరికిని అనుగ్రహించును" అని చెప్పెను (2తిమో 4:7-8).


పైన చెప్పబడిన సంగతులను ఆలోచించుము. దేవుని గ్రంథమైన బైబిలును చదువుము, ధ్యానించుము, జీవ మార్గమును క్షుణ్ణముగా గ్రహించుము.

– దేవిడ్ దన్

# వాక్యము యొక్క ఏడు వింతలు

## (The Seven Wonders of the Word)

*- Charles Pugh*



ప్రపంచములోని ఏడు వింతలను గూర్చి మనం విన్నాము. గాని దేవుని వాక్యములోని వింతలను గూర్చి మనం ఎక్కువ వినాలి. "నీ ధర్మ శాస్త్రము నందు ఆశ్చర్యకరమైన సంగతులు చూచునట్లు నా కన్నులు తెరువుము" అని కీర్తన కారుడు వ్రాసాడు (కీర్తన 1119:18). మరల "నీ శాసనములు ఆశ్చర్యములు" అని అతడు వ్రాసాడు (కీర్తన 119:129). దేవుని వాక్యములోని దిగువ యేడు వింతలను చూచినపుడు నేను ఆశ్చర్య పడుచున్నాను.

**దాని ఆత్మప్రేరణ :**

దేవుని గ్రంథములో కొంత భాగము కాదు, కొన్ని తలంపులు కాదు గాని ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగినది. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యము

నకు సంపూర్ణముగా సిద్ధపడియుండు నట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము" (2తిమో 3:16,17), దేవుని వాక్యములోని ప్రతి సున్న ప్రతి పొల్లు... దైవావేశము వలన కలిగినది (మత్తయి 5:18).

**2. అది కలిగిన విధానము :**

దేవుని గ్రంథమంతా ఒకేసారి కలుగలేదు! గాని ఇంచుమించు 1600 సంవత్సరముల కాలములో వ్రాయ బడెను. "ఆజ్ఞ వెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి సూత్రము కొంత ఇచ్చట కొంత అచ్చట" అది కలిగెను (యెషయా 28:10).

**3. దాని ఏకత్వము :**

అది 66 పుస్తకముల సంపుటి యైయున్నది. అయినను అది ఒకే గ్రంథము. 40 మంది లేఖకులు 1600 సంవత్సరముల కాలములో దానిని వ్రాసిరి. అయినను దానిలో భిన్నత్వము యేమీ లేదు. అంతా ఒకే ఒక్క వర్తమానము (ప్రక 19:10).

**4. దాని బయల్పాటు :**

బైబిలు దేవుని సంగతులను గూర్చిన పరిపూర్ణ ఆఖరి బయలుపాటు అయ్యి న్నది (1 కొరింథీ 2:10-12). అది మనుష్యుల ఇచ్ఛను బట్టి గాక పరిశుద్ధాత్మ ప్రేరణ వలన కలిగినది (2 పేతురు 1:20,21).

**5. దానిలోని సమాచారము ఆశ్చర్యము :**

అది ప్రపంచంలో యున్న అత్యంత ఘనమైన సాహిత్యము. అయినను అంత కంటే ఎక్కువ అందున్నది. మన జీవముకు, భక్తికి కావలసినవన్నియు దానిలో యున్నవి (2పేతురు 1:3). మనుష్యుడు ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండగల్గునట్లు అది తయారుచేయును గనుక అదనపు సమాచారము ఏమియు అక్కరలేదు (2తిమో 3:16,17).

**6. అది విస్తరించిన విధానము ఆశ్చర్యము :**

దానిని అన్ని జాతుల వారు, జనాంగములు, భాషలు, వర్ణముల వారు చదువుదురు. అది ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన, ఎక్కువగా కొనబడుచున్న గ్రంథము.

**7. అది భద్రపరచబడిన విధానము ఆశ్చర్యము :**

అన్నిటికంటే అది ఎక్కువ ద్వేషించ బడుచున్న గ్రంథము, అయినను అది ఇంకా నిలిచేయున్నది. "ప్రభువు వాక్యము ఎల్లప్పుడు నిలుచును!" (1పేతురు 1:25).


"నీ వాక్య భయము నా హృదయ మందు నిలుచుచున్నది" (కీర్తన 119:161).

– చార్ల్స్ పగ్

# నీవు ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా?

## (Do you Love the Law?)

*- Johny Hutchison*




దేవుని వాక్యమును గూర్చి కీర్తనాకారుడు ఇట్లు పలికాడు. "నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియముగా నున్నది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను" (కీర్తన 119:97). కీర్తనాకారుడు దేవుని వాక్యమును ప్రేమించాడు. దినమెల్ల అతడు దానిని ధ్యానించేవాడు. దేవుని వాక్యమును పఠించి ధ్యానించుటకు వారములో ఎన్ని గంటలు నీవు వెచ్చించుదువు? నీవు దేవుని ధర్మశాస్త్రమును ప్రేమించుచున్నావా? దినమెల్లా దానిని ధ్యానించుచున్నావా?

విచారం యేమంటే ఆదివారమున ఆరాధనకు వచ్చినప్పుడు మాత్రమే అనేకులు తమ బైబిలును తెరచుదురు. గాని తమ యింటిలో ఎన్నడు బైబిలును చదువరు. అది సరిపోవునా? దేవుని వాక్యము యెడల నీకున్న యదార్థమైన ప్రేమను అది చూపించుచున్నదా? దేవుని ధర్మశాస్త్రమును ఎరుగకుండా ఎవడు

దానిని ప్రేమించలేదు.

నేడు జీవించుచున్న ప్రతి వ్యక్తి దేవుని చట్టమైన క్రొత్త నిబంధనకు బద్ధుడైయున్నాడు. అంత్యదినమందు మనందరికి తీర్పు తీర్చునది అదియే (యోహాను 12:48). అయినను అనేకులు దానిని గూర్చి ఎరుగకున్నారు. వారి జీవితములో ప్రాముఖ్యమైన నిర్ణయములను క్రొత్త నిబంధనను బట్టి గైకొనరు. అందువలన వారు కాని సంగతులను ఎంచుకొంటారు. తత్ఫలితముగా వారి ఆత్మలకు నిత్యత్వములో హాని కలుగజేసికొందురు. "నా జనులు జ్ఞానము లేనివారై నశించుచున్నారు" అని హోషేయ పలికిన మాట నేటికిని యదార్థమే (హోషేయ 4:6). నీవు దేవుని ధర్మశాస్త్రమును ప్రేమించువాడవైతే దానిని పఠించుటకు, తెలిసికొనుటకు తప్పక ప్రయత్నము చేయుదువు. దేవుని చట్టమునకు విరుద్ధముగా నడుచుకొనుచు దానిని ప్రేమించుచున్నానని ఎవడును చెప్పనేరడు. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని యేసు అందుకే చెప్పారు (యోహాను 14:15). యేసు ఆజ్ఞాపించిన వాటిని చేయకుండా ఎవడును ఆయనను ప్రేమించలేడు.

"మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట, ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" అని క్రొత్త నిబంధన చెప్పుచున్నది (1యోహాను 5:3). దేవుని వాక్యమును ఎరిగియుండియు దానిని ఉల్లంఘించుటకు నిశ్చయించుకొనిన వాడు బుద్ధిపూర్వకముగా పాపము చేయుచున్నాడు. ఏలయనగా "మనము సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల పాపములకు బలి యికను ఉండదుగాని, న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు ఇకను ఉండును" (హెబ్రీ 10:26,27). మనలో ప్రతివాడు దేవుని వాక్యమును గ్రహించి, విధేయులై దానిని ప్రేమించువాడై యుండవలెనని మా యొక్క నిరీక్షణ. దేవుని వాక్యమును ప్రేమించుట వలన కలుగు ఆశ్చర్యమైన ఫలితములను గూర్చి కీర్తనాకారుడిట్లు వ్రాసాడు. "నీ ధర్మశాస్త్రమును ప్రేమించువారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియులేదు" (కీర్తన 119:165).


దేవుని వాక్యము భారమైనదని, కఠినమైనదని తలంచుట కంటే, అది మన జీవితములనెట్లు మార్చునో తలంచవలసియున్నది. అది ఎల్లప్పుడు మనకు మేలు చేయును. దేవునితో ఇప్పుడును, నిత్యమును సమాధానము కలిగియుండుటకు దేవుని ధర్మశాస్త్రము మనకు సహాయము చేయును. "ప్రభువా నేను నీ వాక్యమును ప్రేమించుచున్నానని" నీవు చెప్పగలవా?

– జానీ హచ్చిసన్

# రాజులకు రాజైన యేసుక్రీస్తు

## (Jesus Christ, the King of Kings)

***- Riley Nelson***



యేసుక్రీస్తు రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువునైయున్నారు. క్రీస్తు తన రాజ్యమును ఇంకా స్థాపించలేదని కొందరు చెబుతారు. అయితే క్రీస్తు తన రాజ్యమును స్థాపించి తన సింహాసనాసీనుడై యున్నట్లు బైబిలు చెప్పుచున్నది. పెంతెకొస్తు నాడు పేతురు ప్రసంగించుచు, దావీదు "ప్రవక్తయై యుండెను గనుక అతని గర్భ ఫలములో నుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు తనతో ప్రమాణ పూర్వకముగా ఒట్టు పెట్టుకొనిన సంగతి అతడెరిగి" యుండెనని చెప్పెను (అపొ.కా. 2:30). కొలస్సయులకు పౌలు వ్రాయుచు "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులుగా చేసెను" అని చెప్పెను (కొలస్స 1:13).

క్రీస్తు రాజుగా రాజ్యమేలుచున్నారని ప్రవక్తలు ప్రకటించారు. ఆయన పరలోకమునకారోహణమైనప్పుడు ఈ వాగ్దానము నెరవేర్చెను. నిత్య రాజ్యస్థాపనను గూర్చి దానియేలు గ్రంథములో ఆయన ఇట్లు ప్రకటించారు. "ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును. దానికెన్నటికి నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికే గాక మరెవరికిని చెందదు, అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును. గాని

అది యుగయుగములు నిలుచును" (దానియేలు 2:44). రాజైన నెబుకద్నెజరు కల యొక్క భావార్థమును చెబుతు దానియేలు పై మాటలు పలికెను. నెబుకద్నెజరు కలలో చూచిన రాజ్యము లేవనగా బబులోను, మాదీయ పారసీక రాజ్యము, గ్రీకు సామ్రాజ్యము మరియు రోమా సామ్రాజ్యము.

మానవులకు అనుగ్రహించబడు రాజును గూర్చి యెషయా కూడా ప్రవచించాడు : "ఏలయనగా మనకు శిశువు పుట్టెను, మనకు కుమారుడు అనుగ్రహించబడెను, ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును. ఇది మొదలుకొని మితి లేకుండ దానికి వృద్ధియు క్షేమమును కలుగునట్లు సర్వ కాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును. న్యాయము వలనను నీతి వలనను రాజ్యమును స్థిరపరచుటకు అతడు సింహాసనాసీనుడై రాజ్య పరిపాలన చేయును. సైన్యముల కధిపతియగు యెహోవా ఆసక్తి కలిగి దీనిని నెరవేర్చును" (యెషయా 9:6–7).

ఆయన దావీదు సింహాసనాసీనుడై యుండునను భావములో ఈ రాజ్యము ఆత్మీయమైనదని గ్రహించవచ్చును (యిర్మియా 22:30). కొన్యా యొక్క సంతతిలో ఎవడును దావీదు సింహాసనము మీద యూదాలో కూర్చుండడు. యూదా గోత్రము నుండి వచ్చిన క్రీస్తు పరలోకములో (భూమి మీద కాదు) దావీదు సింహాసనము మీద కూర్చున్నారు.

యెషయా ప్రవచించినట్లు కన్యయైన మరియ యొక కుమారుని కనెను (యెష 7:14). గబ్రియేలు దూత మరియకు అది సంభవించును గనుక ఆమె భయపడ వద్దని హెచ్చరిక చేసాడు (లూకా 1: 26–35). ఇదెట్లు సంభవించునని మరియ దూతను ప్రశ్నించగా ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతియై కుమారుని కందువని చెప్పెను (లూకా 1:35). క్రీస్తు జన్మించిన తరువాత తూర్పు దేశపు జ్ఞానులు ఆయననారాధింప వచ్చి "యూదుల రాజుగా పుట్టిన వాడెక్కడయున్నాడు? తూర్పు దిక్కున మేము ఆయన నక్షత్రము చూచి ఆయనను పూజింపవచ్చితిమని చెప్పిరి" (లూకా 2:2).

సాధారణంగా రాజులు గొప్ప ఆర్భాటముతో సింహాసనము నందాసీనులవుదురు గాని యేసు మాత్రము గొప్ప భౌతిక వేదనతో బాధతో దాని యందాసీనులయ్యారు. ఆయన మానవులకు సేవ చేయుటకు పరలోకమును వీడి దాసుని వలె ఈ లోకానికి వచ్చారు (ఫిలిప్పీ 2:6–8). ఆయన తన పరిచర్య ప్రారంభించగా ఆయన అవమానమును, హింసను భరించవలసి వచ్చునని ఎరుగును. అయినను

మానవుల యెడల ఆయన కున్న ప్రేమ ఆయనను ప్రోత్సహించెను (హెబ్రీ 12:2).

క్రీస్తు సుఖ భోగాలతో జీవించలేదు. ఆయనకొక నివాసము కూడ లేదు. తనకు తలదాచుకొనుటకైనను స్థలము లేదని ఆయనే చెప్పారు (లూకా 9:58). ఆయన బోధిస్తూ, రోగులను స్వస్థపరుస్తూ, మేలు చేయుచు ఊరూర తిరిగారు (అపొ.కా. 10:38).

క్రీస్తు యొక్క పట్టాభిషేక మార్గము కల్వరి గుండా వెళ్లెను. మార్గములో ఆయనతో యున్నవారు ఆయనను విసర్జించారు (మత్తయి 26:56). ఒకడా యనను అప్పగించాడు, మరియొకడు ఆయన నెరుగనన్నాడు. వీరాయన కొరకు నయితము చనిపోవుదుతున్నారు (యోహాను 13:37). రాజైన యేసును వారు బంధించారు, అన్యాయ తీర్పు జరిపించారు; రోమా సైనికులాయనను కొరడాలతో కొట్టారు, హేళన చేసారు, ఆయన తలపై ముండ్ల కిరీటము నుంచారు, ఊదా రంగు వస్త్రము ధరింపజేసారు (యోహాను 19:1-3). ఆయనను సిలువ చేసి చంపారు. అరిమతయి యోసేపు ఆయన శరీరమును తన సమాధిలో పాతి పెట్టాడు (మత్తయి 29:57-60).

ఈ రాజు మరణము జయించి లేవగానే ఆయన గొప్ప శక్తిని మనం చూడగలము (1కొరింధి 15). ముందు అపొస్తలులును తదుపరి 500 మందికి పైగా శిష్యులును పునరుత్థానుడైన ఆయనను చూచారు.

బేతనియ నుండి క్రీస్తు తన సింహాసన మునకారోహణుడయ్యారు (లూకా 25: 50-52). పరలోకము నుండి ఆయన వారికి శక్తిని పంపు వరకు యెరూషలేములో కనిపెట్టుడని క్రీస్తు వారికి హెచ్చరిక చేసెను (లూకా 24: 44-49). ఈ శక్తి పెంతెకొస్తు నాడు వారి పైకి దిగి వచ్చెను. ఆ రోజునే క్రీస్తు రాజని పేతురు ప్రకటించాడు.

ఈ రాజుల రాజుకు సమస్తాధికార మున్నది (మత్తయి 28:18). ఆయన చట్టమునిచ్చువాడును, న్యాయాధిపతి యునైయున్నారు (యోహాను 12:48; 2 కొరింధి 5:10). క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నారు, అదే ఆయన రాజ్యము (మత్తయి 16:13-19; కొలస్స 1:18).

క్రీస్తు రాజులకు రాజైయున్నారు (1 తిమో 6:15). ఆయన ప్రధాన యాజకుడు కూడా. ఆయన మానవావ తారియై యున్నందున మానవుని శోధన లన్నిటిని ఎరిగియున్నారు. మానవులు పాపముతో చేయు పోరాటము నాయన ఎరిగియున్నారు. ఆయనను వెంబడించు వారందరికీ ఆయన సహాయము చేయును. రాజులకు రాజైన యేసు మానవులందరి కొరకు తన్ను తాను బలిగా అర్పించుకొన్నారు.

- రైలీ నెల్సన్

# నీవెవరి కొరకు చూచుచున్నావు?

## (Whom are you Looking For?)

***- Glenn Hitchcock***

వారొక సింహము కొరకు ఎదురుచూచు చుండిరి గాని ఆయన ఒక గొర్రెపిల్ల వలె రాగా వారాయనను కనుగొనలేకపోయిరి.

వారొక యుద్ధశాలి కొరకు చూచారు గాని ఆయన శాంతిదూత వలె రాగా వారాయనను చూడలేకపోయిరి.

వారొక రాజు కొరకు ఎదురు చూచారు గాని ఆయన ఒక దాసుని వలె రాగా వారాయనను గుర్తించలేదు.

రోమా సామ్రాజ్యము నుండి విడుదల కొరకు వారు కాంక్షించారు గాని ఆయన రోమీయుల సిలువకు అప్పగించుకొన్నారు. వారాయనను చూడలేకపోయారు.

తామేర్పరచుకొనిన మూసలో ఆయన ఇమిడియుంటాడని వారు తలంచారు గాని ఆయనే ఒక మూస తయారుచేయు వాడయ్యారు. వారాయనను గుర్తించలేక పోయారు.

మన పాప పరిహార్థమై ఒక గొర్రెపిల్ల వలె ఆయన వచ్చారు. నీవాయనను గుర్తించగలవా?

దేవునికి మానవునికి మధ్య శాంతి నెలకొల్పడానికి ఆయన వచ్చారు. నీవాయనను కనుగొన్నావా?

మానవ జాతి కంతకు మాదిరి యైన దాసునిగా ఆయన వచ్చారు, ఆయనను కనుగొన్నావా?

మనము నిజమైన స్వాతంత్ర్యము కలిగియుండుటకు ఆయన వచ్చారు. నీవాయనను తెలిసికొన్నావా?

నీకు నిత్య జీవమునిచ్చుట కాయన వచ్చారు. నీవాయనను గుర్తించావా?

నీవు దేనిని వెదుకుచున్నావు? సింహ మునా? యుద్ధశాలినా? విమోచకునినా?

మనము గొర్రెపిల్లకు సమర్పించు కొన్నపుడు సింహాన్ని కలసికొంటాము. శాంతిదూతతో ఏకమైనప్పుడు యుద్ధశాలిని కలసికొంటాము. దాసునితో కలసి పనిచేసినప్పుడు రాజును కలసి కొంటాము. ఆయనకు అప్పగించుకొన్న వారితో నడచినప్పుడు విమోచకుని కలసి కొంటాము. నిత్య సంగతులను గూర్చి చింత కలిగినప్పుడు మన భౌతికావు సరములు కూడ తీరును.

నీవనుకున్న మూసలో యేసు పట్టకపోతే ఆ మూసలను తయారుచేయు వాని యొద్దకు రమ్ము. ఆయన చిత్తము నకు లోబడుము. అప్పుడు నీ నిత్య జీవితావసరములు తీర్చబడును.

- గ్లెన్ హిచ్‌కాక్

# నమ్మశక్యము కాని యేసు
## (Incredible Jesus)

*- Ed Short*

రేడియో, టి.వి., వార్తాపత్రికలు, మేగజైన్లు, పుస్తకాలు మొదలగు ప్రచార సాధనములు వలన మనము ప్రజలను గూర్చి తెలిసికొనుటకు, వారితో సానుభూతి కలిగియుండుటకు మనకు సాధ్యపడును. క్రొత్త నిబంధనలోని నాలుగు సువార్తల ద్వారా (మత్తయి, మార్కు, లూకా, యోహాను) చదువరులకు యేసు పరిచయము చేయబడును. ఈ నలుగురు లేఖకులు యేసు నమ్మశక్యము గాని సంగతులు తన్ను గూర్చి చెప్పారనీ, నమ్మశక్యము కాని మాటలు పలికారని, నమ్మశక్యము కాని పనులు చేసారని మనకు చెబుతారు.

**యేసు తన్ను గూర్చి శక్యము కాని ఆరోపణలు చేసికొన్నారు :**

దీనిని గూర్చి ఆలోచించుము! ఆయన ఈ లోక రక్షకుడనని, రాజులకు రాజునని, సర్వసృష్టికర్తననీ చెప్పుకొన్నారు. "నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను" అని యేసు చెప్పుకొన్నారు. తాను జీవాహారమునని చెప్పుకొన్నారు. దేవుని గొర్రెపిల్లయని, దేవుని కుమారుడనని ఆయన చెప్పుకొన్నారు!

ఈలాగు చెప్పుకొనే వానినెవనినైనా మనము వీధిలో కలసికొంటే, అతని గూర్చి ఏమనుకొంటాము? అతని యొక్క మతిస్థిమితమును మనం శంకించుదుము, గాని యేసు అయితే తన్ను గూర్చి పైన చెప్పినట్లే చెప్పుకొన్నారు.

**యేసు నమ్మశక్యము కాని క్రియలను, అద్భుతములను చేసారు :**

గ్రుడ్డి వారికి ఆయన చూపునిచ్చారు, కుంటివారు నడిచారు, చనిపోయినవారిని ఆయన మరల బ్రతికించారు! ఆకలిగొన్న వారికి యేసు ఆహారమునిచ్చారు, నిరుత్సాహభరితులను ఉత్సాహపరిచారు. మారు మనస్సు పొందిన పాపులకు నూతన జీవితమునిచ్చారు. ప్రజలలో ఏమున్నదో ఆయన ఎరుగును. ఆయన వారిని అర్థము చేసికొన్నారు. యేసు ప్రజలతో ప్రజల మధ్యనే యుండేవారు. ఆయన వారిని హత్తుకొన్నారు.

యేసు బీదలను కనికరించారు. ఆయన మురికిని గూర్చి భయపడలేదు. బీదతనమును గూర్చి భయపడలేదు. అపరిచితులను గూర్చి భయపడలేదు. ఆయన ప్రజలను గూర్చియే చింతించేవారు, అంతే. అన్నిటికంటే ముఖ్యముగా ఆయన మానవజాతి కొరకు

తన్ను తాను అప్పగించుకొన్నారు, సిలువ వేయబడ్డారు, చంపబడ్డారు గాని మూడవ దినమున సజీవుడై సమాధి నుండి ఆయన తిరిగి లేచారు. యేసు యొక్క మరణము ద్వారా మన పాపములు క్షమించబడ్డాయి. మనము నూతన జీవమును పొంద వచ్చును. అవును యేసు నమ్మశక్యము కాని పనులెన్నో చేసారు.

**యేసు నమ్మశక్యము కాని మాటలు పలికారు :**

యేసు పలికిన కొన్ని మాటలను వినుడి. "ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు పరలోక రాజ్యము వారిది". నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు పరలోక రాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి, హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. "నేను మీతో చెప్పునదేమనగా మీరు పరలోక మందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించువారి కొరకు ప్రార్థన చేయుడి". "మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయిన యెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు" (మత్తయి 5:3,10,13,14,44; 6:14,15). యేసు యొక్క ఈ మాటలను మొదటిగా విన్న వారు ఆశ్చర్యపడిరి. ఈ రోజు అదే మాటలను నీవు నేను కూడ విని ఆనందింపవచ్చును. వాటి వలన మనము ప్రోత్సాహించబడవచ్చును.

**యేసు ఆశ్చర్యమైన సంగతులు తన్ను గూర్చి చెప్పుకొనెను :**

యేసు ఆశ్చర్యమైన క్రియలు చేసెను, ఆశ్చర్యమైన మాటలు పలికెను. అయితే ఈ యేసును గూర్చి నీ అభిప్రాయ మేమిటి? నీవాయన మాటలను నమ్ముదువా? ఆయన లోకరక్షకుడని, రాజులకు రాజని, జీవాహారమని, సృష్టికర్తయని, దేవుని కుమారుడని నమ్ముదువా? నీ జీవితంలో ఆయన ఆశ్చర్య సంగతులు చేయాలని కోరుచున్నావా? నీ పాపములను ఆయన క్షమించి, నీ జీవితాన్ని ఆయన మార్చాలని కోరుచున్నావా? ఆశ్చర్యమైన ఆయన మాటలను నీవు నమ్ముచున్నావా? నీ జీవితాన్ని వాటి ద్వారా ప్రభావితం చేయాలని కోరుచున్నావా? నీవు బైబిలును ఎక్కువ చదివి ఆయనను మరింత ఎక్కువగా తెలిసికోవాలని కోరుచున్నాను.

– ఎడ్ షార్ట్



# మనము చూడగలిగితే....

## (If We Could See....)

*- Mike Ireland*



"ఆయనను సిలువ వేసినప్పుడు పగలు తొమ్మిది గంటలాయెను" (మార్కు 15:25).

శుక్రవారం ఉదయం 9 గంటలకు యేసును సిలువ వేసిరి. ఆ తతంగమంతా జరిగించుటకు పెద్ద సమయం పట్టదు. ఆ పని జరిగించిన వారు అందులో నిపుణులు. ఆ కార్యక్రమం అంతా వారెరిగిన వారే. ఇంతకుముందు అనేకులను వారు సిలువ వేసి యుండిరి.

వారి పని అంతా అయిపోయినప్పుడా సైనికులు కుట్లు లేని ఒక అంగీ కొరకు చీటీలు వేసికొనుచు కాలము గడుపుచుండిరి. అంతకుమించి సిలువ వేయబడిన వ్యక్తి చనిపోయే వరకు అక్కడ కూర్చొని కనిపెట్టుటయే వారి పని.

అదే సమయంలో ఒక గొప్ప సంగతి జరుగుచుయున్నది. గాని గొల్గొతాలో యున్న వారికి మాత్రము ఏమీ తెలియదు.

రోమీయుల విషయంలో యిది సత్యము. ప్రపంచాన్ని మార్చే ఈ సంఘటనలో వారు పోషించుచున్న పాత్ర

విషయమై వారికి యేమీ ఎరుకలేదు. దేవుడే మానవుడని వారు ఊహించుకోలేదు, ఆయన నిస్వార్థముగా ప్రవర్తించడం వారికస్సలు తెలియదు. మెస్సీయను గూర్చి వారికొక అభిప్రాయమున్నది. వారికి రక్షకుడవసరమని వారికి తెలుసు. గాని వారు చేసింది తెలియక చేసారు. గనుక యేసు వారి కొరకు ప్రార్థించారు.

యూదులు గజిబిజి కాకూడదు గాని వారు కూడ రోమీయుల వలె సందిగ్ధంలో పడ్డారు. లేఖనములు వారి యొద్ద ఉన్నా, అనేక ప్రవచనములను వారెరిగియున్నా, మెస్సీయను గూర్చి వారికున్న అభిప్రాయములు చిందర వందరమయ్యాయి. దేవుడే మానవుడవుతాడని వారు ఊహించుకోలేకపోయారు. ఆయన బాధనొందు సేవకుడని తలంచలేకపోయారు. వారు మెస్సీయను కనుగొనినను ఆయన యేసు వలె యుండడు. గనుక వారు చేసినది తెలియక చేసారు. యేసు వారి కొరకు ప్రార్థించారు.

ఆశ్చర్యం! ఆయనను సిలువ వేయుచున్న వారిని గూర్చి యేసు ప్రార్థించారు. ఆయన చనిపోతే వారికేమి? వారి పని వారు చేసుకొంటూ పోయారు. యేసు ప్రార్థించారు, వారు చీట్లు వేసుకొన్నారు.

సిగ్గు చేటు! అది అచ్చం మనలాగే యున్నది. అత్యంత విలువైన వాటిని చూచుటకు సృష్టింపబడియుండగా పనికి మాలిన సంగతులను మనం తరచు దృష్టించుచు యుంటాము. దేవుని యొక్క నిత్య ఆశీర్వాదములను స్వతంత్రించుకొనుటకు చేయబడగా, ఈ లోక తాత్కాలిక సంగతులను వెంటాడుచు యుంటాము. దేవుని వలె యుండుటకు ఆయనచే సృష్టింపబడగా, పనికిమాలిన వ్యాపారములలో కాలాన్ని వెళ్లబుచ్చుచు యుంటాము. అత్యంత స్వల్ప పనులలో మిళితమైపోయి, మన చుట్టూ జరుగుచున్న దేవుని క్రియలను గుర్తించకున్నాము.

ఈ లోకంలో మున్నెన్నడు జీవించని గొప్ప మనుష్యునికి కొన్ని అడుగుల దూరములోనే ఈ సైనికులున్నారు. గాని వారి ధ్యాస అంతా ఆయన అంగీ పైనే యున్నది. ఈ లోకం రక్షింపబడుచు యుండగా వారు తమ నాణెములతో జూదమాడుచున్నారు.

వారాయనను చంపినంత మాత్రాన సరిపోలేదు. నిజానికి వారాయనను చూడనే లేదు.

వారి కంటే మనకు బాగా తెలిసినా, అదే పొరపాటు మనం చేయడం చాలా సులువే. పనుల తొందర, లక్ష్యము లేక పోవడం, ఒడిదుడుకులు, స్వార్థ కాంక్షలు మొదలగునవి ఆయన నుండి మనలను దూరం చేస్తాయి. మనం ఆయనను చూచునట్లు యేసు ఈ లోకానికి వచ్చారు. మనం ఆయనను చూడగలిగితే...!

– మైక్ ఐర్లండ్

# పునరుత్థానుడైన క్రీస్తు

## (Jesus Christ, the Resurrected)

*- Harry Goff*



ప్రతి ఆదివారము ప్రభువు బల్లను సమీపించి యేసు క్రీస్తు యొక్క మరణ సమాధి పునరుత్థానములను జ్ఞాపకము చేసికొనుట ఎంత ధన్యకరమో! "పునరుత్థానమును జీవమును నేనే; నా యందు విశ్వాసముంచువాడు చనిపోయి నను బ్రదుకును; బ్రదికి నా యందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు" అని యేసు చెప్పారు (యోహాను 11:25-26).

ఆధునిక సంఘటనలు కొన్ని మనం మరచిపోలేము. యుద్ధములు, భూకంపములు మొ॥నవి మన మనస్సులో నిలిచిపోతాయి. ఆయా సంఘటనలు జరిగిన దినములను గూర్చి మనలో చాల మంది జ్ఞాపకముంచు కొంటాము. యేసు క్రీస్తు యొక్క మరణము కూడ అట్టిదే గాని, అంత కంటే ప్రాముఖ్యమైనది. ఆయన మరణించి మూడవ దినమున తిరిగి సజీవునిగా లేచారు! "సజీవుడైన వానిని మీరు ఎందుకు మృతులలో వెదుకుచున్నారు? ఆయన ఇక్కడ లేడు; ఆయన లేచియున్నాడు!" (లూకా 24:5-6). యిది ఎంత శక్తివంతమైన మాటయో!

మన ప్రియుల సమాధుల దగ్గర మనం నిలబడినప్పుడు ఒకానొకప్పుడు జీవించి చనిపోయిన వారి అస్థికలు ఆ సమాధిలో ఉన్నాయని మన మెరుగుదుము. అయితే యేసు యొక్క సమాధి దగ్గర మనం నిలబడితే, ఆయన సమాధి ఖాళీయని మనం గ్రహించగలము. ఆయా మతగురువుల సమాధుల దగ్గరకు కొందరు యాత్రకు వెళ్లుదురు. వారి అస్థికలు ఇంకా ఆ సమాధులలో యున్నవని వారెరుగుదురు. అయితే క్రైస్తవులెవ్వరు క్రీస్తు సమాధిని దర్శించరు. ఆయన అక్కడ లేరు అని వారెరుగుదురు. ఆయన సమాధి ఖాళీయే. యేసును సమాధి చేయగా ఆయన శిష్యులు వచ్చి ఆయన శరీరమును ఎత్తికొనిపోదురేమో యని కొందరు తలంచారు (మత్తయి 27:64-66). అట్టిది సంభవించకుండునట్లు రోమీయులు ఆయన సమాధికి ముద్ర వేసి, సైనికులను కావలిగా యుంచిరి.

అయితే ఆయన సమాధి ఖాళీగా యున్నదని శిష్యులు గ్రహించగానే వారి ఉత్సాహము ఎంత గొప్పదో ఊహించగలవా? ఆయన సమాధిని దర్శింపవచ్చిన స్త్రీలతో దూత, 'మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును. ఆయన ఇక్కడ లేడు; తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు! రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి త్వరగా వెళ్లి ఆయన మృతులలో నుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి" యని చెప్పెను (మత్తయి 28:6-7).

యేసు యొక్క పునరుత్థానము మన జీవితములను మార్చివేసినది. అది మార్చుతునే యున్నది. పునరుత్థానము లేని యెడల మన జీవితమెట్లుండునో 1కొరింథీ 15:12-20 చెప్పుచున్నది. "క్రీస్తు లేపబడి యుండని యెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే" యని పౌలు 14వ వచనములో చెప్పాడు. క్రీస్తు లేపబడని యెడల బోధింపవలసిన పని లేదు, చదువవలసిన పని లేదు, లేఖనములను పఠింపనవుసరము లేదు. ఆయన సమాధి ఖాళీ. అందువలన మనము బోధించాలి. పఠించాలి.

క్రీస్తు లేపబడని యెడల మేము అబద్ధ సాక్షులమవుదుము (15వ). మనం ఇంకా మన పాపములలోనే వుండి యుందుము (17వ). మన ప్రియులు ప్రభువు నందు విశ్వాసులై మరణించారని తెలిస్తే అది ఎంత ఆదరణయో. క్రీస్తు తిరిగి లేపబడని యెడల వారికి అట్టి నిరీక్షణ యుండదు (18వ). గాని క్రీస్తు లేచారు! అదే మనకు గొప్ప నిరీక్షణ! ఎంత ఆనందమో! ఎంత గొప్ప దీవెనయో!

ఈ జీవితము మట్టుకే మన నిరీక్షణ యున్నట్లయితే మనము మనుష్యులందరి కంటే దౌర్భాగ్యులమై యుందుము (19వ). గాని క్రీస్తు సమాధి నుండి తిరిగి

లేచారు. ఖాళీ సమాధి మనకు నిరీక్షణ యిచ్చుచున్నది. సిలువ మరణము మహా ఘోరమైనదైనను మన ప్రభువు మనకు బదులుగా మన స్థానములో తన ప్రాణమును మన కొరకు అర్పించి నందుకు ఆయనకు కృతజ్ఞులమై యుండాలి. ఆయన పునరుత్థానము కొరకు, తద్వారా కలిగిన నిరీక్షణ కొరకు మనము కృతజ్ఞులమై యుండాలి.

క్రీస్తు పునరుత్థానమును గూర్చి ఎవ్విధమైన సంశయమును లేదు. ఆయన శత్రువులు ఆ వాస్తవమును నిరాకరించ లేకపోయారు. పునరుత్థానుడైన తరువాత అనేక మంది ఆయనను ప్రత్యక్షముగా చూచారు. మగ్దలేనే మరియం, అపొస్తలులు, 500 మందికి పైగా యున్న శిష్యులు, పౌలు అనబడిన సౌలు మొదలగువారు ఆయనను ప్రత్యక్షముగా చూచారు (యోహాను 20).

క్రీస్తు ద్వారానే మనకు మరణముపై విజయము లభిస్తాది. యేసు వాగ్దానము చేసిన దానినంతటిని పునరుత్థానము మనకు పునరుద్ఘాటించుచున్నది (యోహాను 10:10). పునరుత్థానము ఈ జీవితంలోను రాబోవు జీవితంలోను ప్రయోజనకరము!

యేసు మనకు చేసినదాని నంతటిని గూర్చి ఎన్నడైనా ఆలోచించావా? ఆయన ఒక మానవునిగా జీవించుటకు ఈ లోకానికి వచ్చారు. భూమి పై ఆయన జీవితం సుఖమయం కాదు. ఆయన బీదవానిగా జన్మించారు. ఆయన ద్వేషింప బడ్డారు. ఆయన స్వకీయులే ఆయనను నిరాకరించారు. జనసమూహములు ఆయనను సిలువ వేయుడి, సిలువ వేయుడి యని గగ్గోలు పెట్టారు. ఆయన పడిన హింసలన్నీ ఒకసారి గమనించుము.


యేసు ఎన్నడు ఈ భూమికి రాలేనట్లును, ఎన్నడు శ్రమ పడనట్లును, ఎన్నడు మన కొరకు మరణించనట్లును కొందరు జీవిస్తారు. క్రీస్తు జీవితంలోని సంఘటనలను మనం ఎన్నడు చులకన చేయరాదు. మనం క్రీస్తు కొరకు జీవించుటకు ఎన్నడు ప్రయత్నించని యెడల, ఆయన మరణ సమాధి పునరుత్థానములు వ్యర్థమే.

"నా మట్టుకైతే బ్రదుకుట క్రీస్తే, చావైతే లాభము" అని అపొ.పౌలు చెప్పాడు (ఫిలిప్పీ 1:21). క్రీస్తు యొక్క పునరుత్థానమును బట్టి పౌలు అట్లు చెప్పగలిగాడు. మనమును అట్లు చెప్పగలమా? క్రీస్తు పునరుత్థానము వలన మనమును అట్టి నిరీక్షణను కలిగియుండ గలము. మనలను మనమే పరీక్షించు కొందాము. "నా జీవితం దేవునికి ప్రీతి కరముగా యున్నదా?" యని ప్రశ్నించు కొందాము. ఆయన మరణ సమాధి పునరుత్థానములకు అనుగుణముగా మనము నడుచుకొందుము గాక!

- హేరీ గాఫ్

# క్రైస్తవుడు యెవరు?
## (Who is a Christian?)

***- Joshua Gootam***



ఆత్మీయ విషయములను గూర్చి నేటి లోకములో ఎక్కువ గందరగోళముండుట వలన నిజముగా క్రైస్తవుడైన వాడు ఎట్లుండునోయనే ప్రశ్న మనకు రావచ్చును. గనుక క్రైస్తవుడెవరో యను దానిని ఈ రోజు కొంత పరిశీలించబోవు చున్నాము.

ఇశ్రాయేలు దేశమునకు వలె అనేకులు కొన్ని దేశములను గూర్చి చెబుతు అవి క్రైస్తవ దేశములని చెప్పు చుందురు. అయితే క్రైస్తవ దేశమనేది ఏదియు లేదు. క్రైస్తవ్యము, క్రైస్తవులు ఒక దేశమునకు పరిమితియైనవారు కాదు. లోకమందంతటా క్రైస్తవులున్నారు. యేసు క్రీస్తు రాజ్యము భూ సంబంధమైనది కాదు (యోహాను 18:36). ఆయన రాజ్యము నకు సరిహద్దులు లేవు.

### మంచివారందరు కాదు

నైతికముగా సత్ప్రవర్తనను కలగి జీవించుచున్న వారందరు క్రైస్తవులు కారు. అపొ.కా.10వ అధ్యాయములో కొర్నేలియను ఒక మనుష్యుడు మనకు కనబడుచున్నాడు. అతడు తన యింటి వారందరితో కూడ దేవుని యందు భయ భక్తులు గలవాడైయుండి ప్రజలకు బహు ధర్మము చేయుచు ఎల్లప్పుడు ప్రార్థన చేయువాడని వ్రాయబడి యున్నది. నైతికముగా కొర్నేలి ఉత్కృష్ట జీవితమునే జీవించుచున్నను, అతడు క్రైస్తవుడు కాదు. క్రైస్తవ జీవితమును జీవించుటయే కాదు. అది ఆత్మీయముగా ఉత్కృష్టమైనది. అందువలన క్రైస్తవులగుటకు కొర్నేలియు అతని యింటివారును ఏ మాటల వలన

రక్షణ పొందగలరో ఆ మాటలను విని వాటికి లోబడవలసి వచ్చెను (అపో.కా. 11:14). ధనవంతుడైన యౌవనస్థుడొకడు నైతిక సూత్రములన్నిటిని పాటించుచున్నను, నిత్యజీవము పొందుటకు అతనికి ఇంకా కొంత కొదువయున్నట్లు యేసు చెప్పెను. అతడు యేసు క్రీస్తు శిష్యుడు కాగోరిన యెడల అతడు పోయి తన ఆస్థిని అమ్మి బీదలకియ్యవలెనని యేసు అతనితో చెప్పెను.

అయితే అతడు మిగుల ఆస్థిగలవాడు గనుక ఆ మాట విని వ్యసనపడుచు వెళ్ళిపోయెను (మత్తయి 19:16-22).

### భక్తి కలిగిన వారందరు కాదు

ఒకడు భక్తి కలిగి నిష్కపట జీవితమును జీవించినంత మాత్రమున క్రైస్తవుడు కానేరడు. సౌలు మహానిష్ట కలిగిన యూదుడు, భక్తిపరుడు. అతడు క్రీస్తు సంఘమును ఘోరముగ హింసించెను. అట్లు చేయుటలో అతడు దేవుని వైపే ఉన్నానని నిష్కపటముగ నమ్మెను.

గాని నిజానికి అతడు దేవునికి వ్యతిరేక ముగ పని చేయుచుండెను.

అయితే క్రీస్తును గూర్చిన సత్యమును అతడు తెలిసి కొనగానే అతడు క్రైస్తవుడయ్యెను. క్రైస్తవుడగు వాడు నిష్కపట హృదయ మును, జీవితమును కలిగియుండవలెను. అయితే నిష్కపట జీవితము ఒక్కటే సరిపోదు.

### యేసు క్రీస్తు దేవుని కుమారుడని, దేవుడని విశ్వసించు వారందరు క్రైస్తవులు కారు :

ఒకడు క్రైస్తవుడు కావలెనంటే క్రీస్తు నందు విశ్వాసియై యుండవలెను. అయితే అట్టి విశ్వాసము ఒక్కటి మాత్రమే సరిపోదు. యూదుల అధికారులలో కూడ అనేకులు యేసు నందు విశ్వాసముంచిరి గాని, సమాజములో నుండి వెలివేయబడుదు మేమోయని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పు కంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా ఆపేక్షించిరియని యోహాను 12:42,43లో వ్రాయబడియున్నది. ఈ అధికారులు క్రీస్తు నందు విశ్వసించు వారు. క్రీస్తు శిష్యులు కాదు. ఈనాడు కూడ భారతదేశములో లక్షల కొలది పురుషులు స్త్రీలు యేసుక్రీస్తు నందు విశ్వాసము కలిగిన వారున్నారు. వారు కూడ తమ సమాజమునకు భయపడి తమ విశ్వాసమును బహిరంగముగా ప్రకటించలేక పోవుచున్నారు. మనుష్యుల యెదుట నన్ను యెవడు ఒప్పుకొనునో అట్టి వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుటను ఒప్పుకొందును అని యేసు క్రీస్తు చెప్పెను (మత్తయి 10:32,33).

ఒకడు క్రైస్తవుడు కావలెనంటే యేసు క్రీస్తు నందు విశ్వసించవలెను. "నేను ఆయనని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని" యేసు చెప్పెను (యోహాను

8:24). పాపముల విషయమై మారు మనస్సు పొందవలెను. మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరు అలాగే నశింతురని ఆయన చెప్పెను (లూకా 13:3,5). యేసు దేవుని కుమారుడని మనుష్యుల యెదుట మన విశ్వాసమును ఒప్పుకొనవలెను. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును అని వ్రాయబడియున్నది (రోమా 10:9,10). పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును. నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడును అని యేసే చెప్పెను (మార్కు 16:16). నీవు యేసు నందు విశ్వసించి బాప్తిస్మము ద్వారా ఆయనకు లోబడిన నాడు ఆయన నిన్ను రక్షించి ఒక డినామినేషన్‌లో కాదు గాని తన సంఘముతో చేర్చును. నీవు క్రైస్తవుడవ గుదువు. క్రైస్తవుడెవరో యను దానిని మనము ఈ రోజు గమనించుచున్నాము.

## క్రైస్తవుడు యేసుక్రీస్తు శిష్యుడు :

క్రీస్తు శిష్యులు మొట్టమొదట అంతి యొకయలో క్రైస్తవులనబడిరి యని అపొ.కా.11:26 చెప్పుచున్నది. శిష్యుడనగా విద్యార్థి, వెంబడించువాడు, నేర్చుకొనువాడు, గురువు యొద్ద నేర్చుకొని దానిని ప్రకటించువాడు. క్రైస్తవుడు క్రీస్తు యొద్ద నేర్చుకొనిన దానిని భక్తి విశ్వాసములతో ప్రకటించువాడు. అతడు సర్వలోకానికి సర్వ సృష్టికి క్రీస్తు సువార్తను చాటువాడు (మత్తయి 23:19, మార్కు 16:15).

క్రైస్తవుడు యేసుక్రీస్తు నందు దేవుని కుమారుడైన వాడు (గలతీ 3:26). ఒకడు క్రైస్తవుడు కాగానే అతడు దేవుని సంతానముగా పరిగణించబడును. "మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు" (రోమా 8:16). ఏలయనగా దేవుని ఆత్మ చేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు (రోమా 8:14). క్రైస్తవుడు మిగిలిన క్రైస్తవులకు సహోదరుడు. దేవుడొక్కడే క్రైస్తవులందరికి తండ్రి. వారందరు సహోదరులు (మత్తయి 23:8).

## క్రైస్తవుడు పరలోక రాజ్య పౌరుడు :

అతడు తన రాజైన యేసు క్రీస్తు యిచ్చిన ఆజ్ఞలను బట్టి నడుచుకొనును. "ఆయన మనలను అంధకార సంబంధ మైన అధికారములో నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను" అని అపొ. పౌలు కొలస్స 1:13లో వ్రాసెను. ఆయన సంఘమే ఆయన రాజ్యము. ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించి దేవుని రాజ్యములో ప్రవేశింప గలడని యేసు బోధించెను (యోహాను 3:5). క్రైస్తవుడు తన పౌరస్థితిని పరలోక మందు కలిగియున్నవాడు (ఫిలిప్పీ3:20).

**క్రైస్తవుడు పరిశుద్ధుడు :**

కొరింధు లోని క్రైస్తవులు పరిశుద్ధులని అపొ.పౌలు వారిని సంబోధించెను (1 కొరింధి 1:2). పరిశుద్ధుడనగా అతడు తన జీవితము దేవుని సేవకై ప్రతిష్టించుకొనినవాడు. తన తలంపులలోను, మాటలలోను, క్రియలలోను పరిశుద్ధతను కనబరచువాడు. అందువలన క్రైస్తవులు "అందరితో సమాధానమును, పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి, పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు'' అని హెబ్రీ 12:14లో హెచ్చరింపబడిరి.

**క్రైస్తవుడు ఒక యాజకుడు :**

1పేతురు 2:5 ఈలాగున చెప్పుచున్నది : "యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు మీరును సజీవమైన రాళ్ళవలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు".

క్రైస్తవుడు క్రీస్తు శరీరమైన సంఘములో యున్న సజీవముగల సభ్యుడు. 'అటువలె మీరు క్రీస్తు యొక్క శరీరమై యుండి వేరు వేరుగ అవయవములై యున్నారు" అని కొరింధులోని క్రైస్తవులకు అపొ. పౌలు వ్రాసెను (1కొరింధి 12:27).

**క్రైస్తవుడు క్రీస్తు వంటి వాడు :**

అందుకే "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" యని అపొ.పౌలు 1 కొరింధి 11:1లో చెప్పెను. క్రైస్తవుడు క్రీస్తునందున్నవాడు, అతడు క్రీస్తుతో సహవాసము గలవాడు. అతడు రక్షింపబడినవాడు. రక్షింపబడిన వారితో క్రీస్తు సంఘమునందున్నవాడు. అతడొక నూతన సృష్టి. బాప్తిస్మము ద్వారా క్రీస్తును ధరించుకొనగానే అతని పాత జీవితము మార్చబడును. పాతవి గతించెను. ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను (2 కొరింధి 5:17).

క్రైస్తవుడయినవాడు యేసుక్రీస్తు నందు సజీవము గల విశ్వాసమును కలిగియున్నవాడు. అతడు తన గత పాపములన్నిటిని వెనుక వదలి బాప్తిస్మము పొందుట ద్వారా క్రీస్తుకు విధేయత చూపినవాడు, యేసు క్రీస్తు యొక్క రక్తము వలన అతని పాపములు కడిగి వేయబడెను. అతడు క్రీస్తు సంఘ సభ్యుడు. అతడు తన జీవితములోను ఆరాధనలోను నమ్మకముగా దేవుని చిత్తమును జరిగించును.

నీవు క్రైస్తవుడవా? కాని యెడల నీవు యేసు క్రీస్తును నమ్మి ఆయనకు విధేయుడవై క్రైస్తవుడవగుదు వనియే నా నిరీక్షణ. నీవు క్రైస్తవుడవు కాగోరుచున్న యెడల మీ ప్రాంతములో యున్న క్రీస్తు సంఘమును ఈనాడే దర్శించండి. లేదా వెంటనే మాకు తెలియజేయండి.

– జాషువా గూటం

# రక్షణానందము
## (The Joy of Salvation)


*- Owen Cosgrove*



దావీదు బత్షెబతో పాపము చేసిన తరువాత 51వ కీర్తనను కీర్తనల గ్రంధములో వ్రాసాడు. క్షమాపణ కొరకు అతడు చేసిన విజ్ఞాపనను 12వ వచనములో మనము చూడగలము. "నీ రక్షణానందము నాకు మరల పుట్టించుము, సమ్మతి గల మనస్సు కలుగజేసి నన్ను దృఢపర్చుము" అని అతడు దేవునికి విజ్ఞాపన చేసాడు.

**రక్షణలో ఆనందమున్నది :**

దేవునితో నడుచుటలో గల ఆనందమును దావీదు ఎరిగియుండెను. అతని యౌవనకాలమందున్న భక్తి, పవిత్రతలు మనకు 23వ కీర్తనలో లభ్యమవుతాయి. క్రైస్తవ జీవితము యొక్క ప్రాధమిక భాగము ఆనందము. కోల్‌రిడ్జ్ అనునతడు ఇట్లు చెప్పాడు : "మంచి కావ్యము వ్రాయాలంటే ఒకనికి అంతరంగిక ఆనందమవుసరము. మన జీవితంలో అన్ని విషయాల్లోను యిది సత్యము. క్రైస్తవ జీవితం బాగుగా జీవించాలంటే ఒకనికి అంతరంగిక సంతోషము అవుసరము". ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి (ఫిలిప్పీ 4:4).



**పాపము వలన రక్షణానందము కోల్పోవుదుము :**

విశ్వాస ఘాతకుల మార్గము కష్టము (సామె 13:15). "మీ పాపము మిమ్మును పట్టుకొనునని తెలిసికొనుడి" (సంఖ్యా 32:33). పాపమువలన నీ ఆరోగ్యము, నీ మనస్సు, నీ ఆనందము, నీ సంతోషము, నీ కుటుంబము, నీ గౌరవము, నీ శాంతి, నీ నిరీక్షణ, నీ ఆత్మ పాడగును. పాపము చేయు ప్రతి వాడును మరణము నొందును. పాపము వలన వచ్చు జీతము మరణము. పాపమును గూర్చి దేవుడు మనలను ఎంత హెచ్చరించినను, మనం మన ఆత్మలను మనమే హత్య చేసికొను చున్నాము. అందువలన "మీరు పడి పోకుండా జాగ్రత్తగా చూచుకొనుడి''యని లేఖనములు తరుచు హెచ్చరించుచున్నవి.

**రక్షణానందమును తిరిగి పొంద వచ్చును, తిరిగి సంపాదించుకొన వచ్చును :**


క్రైస్తవుడు కానివాడు యేసు ప్రభువు నందు విశ్వసించి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది ఈ రక్షణానందములో ప్రవేశింపవచ్చును (అపొ.కా. 2:38; 22:16). పాపము చేసిన క్రైస్తవుడు మారుమనస్సు పొంది, ప్రభువును క్షమాపణ వేడుకొని రక్షణానందమును తిరిగి సంపాదించుకొన వచ్చును (అపొ.కా. 8:22).

ఇప్పుడేమంతా ఆలస్యమైపోలేదు, రక్షణానందమును కోల్పోయినవాడు కడుగబడవచ్చును, శుద్ధి చేయబడ వచ్చును, నీతిమంతుడని తీర్చబడ వచ్చును (1కొరింధి 6:11). పాపము చేసిన తన బిడ్డలు తిరిగి రావాలని దేవుడు కోరుచున్నారు. వారు తిరిగి వచ్చినప్పుడు పరలోకములో గొప్ప సంతోషము కలుగును!

– అనెన్ కాస్‌గ్రోవ్

# రక్తమా? నీరా?
## (Blood or Water?)

*- Michael Hatcher*



ఎవడైనను రక్షింపబడితే వాడు క్రీస్తు రక్తము వలననే రక్షింపబడునని బైబిలు బోధించుచున్నది. "ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" అని యేసు చెప్పారు (మత్తయి 26:28). "దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ

కలిగియున్నది'' యని పౌలు ప్రకటించాడు (ఎఫెసీ 1:7). కొలస్స 1:14 కూడ చూడుము.

"అయితే ఆయన వెలుగులోయున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" అని యోహాను వక్కాణించాడు (1యోహాను 1:7). తరువాత "మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించిన వానికి మహిమయు ప్రభావమును యుగ యుగములకు కలుగును గాక" యని అతడు తెలియజేసాడు (ప్రక 1:6).

## దేవుని కృప అవసరము

దేవుని యొక్క ఆశ్చర్యకరమైన కృప లేని యెడల మానవజాతి అంతయు నశించును, "ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమైయున్నది" (తీతు 2:11). తన కుమారుని ఈ లోకమునకు పంపి మన నిమిత్తమై అయనకు బలి యిచ్చుట ద్వారా దేవుని కృప ప్రత్యక్షపరచబడెను. "దేవుని కృప వలన ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు దూతల కంటె కొంచెము తక్కువ వానిగా చేయబడిన యేసు మరణము పొందినందున మహిమా ప్రభావములతో కిరీటము ధరించినవానిగా ఆయనను చూచుచున్నాము" (హెబ్రీ 2:9). "చెప్ప శక్యము కాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము" (2 కొరింధీ 9:15),

## క్రీస్తు రక్తము పాపములను కడిగివేయును

మానవుని పాపములకు క్రీస్తు రక్తము చేర్చబడినపుడు అతడు రక్షింపబడును. దేవునితో సహవాసమేర్పడును. క్రీస్తు రక్తము పాపములను కడిగివేయగలిగిన యెడల (అది కడిగివేయును), అది అందరి కొరకు చిందింపబడిన యెడల (అందరి కొరకు చిందింపబడెను), అందరు ఎందుకు రక్షింపబడుటలేదు? (మత్తయి 7:13-14). దానికి కారణము అందరు క్రీస్తు రక్తము దరికి చేరుట లేదు.

## క్రీస్తు రక్తము దరికి చేరు మార్గము

ప్రశ్న యేమంటే క్రీస్తు రక్తము దరికి మనము ఎట్లు చేరుకొనగలము? నిజంగా క్రీస్తు రక్తమునే కనుగొని, దానిని మన శరీరములకు పూయవలెనా? మనం అట్లు చేయగలిగిన యెడల (అట్లు చేయనే లేము), అది పాపములనేమీ చేయలేదు. పాపము ఆత్మీయ రోగము. భౌతిక రక్తము దానినేమీ చేయలేదు. అయితే క్రీస్తు రక్తము దరికి మనము ఎట్లు చేరుకొన గలము? బైబిలు యేమి చెప్పుచున్నది?

పెంతెకొస్తునాడు యూదులు తమ పాపముల చేత ఒప్పింపబడినవారై "మేమేమీ చేతుము?" అని అడిగినప్పుడు, వారికి పేతురు "మీరు మారు మనస్సు

పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" అని చెప్పెను (అపొ.కా. 2:38). ఒకడు పాప క్షమాపణ ఎట్లు పొందును? అది క్రీస్తు రక్తము వలననే సాధ్యమగునని పౌలు చెప్పెను. మారు మనస్సు, బాప్తిస్మము ద్వారా అది సాధ్యమగునని పేతురు కూడ జవాబిచ్చాడు. గనుక బాప్తిస్మము ద్వారానే మనము క్రీస్తు రక్తము దరికి చేరుకొనగలము.

తార్సువాడైన సౌలు క్రీస్తు సంఘమును హింసించుచు యేసుక్రీస్తును ముఖాముఖిగా ఎదుర్కొనినప్పుడు, తన పాప నివారణకై యేమి చేయవలెనో అతనికి దమస్కు పట్టణములో తెలియజేయబడునని చెప్పబడెను (అపొ.కా. 9:6; 22:10). సౌలు అతనికి చెప్పబడినట్లుగానే దమస్కుకు పోయి మూడు దివారాత్రులు మట్టుకు నిద్రాహారములు లేక ప్రార్థనలో గడుపుచుండెను. ఈలోగా క్రీస్తు అననీయకు దర్శనమిచ్చి రక్షింపబడుటకు సౌలు యేమి చేయవలెనో అతనికి తెలియజెప్పవలికెను. అననీయ సౌలును చూచినప్పుడు మారు మనస్సు పొందిన విశ్వాసియైన సౌలును కనుగొనెను. రక్షింపబడవలె నంటే యేమి చేయాలో అది అతనికి తెలియజేయబడెను. "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసుకొనుతుని" సౌలుకు చెప్పబడెను (అపొ.కా. 22:16). లేచి వెంటనే అతడు బాప్తిస్మము పొందెను.

## బాప్తిస్మములో పాపములు కడుగబడును

బాప్తిస్మములో అతని పాపములు కడిగివేయబడునని సౌలుకు చెప్పబడెను. అయినను ముందు చూచిన రీతిగా క్రీస్తు రక్తము మనలను పాపము నుండి విమోచించును. యిది స్వవిరుద్ధము కాదు గాని చెప్పబడిన దానిని స్థిరపరచును. క్రీస్తు రక్తము వలన పాపములు కడుగబడును. ఒకని విశ్వాసము, మారు మనస్సుతో కూడిన బాప్తిస్మము వలన అతని పాపములు కడుగబడును.

యేసు రక్తము మన పాపములను ఇట్లు తొలగించును. అయినను లేఖనముల ప్రకారము ఆ రక్తము బాప్తిస్మము ద్వారా మనలను పవిత్రపరచును. గనుక ఒకడు పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందినప్పుడు అతడు క్రీస్తు రక్తము దరికి చేరును. పాప క్షమాపణ పొందును. అందువలననే మారు మనస్సు పొందిన ప్రతి విశ్వాసియు క్రీస్తు నామమున పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను.

– మైకేల్ హేచర్

# గొప్ప విలువ గల ముత్యము
## (The Pearl of Great Price)

*- H to H*



పరలోక రాజ్యము మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలి యున్నదని యేసు చెప్పారు (మత్తయి 13:45). ఆ రాజ్యమే క్రీస్తు సంఘము. గనుక సరియైన సంఘమును కనుగొనుట గొప్ప సంపదను కనుగొనుటతో సమానము. అది పరలోక సంపద, నిత్య సంపద. దిగువ లక్షణముల ద్వారా దానిని నీవు గుర్తించగలవు :

**క్రొత్త నిబంధన సంఘము క్రీస్తుచే నిర్మింపబడెను, అది ఆయనకే చెందును :**

"నా సంఘమును నేను కట్టుదునని యేసు వాగ్దానము చేసారు (మత్తయి 16:18). క్రీస్తే సంఘమునకు మూల

రాయియు, దాని పునాదియు అయ్యున్నారు (1కొరింథీ 3:11; ఎఫెసీ 3:11; 2:19–22). ఆయన పేరును సంఘము ధరించుకొంటాది.

**క్రొత్త నిబంధన సంఘము నిర్దిష్టమైన అరాధన కలిగియున్నది (యోహాను 4:24) :**

వారు ప్రతి ఆదివారమున కూడుకొందురు (అపొ.కా. 20:7; 2:1; 1కొరింథి 16:1–2; మత్తయి 28:1; మార్కు 16:1–2; యోహాను 20:1–2, 19,26).

ప్రతి ఆదివారమున వారు ప్రభు రాత్రి భోజనములో పాలు పొందుదురు (అపొ.కా. 2:42; 20:7; 1కొరి 11:23–25).

క్రొత్త నిబంధన సంఘము ప్రార్థనలో ఆరాధింతురు (అపొ.కా. 2:42).

క్రొత్త నిబంధన సంఘము దేవునికి స్తుతి గీతములు (వాద్యములు లేకుండా) పాడుదురు (ఎఫెసీ 5:19; కొలస్స3:16).

క్రొత్త నిబంధన సంఘము వాక్యోపదేశము గావించుకొనుటలో బలపడును (అపొ.కా.20:7; 2తిమో 6:2–4).

క్రొత్త నిబంధన సంఘము ప్రతి ఆదివారమున కానుకలు నిత్తురు (1కొరింథి 16:1–2).

**క్రొత్త నిబంధన సంఘమును నిర్దిష్టమైన ఆర్గనైజేషన్ కలదు :**

యేసు క్రీస్తే దాని శిరస్సు (ఎఫెసీ 1:22–23; కొలస్స 1:18).

ప్రతి స్థానిక సంఘము దాని పనిని పర్యవేక్షించు పెద్దలను కలిగియుందురు (అపొ.కా. 14:23; 1 పేతురు 5:1–2; ఫిలిప్పీ 1:1). వారిని అధ్యక్షులను, కాపరులని కూడా పిలుతురు (ఎఫెసీ 4:11; 1 పేతురు 5:1–4). పెద్దలు ప్రత్యేక అర్హతలు కలగినవారైయుండవలెను (1తిమోతి 3:1–7; తీతు 1:5–9).

పరిచారకులు సంఘములో పరిచర్య చేయుదురు. "ఫిలిప్పీలో ఉన్న క్రీస్తు యేసునందలి పరిశుద్ధులకును, అధ్యక్షులకును, పరిచారకులకును క్రీస్తు యేసు దాసులైన పౌలుకు తిమోతియు, శుభమని చెప్పి వ్రాయునది" (ఫిలిప్పీ 1:1).

"అలాగుననే పరిచారకులు మాన్యులైయుండి ద్విమనస్కులును, మిగుల మద్యపానాసక్తులును, దుర్లాభము నపేక్షించువారునై యుండక, విశ్వాస మర్మమును పవిత్రమైన మనస్సాక్షితో గైకొనువారై యుండవలెను. తరువాత వారు అనింద్యులైతే పరిచారకులుగా ఉండవచ్చును (1 తిమోతి 3: 8–10).

బోధకులు వాక్య పరిచర్య చేయుదురు, వారు సువార్త సేవకులు (అపొ.కా. 21:8; ఎఫెసీ 4:11; 2 తిమోతి 4:1–5).

– హెచ్ టు హెచ్

# అపొ.కా. 8 :1-8లో మూడు గొప్ప సంఘటనలు

## (Three Great Events in Acts 8:1-8)

*- Royce Frederick*



**గొప్ప హింస (అపొ.కా. 8:1) :**

"ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున అపొస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశముల యందు చెదరిపోయిరి". యేసును మనము నమ్మకముగా అనుసరించినప్పుడు మనకు హింస కలుగునని యేసు ముందుగనే మనలను హెచ్చరించారు. అప్పటికే అపొస్తలులు పట్టుబడి, చెరసాలలో వేయబడి, కొట్టబడ్డారు. అట్టి హింస కలుగునని వారు బహుశ శిష్యులకు హెచ్చరిక చేసే యుందురు. సైఫనును హత్య చేసిన తరువాత క్రీస్తు మార్గము యొక్క విరోధులు మరింత ఉక్రోషముతో రెచ్చిపోయారు. సంఘము చెల్లాచెదురై పోయింది. మనము కూడ క్రీస్తుకు నమ్మకముగా యుంటే మనకు అనేక సమస్యలు ఎదురవుతాయి. మన తదుపరి సమస్యలు ఉద్భవించక ముందే, మరణమును జయించిన మన రక్షకుని యందు మన నిరీక్షణ మరింత బలపరచ బడాలి (కొలస్స 3:1-5; తీతు 2:11-13; హెబ్రీ 6:19, 10:23; 1 పేతురు 1:3-5,13,21).

**గొప్ప ప్రలాపనలు (అపొ.కా. 8:2) :**

"భక్తి గల మనుష్యులు సైఫనును సమాధి చేసి అతనిని గూర్చి బహుగా ప్రలాపించిరి". సైఫను యొక్క సమాధి జరుగక ముందు లూకా గొప్ప హింసను

గూర్చి ముందుగా మనకు ఎందుకు తెలియజేసాడు? అంటే ఈ హింస అకాస్మాత్తుగా సంభవించెనని అతడు చెప్పజూచాడు. అంత గొప్ప హింసలో కూడ భక్తి గల క్రైస్తవులు సైఫను యొక్క శవమును విడిచి పెట్టి పారిపోలేదు. మరియు వారు సైఫనును సమాధి చేసినప్పుడు నిశ్శబ్దముగా యేమీ ఆ పని చేయలేదు. వారు గొప్పగా ప్రలాపించారు. వారి బహిరంగ ప్రలాపన దుర్మార్గులు చేసిన దుష్క్రియకు నిరసనగాను, హెచ్చరికగాను యుండెను. మన చుట్టూ ఎంత దుర్మార్గత జరుగుచుండినను, మనం మంచిని చేస్తునే యుండాలి. మన జీవితంలో అంధకారము ప్రవేశించునప్పుడెల్లా మన విశ్వాసము మరింత శ్రేష్టముగా ప్రకాశించాలి (మత్తయి 5:13-16).

**గొప్ప సంతోషము (అపొ.కా. 8:4-8):**

"కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి. అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్లి క్రీస్తు సువార్తను ప్రకటించుచుండెను. జనసమూహములు ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటల యందు ఏక మనస్సుతో లక్ష్యముంచగా అనేకులకు పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలు వేసి వారిని వదలిపోయెను. పక్ష వాయువు గల వారును కుంటివారును అనేకులు స్వస్థతనొందిరి. అందుకు ఆ పట్టణములో మిగులు సంతోషము కలిగెను".

దేవుని ప్రేమించువారికి సంభవించు కీడులో నుండి మేలును సమకూర్చుట దేవునికి తెలియును. "దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవి" (రోమా 8:28).


నమ్మకమైన క్రైస్తవులు క్రొత్త ప్రదేశమునకు వెళ్లునప్పుడు వారితో సువార్తను తీసికొని పోవుదురు. సంఘమునకు కలిగిన గొప్ప హింస వలన గొప్ప ప్రలాపము మొదట సంభవించెను. గాని దాని వలన సువార్త వాక్యము అనేక ప్రదేశములకు, ప్రజలకు వెదజల్లబడెను. దానిని ప్రజలు బహు సంతోషముగా అంగీకరించిరి. తద్వారా మిగుల సంతోషము కలిగెను. సమరయులలో అనేకులు సువార్త వాక్యము విని విశ్వసించి తమ పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 8:12-13; అపొ.కా. 2:38). దీనికి ముందు వందలాది సంవత్సరములుగా యూదులు, సమరయులు, ఒండొరులు ద్వేషించుకొనుచుయుండిరి. అయితే యిప్పుడు క్రీస్తులో వారిద్దరు ఏకమయ్యిరి. గొప్ప శాంతి సమాధానము వారికి లభించెను.

- రోయస్ ఫ్రెడరిక్

# పరిశుద్ధ దేవుని ఆరాధన

## (Worship of the Holy God)

*- Dave Miller*



"అహరోను కుమారులైన నాదాబు అబీహులు తమ తమ ధూపార్తులు తీసికొని వాటిలో నిప్పులుంచి వాటి మీద ధూప ద్రవ్యముంచి యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను, వారు యెహోవా సన్నిధిని మృతి బొందిరి" (లేవీ 10:1-2).

ఇశ్రాయేలీయులు సీనాయి కొండ దగ్గర బస చేసినప్పుడు ఈ సంఘటన సంభవించెను. దాని నుండి మనం అనేక సంగతులను నేర్చుకొనవచ్చును. మన దేవుని యొక్క తత్వము, వ్యక్తిత్వము, ఆయన స్వభావములను అది మనకు బోధించుచున్నది. దేవుడు మనము కూడ పరిశుద్ధులుగా యుండుటను గూర్చి మనం నేర్చుకొనవచ్చును. నిజానికి నేడు కూడ లేవీయ కాండము నేటికిని మనకు చాల ప్రయోజనకరముగా యున్నది. పేతురు ఇట్లు చెప్పుచున్నాడు :

"కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృప

విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగి యుండుడి. నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశలననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులై యుండుడి" (1 పేతురు 1:13-16).

లేవీ 11:45ను ఎత్తి చూపిస్తు పేతురు క్రైస్తవులను క్రైస్తవ జీవితము జీవించాలని హెచ్చరించాడు (లేవీ 19:2; 20:7,26). నిజానికి పరిశుద్ధత అను అంశాన్ని అతడు ప్రత్యేకంగా ఎత్తి చూపాడు. అది లేవీ కాండము యొక్క ముఖ్యాంశము. లేవీయుల ఆరాధన విషయంలో తగు జాగ్రత్తలను గూర్చి వక్కాణించిన గ్రంథము అది. అది లేవీ యాజకులకు ఒక అచ్చు పుస్తకము వంటిది. అయినను ఆ గ్రంథము యొక్క ప్రధమాంశము పరిశుద్ధత. అది కాలముతో నిమిత్తం లేనిది. దేవుడు పరిశుద్ధుడు. ఆయనతో సహవాసము కలిగియుండగోరువాడు (లేవీ1-16 అధ్యా), ఆయనతోనే యుండ గోరువాడు (లేవీ 17-2 అధ్యా) పరిశు ద్ధుడై యుండాలి. అనగా దేవుని కొరకు ప్రత్యేకించుకోవాలి, ప్రతిష్టించుకోవాలి.

## ప్రత్యేకత

పరిశుద్ధుడుగా యుండుట అనగా నేమి? అనగా ప్రత్యేకింపబడుట, ప్రత్యేకముగా యుండుట. పరిశుద్ధుడుగా యుండుట యనగా దైవిక నిర్ణయము చొప్పున ప్రత్యేకింపబడి, ప్రత్యేకముగా నడుచుకొనుట, ప్రత్యేక మాదిరి ననుస రించుట పరిశుద్ధ దేవునితో పరిశుద్ధ సంబంధము కలిగియుండుటలో ఆయన నిర్ణయాలకు కట్టుబడియుండుట. పరిశు ద్ధునిగా యుండుట అనగా దేవుడు కోరు రీతిగా చేయుటకు ఆసక్తి కలిగియుండుట. దేవుని ఉనికిని ఆయన సన్నిధిని నిత్యము ఎరిగినవారమై మన జీవితం అనుక్షణం ఆయన సన్నిధిలో యున్నామని జీవించుటయే పరిశుద్ధత. మనం తప్పు చేసినప్పుడు క్షమాపణ మనకు లభించును. (లేవీ కాండములో 80 మార్లుకు పైగా రక్తము వాడబడినది). అయినను దేవునికిష్టానుసారముగా జీవించుటే మన జీవితగమ్యము. ఆయనను సంతోష పరచాలి, ఘన పరచాలి, ఆయనను పరిశుద్ధునిగా చూపించాలి. మనకు మనమే పరిశద్ధముగా జీవించాలి, ఆయన చిత్తానుసారముగా నడవాలి.

## నాదాబు అబీహులు

లేవీయ కాండము పదియవ అధ్యాయములో అహరోను యొక్క నలుగురు కుమారులలో ఇద్దరికి దేవునికి ధూపార్పణ ఎట్లు చేయాలో దాని మాదిరి వారికియ్యబడినది. ఈ మాదిరిలో సరియైన వ్యక్తులు, సరియైన స్థలములో, సరియైన సమయములో, సరియైన ధూపార్పలను, సరియైన ధూవ

ద్రవ్యములను, సరియైన అగ్నిని ఎట్లు వినియోగించాలో తెలియజేయబడినది (లేవీ 10:1-2).

అయితే దైవ మాదిరి నుండి స్వల్పముగానే తొలగినట్లగుబడు రీతిగా ఈ యిద్దరు మనుష్యులు కాని అగ్నిని, యెహోవా తమకాజ్ఞాపింపని వేరొక అగ్నిని వినియోగించారు. అది అపరిశుద్ధము, కాని అగ్ని, ఆజ్ఞాపింపని అగ్ని. ఇంకొక మాటలో వారు దేవుడు ఆజ్ఞాపింపని వేరొక చోట నుండి అగ్నిని తీసికొని వచ్చారు. వారు సరియైన ధూప ద్రవ్యములనే తెచ్చినను, యెహోవా ఆజ్ఞాపింపని వేరొక అగ్నిని తమ ధూపార్తులలో యుంచారు (నిర్గమ 30:9). బహుశా వారిద్దరు మద్యపానము చేసియుండవచ్చును (లేవీ 10:9). అయితే ముఖ్యముగా వారు దేవుడు వారికాజ్ఞాపింవని వేరొక అగ్నిని తెచ్చుటయే ముఖ్యముగా వారి దోషమాయెను (సంఖ్యా 3:4; 26:61). అందువలన వారు స్వేచ్ఛారాధన చేసి అపరాధులయ్యారు. దేవుడు చెప్పినది కాక తమ యిష్టానుసారముగా ప్రవర్తించారు, చంపబడ్డారు.

వారి శవములు ఇంకా కాలుచు యుండగానే మోషే తన సహోదరుడైన అహరోనుతో ఇట్లనెను : "ఇది యెహోవా చెప్పిన మాట - నా యొద్దనుండు వారి యందు నేను నన్ను పరిశుద్ధపరచుకొందును, ప్రజలందరి యెదుట నన్ను మహిమపరచుకొందును" (లేవీ 10:3).

యివి చాల శక్తివంతమైన మాటలు. దేవుని హెచ్చరికలను గైకొనకపోతే దేవునికి మానవునికి మధ్య అగాధము లేర్పడును. ఒకడు దైవిక మాదిరి నుండి తప్పిపోయిన యెడల, అతడు లేక ఆమె దేవుడు పరిశుద్ధుడని తెలియజేయుటలో విఫలమగును. యిది ఆశ్చర్యము! మన దుష్ప్రవర్తన వలన దేవుని కళంకితునిగా చేయుదుము!

భక్తిపరులమని చెప్పుకొను ప్రజలు, దేవునిని, క్రీస్తును ప్రేమించుచున్నామని చెప్పుకొనువారు తమ స్వేచ్ఛానుసారమైన ఆరాధన పద్ధతులను అనుసరించునప్పుడు, దైవ వ్యతిరేకులగుదురు. దేవుడు ప్రత్యేకుడని, పరిశుద్ధుడని తెలియజేయుటలో విఫలులగుదురు.

రెండవదిగా, దేవుని ఆరాధన షరతులను ఒకడు తన యిష్టానుసారముగా మార్చినప్పుడు అతడు దేవుని మహిమపరచలేడు. మహిమ అనగా గౌరవించుట, ఘనపరచుట యని అర్థము. దేవునికి అవఘనత తెచ్చునట్లు ఎవరు ప్రవర్తింపగోరుదురు? అయినను ప్రజలు తమ యిష్టానుసారముగా మానవ కల్పిత పద్ధతులతో దేవునినారాధించునప్పుడు వారు దేవునిని కాదు గాని తమ్మును తామే సంతోషపెట్టగోరుదురు. శాపగ్రస్థులగుదురు!

- దేవ్ మిల్లర్

# ఇచ్చుటలో 12 రకములైనవారు

## (Twelve Kinds of Givers in the Bible)

*- Martha Rushmore*

బైబిలును చదువుచుండగా ఇచ్చుటలో 12 విధములైన మనుష్యులు మనకు కనబడతారు.

**1) అబ్రాహాము ఇష్టపూర్వకముగా ఇచ్చాడు :** ఆది.కా. 22:1-9లో అబ్రాహాము ఇష్టపూర్వకముగా దేవునికి సమర్పించినట్లు మనము తెలిసికొన గలము. దేవుడు చెప్పిన స్థలమునకు ప్రయాణము చేస్తు తనకు కావలసినవన్నీ సమకూర్చుకొన్నాడు. అతనితో ఇద్దరు సేవకులను, ఇస్సాకును కూడా తనతో తీసికెళ్లాడు. మోరియా కొండ దగ్గరకు అతడు చేరుకొన్నాడు. ఆ కొండ దిగువ భాగమున తన ఇద్దరు సేవకులను వుంచి తనతో కూడ ఇస్సాకును తీసుకెళ్లాడు. మరియు దహన బలిపీఠముపై నుంచుటకు కట్టెలను, అగ్నిని కూడ తీసుకెళ్లాడు. తండ్రీ గొర్రె పిల్ల యేది? అని బాలుడైన ఇస్సాకు అడిగాడు. దానికి "దేవుడే చూచుకొనును" అని అబ్రాహాము జవాబిచ్చాడు. ఇందులో అబ్రాహాము యొక్క విశ్వాసము మనకు తెలియుచున్నది.

**2) తక్కువే అయినను ఎక్కువ యిచ్చిన స్త్రీ :** మార్కు 12:42-44లో ఒక బీద విధవరాలిని గూర్చి చెప్పబడినది. ఆమె రెండు కాసులను మాత్రమే దేవునికి యిచ్చింది. ఆమెకున్నదంతా అంతే. ఆమె మొత్తములో ఎక్కువ యిచ్చినట్లు కనపడదు గాని ఆమె అందరికంటె ఎక్కువ యిచ్చినది. ఆమె తనకున్నదంతా ఇచ్చేసింది! ఆమె ప్రభువును ప్రేమించినది గనుక తనకున్నదంతా ఇచ్చేసింది. అది తక్కువే అయినను ఎక్కువే.

**3) I సమూయేలు 15:20-24లో ఇరుకునపడ్డా ఇచ్చువాడు కనబడతాడు :** అతడు రాజైన సౌలు. అతడు అమాలేకీయులపై యుద్ధమునకెళ్లాడు. అమాలేకీయులనందరినీ హతము చేయుమని దేవుడతనికి ఆజ్ఞ యిచ్చారు. "కాబట్టి నీవు పోయి కనికరింపక అమాలేకీయులను హతము చేయుము. పురుషులనేమి, స్త్రీలనేమి, బాలురనేమి, పసిపిల్లలనేమి, యెద్దులనేమి, గొర్రెలనేమి, ఒంటెలనేమి, గార్ధభములనేమి అన్నిటిని హతము చేసి వారికి కలిగినదంతయు బొత్తిగా పాడు చేసి అమాలేకీయులను నిర్మూలము చేయుమని చెప్పెను" (1సమూ 15:2-3). అయితే సౌలును, తన ప్రజలును, కొన్ని

జంతువులను, రాజును సయితము సజీవముగా నుంచిరి. పశువులను దేవునికి బలియాగముగా నర్పించుటకు తెచ్చిరి.

**4) II సమూయేలు 24:24లో మనము త్యాగపూరితముగా ఇచ్చువానిని చూడగలము :** అతడు దావీదు. తనకు ఉచితముగా వచ్చుదానిని బలి యిచ్చుటకు అతడు నిరాకరించాడు. బలి ఇచ్చునది మనకు ఖరీదైనది కావచ్చును. ఎంతో కొంత మూల్యము మనము చెల్లింపవలసి వచ్చును. దేవునికి బలిపీఠము నిర్మించు నిమిత్తము రాజైన దావీదు అరౌనా అనువాని కళ్లము కొన నుద్దేశించెను. అరౌనా దానిని దావీదుకు ఉచితముగా నియ్యనుద్దేశించెను. అయితే దావీదు రాజు "నేను ఆలాగు తీసికొనను, వెల యిచ్చి నీ యొద్ద కొందును, వెల యియ్యక నేను తీసికొనిన దానిని నా దేవుడైన యెహోవాకు దహనబలిగా అర్పించనని చెప్పి ఆ కళ్లమును ఎడ్లను ఏబది తులముల వెండికి కొనెను".

**5) తరువాత దురాశ కలిగి యిచ్చిన వారు మనకు అపో.కా. 5:1-11లో కనబడుదురు :** వీరు అననీయ, సప్పీర అను దంపతులు. వారు దేవునికిచ్చు నిమిత్తము తమ భూమిని అమ్మివేసారు గాని దానిని వెలలో కొంత దాచుకొని అంతా దేవునికి యిచ్చేస్తున్నట్లు నటించారు. తీవ్ర పరిణామముల నెదుర్కొని భార్యభర్తలిద్దరు ఒక్క దినమందే హతమయ్యారు.

**6) ప్రతిష్ఠించుకొని యిచ్చినవారు 2కొరింథి 8:1-5లోను 11:8-9లోను కనబడుదురు. :** వీరు మాసి దోనియా వారు, వారు తమ్మును తామును దేవునికి సమర్పించుకొనిరి. వారు ధనికులు కాదు గాని వారు ధారాళముగా దేవునికి యిచ్చారు.

**7) అపో.కా. 3:1-10లో పేతురు యోహానులు జీవనప్రదాతలుగా మనకగుపడ్తారు :** శృంగారమను గుమ్మము గుండా వారు యెరూషలేము దేవాలయములోనికి ప్రవేశించారు. అక్కడ కుంటివాడైన యొకడు భిక్షమెత్తు చుండెను. అతనికిచ్చుటకు పేతురు యోహానుల దగ్గర యేమీ లేదు గాని వారికి కలిగినదే వానికిచ్చారు. వారతనిని యేసు నామమును బాగుచేసారు. ఇప్పుడా కుంటివాడు గంతులు వేయసాగాడు.

**8) జక్కయ్య బలవంతము చేయ బడకయే యిచ్చాడు. లూకా 19:1-9 :** జక్కయ్య యేసును చూచిన తరువాత బీదల నిమిత్తము తన ఆస్తిలో సగము భాగము యిస్తానన్నాడు. ఇందులో బలవంతము యేమీ లేదు. క్రైస్తవ్యము యొక్క గొప్ప మాదిరి యిది.

**9) మనుష్యులకు కనబడవలెనని యిచ్చేవారు మత్తయి 6:2లో మనకు కనబడ్తారు :** మనుష్యులకు

కనబడవలెనని మన సత్కార్యములు వారి యెదుట మనము చేయరాదు. వాటిని గూర్చి మనము గొప్పగా ప్రకటనలు చేయకూడదు. అట్లు చేస్తే దేవుని నుండి గాక మనుష్యుల నుండి మనం మన్ననలు పొందుదుము.

**10) నిరాడంబరముగా ఇచ్చువాడు మనకు లూకా 10:25-27లో కనబడ్డాడు :** అతడు మంచి సమరయుడని మనమెరుగుదుము. యూదుడైన మనుష్యుడొకడు యెరూషలేము నుండి యెరికోకు ప్రయాణమై వెళ్లుచుండెను. అతడు దొంగల చేతిలో చిక్కెను. వారతని సొమ్ము దోచుకొని కొన ప్రాణములతో విడిచి పారిపోయిరి. ఆ మార్గమున ఒక యాజకుడు, ఒక లేవీయుడు వెళ్లుచు అతని చూచినను అతనికి సహాయమేమియు చేయలేదు. వీరిద్దరు దేవుని "బిడ్డలే" అయినను అవుసరములో యున్న వానికి సహాయం యేమీ చేయలేదు. అయితే సమరయుడొకడు అతని చూచి గాయపరచబడినవానిని అతని గాడిద మీద నుంచుకొని ఒక పూటకూళ్ల యింటికి కొనిపోయెను. ఆ యజమానికి అతని అప్పగించి అతనికయ్యెన ఖర్చంతయు తాను భరింతునని చెప్పెను. నిజానికి ఆ సమరయుడే అతని పొరుగువాడయ్యాడు.

**11) సువాసయైన యిచ్చువారున్నారు :** ఫిలిప్పీ 4:17-18లో అపొ.పౌలు ఇట్లు వ్రాసాడు : "నేను యీవిని అపేక్షించి యీలాగు చెప్పుట లేదుగాని మీ లెక్కకు విస్తారఫలము రావలెనని అపేక్షించి చెప్పుచున్నాను. నాకు సమస్తమును సమృద్ధిగా కలిగియున్నది. మీరు పంపిన వస్తువులు ఎపఫ్రొదితు వలన పుచ్చుకొని యేమియు తక్కువ లేకయున్నాను. అవి మనోహరమైన సువాసనయు దేవునికి ప్రీతికరములైన యాగమునై యున్నది".

**12 అందరికంటే గొప్పగా యిచ్చినవాడు దేవుడు :** చెప్పనశక్యమైన ఆయన బహుమతి యేసుక్రీస్తు (యోహాను 3:16). దేవుడు తన ఏకైక కుమారుడైన యేసుక్రీస్తును మానవావతారిగా ఈ లోకమునకు పంపి మన పాప పరిహారార్థమై ఆయనను సిలువపై బలి యిచ్చెను. ఆయన సిలువ మరణము, సమాధి, పునరుత్థానము వలన మనకు నిత్యజీవము వాగ్ధానము చేయబడినది.

నీవు ఏ రీతిగా ఇచ్చుచున్నావు? ఎవ్విధమైన యిచ్చువాడవు, నీవు బహుమతిని ఎవరి నుండి కాంక్షించుచున్నావు? మానవుని నుండియా లేక దేవుని నుండియా? దేవునికిచ్చువారముగ మనముందాము!

– మార్త రష్మోర్

# నాలుక సమస్యలను తెచ్చునా?
## (The Tongue Causes Troubles?)

*- Garry Colley*



"ఆలాగుననే నాలుక కూడ చిన్న అవయవమైనను బహుగా అదిరిపడును. ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగులబెట్టును?" అని పరిశుద్ధాత్మవేశ లేఖకుడగు యాకోబు చెప్పాడు (యాకోబు 3:5). చిన్న అగ్గిపుల్ల పెద్ద అడవిని తగలబెట్టును. అమెరికాలో కేలిఫోర్నియా అడవులలో రగిలిన కార్చిచ్చు చిన్న అగ్గిపుల్ల వలన సంభవించెను! గనుక నాలుక చిన్న అవయవమే అయినను దేశముల మధ్య యుద్ధమును రగిలించును, కుటుంబాలను విడదీయును, సంఘములో సంక్షోభములు కలుగజేయును.

నాలుక జారిపడే ప్రదేశములో యున్నది గాని దానిని దంతములు, పళ్ళు కాపలాకాయునని ఒకరు చెప్పారు, నాలుకను సరిగ ఉపయోగించకపోతే పాపపు అపరాధములో పడగలము. "నీ హృదయములో నుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటి కంటె ముఖ్యముగా నీ హృదయము భద్రముగా కాపాడుకొనుము" (సామె 4:23). ఒకడు ఎట్లు తలంచునో, అట్లే ప్రవర్తించును. ఏలయనగా "హృదయము నిండియున్న

దానిని బట్టి నోరు మాటలాడును" (మత్తయి 12:34).

నాలుకను మంచికి గాని, చెడుకు గాని వినియోగింపవచ్చును. క్రీస్తు నామమును దానితో ఒప్పుకొనవచ్చును లేదా దూషించవచ్చును. ఒకనికొకడు సహాయపడవచ్చును లేదా హాని చేసుకోవచ్చును. దేవుని నారాధించుటకు గాని, దేవదూషణకు గాని నాలుకను వినియోగింపవచ్చును (కొలస్స 3:8). ఒకని నొకడు మోసగించుటకు నాలుక వినియోగపడును (రోమా 3:13). ఒండొరులను గూర్చి మనం నాలుకతో గుసగుసలాడవచ్చును వారి జీవితమును నాశనం చేయవచ్చును. మరియు జారిన మాటలను వెనుకను తీసికికొనలేము (రోమా 1:29). మంచి మిత్రులను విమర్శిస్తూ, వారిని గూర్చి కొండెము లాడుట వలన ఒకని నొకడు కరుచు కొనునట్లు నాలుకను ఉపయోగించ వచ్చును, "అయితే మీరు ఒకని నొకడు కరచుకొని భక్షించిన యెడల మీరు ఒకని వలన ఒకడు బొత్తిగా నశించిపోదురేమో చూచుకొనుడి" యని అపొ.పౌలు హెచ్చరించాడు (గలతీ 5:15).

క్రైస్తవులు ఎన్నడు అబద్ధమాడరాదు గాని నాలుక అబద్ధము చెప్పగలదు! ఒకనితో నొకడు అబద్ధమాడకుడి యని క్రైస్తవులు హెచ్చరింపబడ్డారు (కొలస్స 3:9; ప్రకటన 21:8). నాలుక పలుకు వ్యర్థమైన మాటల వలన ఒకడు తీర్పు దినమున విమర్శకు లోనగును (మత్తయి 12:36). మనము స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియములో యుండినను, మీ నోట బూతులను విసర్జించుడియని హెచ్చరిక చేయబడ్డాము (కొలస్స 3:8). కృతజ్ఞతా వచనమే మీరుచ్చరింపవలెను గాని మీరు బూతులైనను పోకిరి మాటలైనను, సరసోక్తులనైనను ఉచ్చరింప కూడదు, ఇవి మీకు తగవు" అని పౌలు క్రైస్తవులను హెచ్చరించాడు (ఎఫెసీ 5:4).

సహోదరులను ప్రోత్సహించుటకు, మన పరలోక తండ్రిని ఆరాధనలో ఘనపరచుటకు, మన బిడ్డలను ప్రభువు యొక్క బోధలోను, శిక్షలోను పెంచుటకు మన నాలుకను వినియోగిస్తే అది ఎంత ఆశీర్వాదకరమో! (ఎఫెసీ 6:4). ప్రభువు ఆజ్ఞాపించిన రీతిగా సర్వలోకమునకు సువార్త ప్రకటించుటకు మన నాలుకను వినియోగింపవచ్చును (మార్కు 15:15, 16). నశించినవారికి ప్రేమ గల రక్షకుని గూర్చి మనం చెప్పగలము, ఆయన సంఘమును గూర్చి, ఆయన రక్షణ మార్గమును గూర్చి యితరులకు చెప్పుటకు మన నాలుకను వినియోగించాలి. మరల విశ్వాసము, మారు మనస్సు, ఒప్పుకోలు, బాప్తిస్మమును గూర్చి చెప్పుటకు మన నాలుకను వినియోగించాలి. మన నాలుకను సద్వినియోగము చేయుటకు జాగ్రత్త పడుదుము.

– గేరీ కోలి

యెహోవాకు హేయమైనవి

# అహంకార దృష్టి

## (A Proud Look)

***- James Willcutt***

"యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు. ఏడును ఆయనకు అసహ్యములు. అవేవనగా అహంకారదృష్టియు, కల్లలాడు నాలుకయు, నిరపరాధులను చంపు చేతులును, దుర్యోచనలు యోచించు హృదయమును, కీడు చేయుటకు త్వరపడు పాదములును, లేని వాటిని పలుకు అబద్ధ సాక్షియు, అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును".

అహంకార దృష్టి గల వానిని దేవుడు అసహ్యించుకొంటారు. "నేను నీ కంటె శ్రేష్టుడను, నీ కంటె తెలివిగలవాడను, నీ కంటే గొప్పవాడను" అనే తత్వము అహంకారము. "నాశనమునకు ముందు గర్వము నడుచును. పడిపోవుటకు ముందు అహంకారము నడచును" అని దేవుడు హెచ్చరించారు (సామె 16:18).

ఒకని నడవడిని బట్టి అతడు అహంకారియో లేక అణకువగలవాడో చెప్పవచ్చును. అహంకార దృష్టి గలవాడు తనకుగా తన్ను బట్టి, తన ఆస్థిపాస్థులను బట్టి, తను సాధించిన దానిని బట్టి సంతృప్తి జెందియుండును, మరియు తన్ను గూర్చి గొప్పగా అంచనా వేసికొనును. ప్రార్ధన చేయుటకు దేవాలయమునకు వెళ్లిన పరిసయ్యుని, సుంకరిని ఒకసారి జ్ఞాపకము చేసికొనుము. "పరిసయ్యుడు నిలబడి – దేవా నేను చోరులును అన్యాయస్థులును వ్యభిచారులైన యితర మనుష్యులవలె నైనను, ఈ సుంకరివలె నైనను ఉండ నందుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించు చున్నాను. వారమునకు రెండు మారులు ఉపవాసము చేయుచు, నా సంపాదన అంతటిలో పదియవ వంతు చెల్లించు చున్నానని" ప్రార్ధించుచుండెను. "అయితే సుంకరి దూరమున నిలుచుండి, ఆకాశము వైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ము కొట్టుకొనుచు – దేవా పాపినైన నన్ను కరుణించుమని పలికెను''. అతని కంటె ఇతడు నీతిమంతుడుగా తీర్చబడి తన యింటికి వెళ్లెనని యేసు చెప్పారు. తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడు ననియు, తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడుననియు ఆయన చెప్పెను (లూకా 18:10–14).

రెండు సమస్యలున్నాయి : ఒక్క తలాంతు గవాడు తాను పది తలాంతులు గలవానిననియు, పది తలాంతులు గల వాడు తాను ఒక్క తలాంతు గలవాని

ననియు తలంతురు. మనము స్వస్థబుద్ధి గలవారమైయుండాలని దేవుని వాక్యము బోధించుచున్నది (తీతు 2:15).

తన్ను తాను ఎంచుకొనదానికంటే హెచ్చుగా గాని తక్కువగా గాని మనం ఆలోచించుకొనకూడదు (రోమా 12:3). వీటిలో విపరీత ధోరణి వలన సమస్యలు ధ్భవించును.

మానవుని అహంను రెచ్చగొట్టు వలన అతడు పాపములో పడెను (ఆది.కా. 3: 4-6). మన అహంకారమును అణగ ద్రొక్కుట వలన మాత్రమే రక్షణ సాధ్యమ గును. "నీ దాసుడు ఆలకించుచున్నాడు, ప్రభువా సెలవిమ్ము" అని మనం వినయ ముతో చెప్పగలిగియుండాలి (1 సమూ 3:10). నయమాను తన అహంకార మును అణచివేసుకొంటేనే గాని తన కుష్టురోగము నుండి శుద్ధుడు కాలేక పోయాడు (2రాజులు 5:13-14). అట్లే మనము కూడాను, ప్రభువా నీ చిత్తము సిద్ధించును గాకయని చెప్పగలిగి యుండాలి.

మనం యేసు యొక్క దాసులమై ఆయన మాదిరిననుకరించాలి. అహంకార దృష్టి గలవానిని దేవుడు అసహ్యించుకొంటారనునది విదితమే. జీవపుడంబము వలన అనేకులు నాశనమునకు గురి యయ్యారు (1యోహాను 2:16; ఆది.కా. 3:6). అహంకారము దుష్టత్వము. అది లోపలి నుండి ఉద్భవించును, అపవిత్రపరచును (మార్కు 7:21-23). గర్వము వలన ఎదోమీయులు నాశనమయ్యారు (ఓబద్యా 1:1-4). అది ఐగుప్తు అధిపతి యగు ఫరోను నాశనం చేసేసింది (నిర్గమ 14:13). అహంకార దృష్టి వలన ప్రభువు మార్గము యెడల అంధులగుతారు. గర్వాంధకారము వలన నెబుకద్నెజరు నాశనమయ్యాడు (దానియేలు 3:15; 4:28-30). గర్వము వెూనము చేయును, నాశనము గావించును. అందరినీ ప్రేమించు దేవుడు, అందరూ రక్షింపబడాలని కోరు దేవుడు ఇంత మంది గర్వముచే నాశనమగుట చూచి బహు దుఃఖించును. ఈ పాపమునకు మనము బలికాకుందుము గాక.

మనం దీన మనస్సు కలిగి యుండా లని దేవుడు కోరుచున్నారు (రోమా 12:3; యాకోబు 4:6-10). పేతురు వినయము గలవాడయ్యాడు (అపొ.కా. 10:25-26). పౌలు బర్నబాలు వినయ మును ప్రదర్శించారు (అపొ.కా. 14: 11-15). ప్రకటన గ్రంథములో దేవుని దూత వినయము కలిగియున్నాడు (ప్రకటన 19:10-10; 22:8-9). దేవుని అద్వితీయ కుమారుడగు యేసు వినయ విధేయలకు పరిపూర్ణ మాదిరియై యున్నారు (హెబ్రీ 5:8-10). మనందరము ఆయనవలె యుండుటకు దేవుడు సహాయము చేయును గాక!

– జేమ్స్ విల్‌కట్

# లేని వాటిని పలుకు అబద్ధ సాక్షి

## (A Flase witness that Uttereth Lies)

*- Tom Moore*

దేవుడు లోకమునెంతో ప్రేమించి, ఆయన యందు విశ్వాసముంచు వారికి నిత్యజీవమునను గ్రహించుటకు తన ఏకైక కుమారుని అనుగ్రహించెననుటలో సందేహమేమియు లేదు (యోహాను 3:16). అయినను ఆయన అసహ్యించు కొను కొన్ని సంగతులున్నాయి. ఆయన అసహ్యించుకొను సంగతులు నిజానికి హేయములు. సామెతలు 6:19 ప్రకారము సర్వశక్తుడైన దేవుడు "లేని వాటిని పలుకు అబద్ధ సాక్షిని" అసహ్యించుకొంటారు.

లేని వాటిని పలుకు అబద్ధ సాక్షులను దేవుడెల్లప్పుడు అసహ్యించుకొంటారు. అది ఒక నిత్య సూత్రము. "నీ పొరుగు వాని మీద అబద్ధ సాక్ష్యము పలుక కూడదు" అని ఆయన పది యాజ్ఞలలో చేర్చారు (నిర్గమ 20:16). క్రొత్త నిబంధనలో కూడ అది ఖండించబడినది. "మీరు అబద్ధమాడుట మాని తన పొరుగు వానితో సత్యమే మాటలాడవలెను" (ఎఫెసీ 4:25). ఈ పాపము మానవుని అపవిత్రపరచును : "దురాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యా గమనములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములు, దేవదూషణలు హృదయములో నుండియే వచ్చును, ఇవే మనుష్యుని అపవిత్రపరచును" (మత్తయి 15:19-20).

అబద్ధ సాక్ష్యము పలుకువారు దుష్ట సాంగత్యము కలిగియుందురు. "ప్రధాన యాజకులును, మహాసభ వారందరును యేసును చంపింపవలెనని ఆయన మీద అబద్ధ సాక్ష్యము వెదకిరి గాని యేమియు వారికి దొరకలేదు, అనేకులు ఆయన మీద అబద్ధ సాక్ష్యము పలికినను వారి సాక్ష్యము ఒకదానికొకటి సరిపడలేదు. అప్పుడు కొందరు లేచి చేతిపనియైన ఈ దేవాలయమును పడగొట్టి మూడు దినములలో చేతిపనికాని మరియొక దేవాలయమును నేను కట్టుదునని వీడు చెప్పుచుండగా వింటిమని ఆయన మీద అబద్ధ సాక్ష్యము చెప్పిరి గాని అలాగైనను వీరి సాక్ష్యము సరిపడలేదు" (మార్కు 14: 55-59). వీరందరు ప్రభువును సిలువ వేసిన వారి గుంపులో యున్నవారే.

లేని వాటిని పలుకు అబద్ధ సాక్షికి కల్లలాడు నాలుకకు తేడా యున్నది (సామె 6:17). అబద్ధ సాక్షి తనను, వేరొకనిని కూడ గాయపరచుకొంటాడు. లేని వాటిని పలుకు అబద్ధ సాక్షి సాధారణంగా అబద్ధములనే ఊపిరి పీల్చుకొంటాడు. సామెతల గ్రంధములోనే వేరొక చోట

"నమ్మకమైన సాక్షి అబద్ధమాడదు, కూట సాక్షికి అబద్ధములు ప్రియములు" అనియు, "నిజము పలుకు సాక్షి మనుష్యులను రక్షించును, అబద్ధము లాడువాడు వట్టి మోసగాడు" అనియు చెప్పబడియున్నది (సామె 14:5; 14:25). మరల "కూట సాక్షి శిక్షనొందక పోదు, అబద్ధములాడువాడు తప్పించు కొనడు"; "కూట సాక్షి శిక్షనొందకపోదు; అబద్ధములాడువాడు నశించును" అని సామె 19:5,9 లో వ్రాయబడియున్నది.

ఈ రోజుల్లో అబద్ధ సాక్షులు ఎక్కువై పోయారు, అది విచారకరం. కోర్టుల లోను, రాజకీయాల్లోను, సమాజములోను ఈ అబద్ధ సాక్షులు విస్తరించిపోయారు. ఇంకా విచారం యేమంటే సంఘము లోను అబద్ధములాడు వారనేకులున్నారు. "లేని వాటిని పలుకు అబద్ధ సాక్షియు, అన్నదమ్ములలో జగడము పుట్టించు వారును" కవలలు. సహోదరులను గూర్చి అబద్ధములాడుట, సహోదరులను విడగొట్టుట ఎంతో నీచమైన పని. సమాధానపరచువారు ధన్యులు అని యేసు పలికారు (మత్తయి 5:9). జగడములు పుట్టించువారిని దేవుడు అసహ్యించుకొంటారు.

ఈ లోకస్థులను అపవాది వాడుకొం టాడు గనుక వారు అబద్ధము లాడతారు. "దేవుని స్వరూపియై యున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను" (2కొరింథీ 4:4). అయినను ఒక సహోదరుడు వేరొక సహోదరుని మీద అబద్ధ సాక్ష్యములాడుట బహు హేయమైనది. ఈ మధ్య అబద్ధ బోధకులు మరీ ఎక్కువైపోయారు.

విశ్వాసులకు ఒక్కమారే అప్పగింప బడిన బోధ కొరకు మనము ప్రతి నిత్యము పోరాడుచుండవలెను (యూదా :3). "అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకము లోనికి బయలు వెళ్ళి యున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షిం చుడి" యని మనము హెచ్చరించబడి యున్నాము (1యోహాను 4:1). "సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను, ఆటంకములను కలుగజేయువారిని కనిపెట్టుకొనియుండుడని" పౌలు క్రైస్తవులను హెచ్చరించాడు (రోమా 16:17).

ఒక్కోసారి అసూయను బట్టి కొందరు తమ బోధకుల మీదనే అబద్ధ సాక్ష్యము చెబుతారు. అయితే ఒకడు ఏ తప్పిదములో నైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు తాను శోధింపబడుదునేమో యని తన విషయమై చూచుకొనుచు సాత్వికమైన మనస్సుతో అట్టి వానిని మంచిదారికి తీసుకొనిరావలెను" (గలతీ 6:1).

తెలిసో తెలియకో అబద్ధ సాక్ష్యములు పలుకు వానిని దేవుడు అసహ్యించు కొంటాడు. – టామ్ మూర్

# నిరపరాధులను చంపు చేతులు

# (Hands that Shed Innocent Blood)

***Sam Willcut***



"దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" (ఆది.కా. 2:7). వెలుగు కలుగును గాక యని ఆయన ఎట్లు పలికారో అట్లే జీవము కలుగును గాక యని ఆయన అన్నట్లున్నది!

అయినను ఈ సంఘటన జరిగిన త్వరలోనే మరణము ప్రవేశించినట్లు మనము చూడగలము (ఆది.కా. 2:16-17). ఆదాము హవ్వలు దేవుని ఆజ్ఞను ఉల్లం ఘించినప్పుడు మరణము మొదటిగా సంభవించుట మనము గమనించగలము (ఆది.కా. 3:22-24).

అయితే జీవముతో మరణ యుద్ధము ఇట్లు ప్రారంభించబడగా, భూమి మీద పాపము వలన మరింకొకటి అనగా నిరపరాధ రక్తము చిందింపబడుట

ప్రవేశించెను. మొదటి కుటుంబములోనే నరహత్య ప్రవేశించెను. కయీను తన తమ్ముడైన హేబెలును హత్య చేసెను (ఆది.కా. 4:8). నిజముగా నిరపరాధులను చంపు చేతులను దేవుడు అసహ్యించుకొనును (సామె 6:16-17).

### నిరపరాధులను చంపు చేతులను దేవుడు అసహ్యించుకొనును

మానవ చరిత్ర యంతటిలోను నరహత్యను దేవుడు ఖండించారు. పితరుల యుగములో దేవుడు నరహత్యను ఖండించారు (ఆది.కా. 4:11;9:6). మోషే యుగములో దేవుడు నరహత్యను ఖండించారు (నిర్గమ 20:13). నేడు క్రొత్త నిబంధన యుగములో కూడ నరహత్యను దేవుడు ఖండించారు (రోమా 13:9). నరహత్యను శరీర కార్యములతో అపో. పౌలు చేర్చాడు (గలతీ 5:21). "మీలో ఎవడు నరహంతకుడుగా గాని, దొంగగా గాని, దుర్మార్గుడుగా గాని బాధ అనుభవింప తగదు" అని అపో. పేతురు చెప్పాడు (1పేతురు 4:15). నిజానికి బైబిలులో ఆఖరి పుస్తకము నరహత్యను ఘోరముగా చిత్రీకరించుచున్నది (ప్రక 21:8).

నేటి ప్రపంచ చరిత్ర అంతయు నరహత్యతో నిండియున్నది. అమెరికా దేశములోనే ప్రతి 22 నిమిషములకు ఒక హత్య జరుగుచున్నది. నేటి లోకము అంతా ఘోర దుష్టత్వముతో నిండి యున్నది.

### ఆత్మహత్యను, సునాయాసన (Euthanasia) హత్యలను దేవుడు అసహ్యించుకొనును

వృద్ధాప్యము వలనను, అంగవైకల్యము వలనను, దీర్ఘకాల వ్యాధుల వలనను తమ్మును తాము సునాయాసముగా చంపుకొనుటను (Euthanasia) దేవుడు అసహ్యించుకొనును. ఇట్టి వారు యితరులకు ఆటంకముగా యున్నారని తలచి మత్తుమందుగాని, మరొకటిగాని వారికెక్కించి సునాయాసముగా చంపుటను దేవుడు అసహ్యించుకొనును. మనము దేవుని వలె నటించరాదు. "జీవరాసుల ప్రాణమును, మనుష్యులందరి ఆత్మలును ఆయన వశమున నున్నవి" (యోబు 12:10).

దేవుడు తాను సృజించిన వారి ప్రాణమును కొనసాగించును. ప్రతి మనుష్యుని జీవము ఆయన వశమున నున్నవి. యితరుల ప్రాణమును గూర్చి నిర్ణయించే హక్కు మనకు లేదు. మనం ఎప్పుడు మరణించాలో నిర్ణయించే హక్కు దేవునికి మాత్రమే కలదు. ఎవరు బ్రతకాలో, ఎవరు మరణించాలో నిశ్చయించే హక్కు ఏ మానవునికి లేదు. అది దేవునికి మాత్రమే చెందును.

### భ్రూణహత్యను (abortion) దేవుడు అసహ్యించుకొనును

పిండదశలో యున్న శిశువును గూర్చి వర్ణించుచు దావీదు పరోక్షముగా భ్రూణ

హత్యను (abortion) ఖండించాడు (కీర్తన 139:13-17). తల్లి గర్భములో యున్న పిండము మాట్లాడుచున్నాడు. తానొక వ్యక్తిగా మాట్లాడుచున్నాడు. విచారం యేమంటే అమెరికా దేశములోనే నూటికి 26 మంది శిశువులను ఈ రీతిగా గర్భములో యుండగానే హత్య చేయుచున్నారు.

అబార్షన్ నరహత్యే ఏలయనగా గర్భములో యున్న శిశువు మానవుడే లేక మానవురాలే. గర్భములో యున్న పిండము జీవము గల వ్యక్తియే. యిర్మియా తన తల్లి గర్భములో పిండముగా యున్నపుడే దేవుడతనితో ఇట్లు పలికారు : "గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భములో నుండి బయటపడక మునుపే నేను నిన్ను ప్రతిష్టించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని'' (యిర్మియా 1:4-5). (లూకా 1:41 కూడ చూడుము.

అబార్షన్ నరహత్యతో సమానము ఏలయనగా బైబిలులోని లోతైన సూత్రమును, బంగారు సూత్రమును అది ఉల్లంఘించుచున్నది (మత్తయి 7:12). అబార్షన్ జరిగించే డాక్టర్లు ప్రతి దినము ఘోరముగా శిశుహత్యలు జరిగించుచున్నారు.

అబార్షన్ నరహత్యయే ఏలయనగా అది కేవలము స్వార్థపరమైనది. నూటికి 93 శాతం జరిగే అబార్షన్లన్నియు కుటుంబ నియంత్రణ కొరకును, అక్రమ సంబంధమును బట్టియు జరుగుచున్నవి.

## ముగింపు

మానవుని ప్రాణము ప్రశస్తమైనదని మనము గుర్తించాలని దేవుడు కోరుచున్నారు. నిరపరాధ రక్తమును చిందించి చేసిన పాపమును గూర్చి మారుమనస్సు పొందిన యెడల దేవుడు క్షమించును, గాని వారి పాప వర్యవసానము ననుభవింపవలసి వచ్చును. బైబిలు లేఖకులలో ముగ్గురు నరుని రక్తము చిందించిన అపరాధులని నీకు తెలియునా? మోషే ఒక ఐగుప్తీయుని చంపాడు, దావీదు ఊరియాను చంపించాడు, సౌలు ఒకానొకప్పుడు అనేక క్రైస్తవులను చంపించాడు. దేవుడు వీరి అపరాధములను క్షమించి తన పనిలో గొప్పగా వాడుకొన్నారు.

గనుక యిది వరకు ఎక్కడున్నావో గాని ఇప్పుడు నీ పాదములు ఎక్కడ వున్నవి? మనందరము పాపము చేసిన వారమే (రోమా 3:23). అయితే దేవుడు మనలను క్షమించి మంచివారిగా తయారు చేయును. అదియే శుభవార్త. నీవు యేసు నందు విశ్వాసముంచి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిన యెడల ఆయన నిన్ను రక్షించి తన పనిలో వాడుకొనును. ఇది గొప్ప ధన్యత!

– సేమ్ విల్‌కట్

యెహోవాకు అసహ్యములైనవి

# దుర్యోచనలు యోచించు హృదయము

# (A Heart that Deviseth Wicked Imaginations)

*- Johny Scags*

హృదయమనగా యేమిటి? మానవుని యొక్క నైతిక మానసిక చర్యలను కౌగలించుకొను స్థావరము అది. దానిలో మన మనస్సు, చిత్తము, నైతిక వర్తనము ఇమిడియున్నది. అది మన వివేక విశిష్టమైన భావోద్రేకములను ప్రభావితము చేయు స్థావరము. "నీ హృదయములో నుండి జీవధారలు బయలుదేరును కాబట్టి అన్నిటి కంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము" అని జ్ఞానియైన సొలొమోను చెప్పాడు (సామెతలు 4:23). మనమేమై యున్నామో యేమి కాగలమో అవి హృదయములో నుండే బయలువెళ్లును. గనుక దుష్టత్వము నుండి మనము దానిని భద్రముగా కాపాడుకొనవలెను.

**దేవునికి అసహ్యములైన ఏడు సంగతులను ఆయన ప్రకటించారు.**

అందులో దుర్యోచనలు యోచించు హృదయమున్నది (సామె 6:18). దురాలోచనలు యోచించుట అనగా వాటిని కల్పించుట, కలుగజేయుట, వాటిని దాచిపెట్టుట. దుర్యోచనలు యోచించుటలో పైకి కనబడకుండా రహస్య ఆలోచనలు చేయుట అందులో యున్నది. హృదయములో కలలు గను రహస్య తలంపులు సాధారణముగా చెడ్డవి. దురాలోచనలు ఒకడు చేయునది మంచి అయినా, చెడు అయినా వాటిని అతడు తన హృదయములో ఆలోచించు కొనును.

మానవుల తలంపులను గూర్చి ఆలోచించునప్పుడు మనము నోవహు కాలము నాటి మనుష్యులను గూర్చి తలంచవచ్చును. వారిని గూర్చి మోషే ఇట్లు వ్రాసాడు : "నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను" (ఆది.కా. 6:5,6).

**మానవుని హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు చెడ్డది**

ఈ దుష్టత్వము వలన నాటి ప్రపంచమును దేవుడు జల ప్రళయము

ద్వారా నాశనము చేసారు. దుష్ట తలంపులతో నిండియున్న వారు దేవుని తత్వమును అందు విషయమై గ్రహించుకొనగలరు. మనుష్యుని యొక్క ప్రతి తలంపును, ఊహను దేవుడు ఎరిగియున్నారు.

రాజైన దావీదు తన కుమారుడైన సొలొమోనుకు ఇట్లు చెప్పాడు: "సొలొమోనా, నా కుమారుడా నీ తండ్రి యొక్క దేవుడైన యెహోవా అందరి హృదయములను పరిశోధించువాడును, ఆలోచనలన్నిటిని, సంకల్పములన్నిటిని ఎరిగినవాడునై యున్నాడు. నీవు ఆయనను తెలిసికొని హృదయపూర్వకముగాను, మనఃపూర్వకముగాను ఆయనను వెదకిన యెడల ఆయన నీకు ప్రత్యక్షమగును. నీవు ఆయనను విసర్జించిన యెడల ఆయన నిన్ను నిత్యముగా త్రోసివేయును" (1దినవృ 28:9).

**ప్రతి దుష్ట హృదయము వెనుక సాతానుడున్నాడు, గాని వాడు మానవుని వాడుకొనును.**

దుష్ట హృదయము గల వ్యక్తి ఇతరులను ఎట్లు మోసగింతునా యని ఆలోచించుకొనుచు యుండును. వాని మొదటి ప్లాను వికటిస్తే, అతని కోరిక నెరవేరుటకు మరొక ప్లాను వేసికొనును. దుష్ట సంకల్పముల కొరకు అతని హృదయము ఎల్లవేళలా పనిచేయుచు యుండును. "వాడు మంచము మీదనే పాపయోచనను యోచించును. వాడు కాని నడతలను నడుచువాడు, చెడుతనము వానికి అసహ్యము కాదు" అని దావీదు వ్రాసాడు (కీర్తన 36:4). ప్రవక్తయైన మీకా ఇట్లు చెప్పుచున్నాడు. "మంచముల మీద పరుండి మోసపు క్రియలు యోచించుచు దుష్కార్యములు చేయువారికి శ్రమ, ఆలాగు చేయుట వారి స్వాధీనములో యున్నది. గనుక వారు ప్రొద్దు పొడవగానే చేయుదురు" (మీకా 2:1).

దుష్టులైన వారనేకులు ఈ లోకములో యున్నారు. కీడు కలిగించడానికి వారు తీరిక లేకుండా యోచిస్తూనే ఉంటారు. ప్రపంచ నాశనము కొరకు యేమి చేతుమాయని తలంచుచు వారు నిద్ర పోకుండా ఆలోచిస్తూనే ఉంటారు. దేవునిని ఆయన నుండి కలుగు మంచి నంతటిని వారు అసహ్యించుకొంటారు. వారనుకొనినంత కీడును జరిగించడానికి, కృత నిశ్చయము కలిగియుంటారు. భ్రూణ హత్యలు, ఎబార్షన్లు, స్వలింగ సంపర్కము మొదలగునవి జరిగించుచు కుటుంబ వ్యవస్థను నాశనము చేతురు. ఇట్టి పనులు జరిగించువారు, వాటిని ప్రోత్సహించువారు "దేవుడు" అను పదమును అసహ్యించుకొంటారు. మనము అట్టి పనులలో జోక్యము కలిగించుకొనకుండునట్లు మన హృదయములను భద్రముగా కాపాడుకొనవలెను.

**దుష్ట హృదయులైనవారు లోకములో ఎట్లున్నారో అట్లే క్రీస్తు శరీరమైన సంఘములో కూడ దుష్ట హృదయులున్నారు.**

అట్టివారు కొందరు నాయకత్వ స్థానములలో యుండి, క్రీస్తు యొక్క సంఘము మతశాఖలతో మిళితమై యుండాలని కోరుదురు. వారు బైబిలు యొక్క అధికారమును గౌరవింపరు. డినామినేషన్లతో కలసియుండుటకు వారు సంతోషిస్తారు. దేవుని వాక్యములో బయలుపరచబడిన నిజైక్యతను వారు ఆస్వాదించరు. వారి దుష్టత్వమును తేనె పూసిన మధురపలుకలతో కప్పిపుచ్చు దురు. అట్టి వారిని గూర్చి అపో.పౌలు ఇట్లు హెచ్చరించాడు : "వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘ శాంతముతో ఉపదేశించుచు ఖండించుచు గద్దించుము బుద్ధి చెప్పుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తన స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని సత్యమునకు చెవినియ్యక కల్పనాకథల వైపు తిరుగు కాలము వచ్చును" (2తిమోతి 4:2-4).

**అబద్ధములు చెప్పి మనలను మోసపుచ్చువారనేకులు మన మధ్యనే యున్నారు.**

అట్టివారితో కలిసియుండకుండ మన హృదయమును జాగ్రత్తగా చూచుకొన వలెను. ప్రవక్తయైన యిర్మియా చెప్పిన మాటలను మనము అంగీకరించి నడుచు కోవాలి : "ఆలకించుడి, మీరందరు నా మాట వినకుండ కఠినమైన మీ దుష్ట కాఠిన్యము చొప్పున నడుచుకొను చున్నారు; మీరు మీ పితరుల కంటె విస్తారమైన చెడుతనము చేసియున్నారు" (యిర్మియా 16:2).

హృదయము నుండియే మేలు గాని, కీడు గాని బయలు వెళ్లును. హృదయము లోనికి దేనిని పంపుదుమో దానిని బట్టియే దాని నుండి బయలు వెళ్ళునది యుండును. దావీదును ఇందు విషయమై మనము అనుకరించాలి. అతడిట్లు చెప్పాడు : "నా పూర్ణ హృదయముతో నిన్ను వెదకియున్నాను. నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము. నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను" (కీర్తన 119:10,11).


– జానీ స్కేగ్స్



# కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములు

## (Feet that be swift in Running to Mischief)

*- Tommy Hicks*



నవ నాగరిక ప్రపంచము అంతయు నరకమునకు పోవుటకు వడివడిగా పరుగులెత్తుచున్నది యని ఒక బోధకుడు వర్ణించాడు. వారి పాదములు కీడు చేయుటకు త్వరితగతిని పరుగులెత్తు చున్నవి యని సొలొమోను వివరించాడు. వారి గమ్యము నరకము (సామె 6:18).

కీడు చేయుటకు పరుగులెత్తే ఈ పాదముల వలన ప్రపంచమంతా గొప్ప రద్దీ యేర్పడినది. దుష్టత్వమే, దుష్క్రియయే వారి ముఖ్య ఉద్దేశ్యము. ఈ లోకంలో సంభవింపని దుష్క్రియ యేమైనా ఉన్నదా అంటే అట్టి దానిని కనుగొనడం అసంభవం. స్వలింగ సంపర్కము (Homo Sexuality), ఏకలింగ వివాహము (Same Sex Marrige) మొదలగునవి ఇప్పుడు కొన్ని దేశాల్లో చట్టబద్ధమైనవి మరియు అవి ఆయా దేశాల్లో ఇప్పుడు సహజం! గనుక మిగతా జనాభా కూడ వాటిని అంగీకరించాలని వారు కోరుదురు. (లేవీకాండము 20:13; 1కొరింధి 6:9,10; 1తిమో 1:10 చదువుము). పైన జెప్పబడిన దుష్క్రియలను అంగీకరించని వారిని ఈ విషయాల్లో బలవంతము చేయుట జరుగుచున్నవి.

మొదట్లో కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములు నెమ్మదిగా అడుగులు వేయుదురు. ఆ పాదములు రాటుదేరిన అక్రమకారులకు చెందినవి.

సంవత్సరముల తరబడివారు, తమ అక్రమములకు ఆకర్షణ, రొమాన్స్ అను రంగు పూసియున్నారు. వారు వివాహేతర సంబంధములు, వ్యభిచారము మొదలగునవి సహజసిద్ధమైన కోరికలని చెబుతుయున్నారు (హెబ్రీ 13:3; గలతీ 5:9-21). అయితే "కీడు మేలనియు, మేలు కీడనియు చెప్పుకొని చీకటి వెలుగనియు, వెలుగు చీకటనియు ఎంచుకొనువారికి శ్రమ" యని దేవుని వాక్యము చెప్పుచున్నది (యెషయా 5:20).

మిగతా హేయకరమైన దుష్క్రియలను చేయుటకు అనేకుల పాదములు పరుగిడుచున్నవి. ఈ లోకమంతయు నేరములతో నిండియున్నది. దొంగతనములు, దోపిడీలు, అల్లరులు, విధ్వంసములు మొదలైనవి మన దిన పత్రికలు, టెలివిజన్లు నిండా యున్నవి (నిర్గమ 20:15;2 పేతురు 2:13; రోమా 3:16ను చూడుము). ఏదైనా దుష్టత్వమున్నదంటే ఈ లోకము దానిని గూర్చి అత్యాశ కలిగియున్నది. మరియు అది చెప్పలేనంత త్వరితముగా వ్యాపించుచున్నది (కీర్తన 14:31; 1తిమోతి 1: 8-10 చూడుము). ఈ దుష్క్రియుల పట్టిక అంతులేనిదైనట్లున్నది. గాని వాటిలో ఏదీ క్రొత్తది కాదు.

"మునుపు ఉండినదే ఇక ఉండబోవునది; మునుపు జరిగినదే ఇక జరుగబోవునది; సూర్యుని క్రింద నూతనమైనది ఏదియులేదు" అని సొలొమోను చెప్పాడు (ప్రసంగి 1:9). యిది యదార్థము గనుక మనుష్యుడు గతం నుండి పాఠములు నేర్చుకొనవచ్చును. తత్ఫలితముగా దుష్ట తలంపులు, దుష్కార్యములు చేయకుండా నిరోధించుకోగలడు. గాని అట్లు అతడు చేయడు.

"గతాన్ని గుర్తుంచుకొననివారు దానిని పునరుద్ధరించుటకు శపించబడినవారు" అని జార్జి సంతాయన యను నాస్తికుడు పలికాడు. సొలొమోను పరిశుద్ధాత్మావేశము వలన పలికితే సంతాయన అనుభవాన్ని బట్టి చెప్పాడు. అయినను మానవుడు నేర్చుకొనుటకు తిరస్కరించుచున్నాడు. అతడు గతాన్ని స్మరించగలిగితే తానెక్కడ వున్నాడో, అక్కడికి ఎలా చేరుకొన్నారో, ఎక్కడికి పోవుచున్నాడో గ్రహించుకోగలడు.

నోవహు దినములు ఎంత భయంకరముగా యుండెనో తెలిసికొనినను, నేటి లోకము ఎంత దిగజారిపోయిందో గమనించుటకు ఎట్టి ప్రయత్నము చేయబడుటలేదు. "నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయముల యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచెను" (ఆది.కా. 6:5). నేడు కూడ దేవునికి ఈ లోకము అట్లే కనబడును. ఆ వచనములోను, "కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములకును" యున్న పోలికను గమనించుము.

నాటి తరము వారు నేటి తరము వారు ఎందు నిమిత్తము పాడు చేయబడ్డారు? రోమా 1:19-32 వచనములలో దీనికి జవాబు మనకు దొరుకును. "వారు దేవుని నెరిగియు ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లింప లేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకారమాయెను" (రోమా 1:21,22). "మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి" (28వ). తత్ఫలితముగా చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను. అనేకులు ప్రతి ఆదివారము ఆరాధనకు వెళ్ళరు. అప్పుడప్పుడు బైబిలును చదువుదురు. వారికేమి జరిగినది?

అబద్ధమునకు జనకుడును, మోసగాడునైన సాతాను మానవులను దేవుడు ద్వేషించుట అసంభవము అనే అసత్యమును ప్రచారము చేయుచున్నాడు. ఆయన ప్రేమయైయున్నాడు. ఆయన ప్రేమ నుండి మనలను ఏది ఎడబాపదు అని అపవాది వారిని నమ్మించుచున్నాడు (1యోహాను 4:8; రోమా 8:37-39). తదుపరి ఆయన కృప వలన మానవుడు చేసినదంతయు ఆయన ఉపేక్షించునని చెప్పుచున్నాడు (ఎఫెసీ 2:8-10).

దేవుని ప్రేమను ఏ మానవుడు పూర్తిగా గ్రహించుకొనలేడు, నిజమే, అయినను ఆయన ప్రేమకు కూడ పరిమితులున్నాయని మనం గ్రహించాలి (1యోహాను 2:15-17). దేవుడు అసహ్యించుకొను కొన్ని సంగతులున్నవి (ద్వితీ 9:28; 12:31; 16:22; మలాకీ 2:16; జెకర్యా 8:17; యెషయా 61:8 మొదలగునవి). అంతే కాదు దేవుని ప్రేమించుచు ఆయన చిత్తము జరిగించ ప్రయత్నించువారు కూడా అసహ్యించు కొనవలసిన సంగతులున్నవి. "నీ ఉప దేశము వలన నాకు వివేకము కలిగెను. తప్పు మార్గములన్నియు నాకు అసహ్యములాయెను" (కీర్తన 119:104). అందువలననే దావీదు దేవునికిష్టుడాయెను (అపొ.కా. 13:22). "దేవుని ప్రేమించు వారలారా, చెడుతనమును అసహ్యించుకొనుడి" యను మాటను దావీదు అనుసరించాడు (కీర్తన 97:10). దేనిని ప్రేమించాలో దేనిని ద్వేషించాలో ఆమోసు మనకు వివరముగా తెలియజేసాడు : "కీడును ద్వేషించి మేలును ప్రేమించుడి" (ఆమోసు 5:15). సామెతలు 6:16-19లో దేవునికి అసహ్యమైన ఏడు సంగతులను గూర్చి వ్రాసాడు. వాటిలో కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములు ఒకటి. నేడు మానవులు దేవుడు ప్రేమించువాటిని ప్రేమించి, దేవుడు ద్వేషించువాటిని ద్వేషించిన యెడల ఆయన మనలను గూర్చి సంతోషించును. ఈ లోకము నివాస యోగ్యమైనదగును మరియు అనేక ఆత్మలు సంఘముతో చేర్చబడుదురు.

– టామీ హిక్స్

# అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడు

## (He who soweth Discard among Brethren)

***- Kori Wilson***

ఈ మధ్య నేను టీచర్స్ ట్రెయినింగ్ వర్క్ షాప్ ఒకటి హాజరయ్యాను. దానిలో క్లాస్‌రూమ్ మేనేజ్‌మెంట్‌ను గూర్చి శిక్షణ యిచ్చారు. ప్రతి విద్యార్థిలోను నిర్మాణాత్మక భావములు కల్పించునట్లు వారికి శిక్షణ ఇయ్యాలని అందులో తెలియజేసారు. ప్రతి విద్యార్థి మనస్సులో ప్రోత్సాహకరమైన భావములు కల్పించాలనునది ఒక ప్రాముఖ్యాంశము. తద్వారా వారు మంచి వ్యక్తులుగ విజయవంతమైన జీవితాన్ని జీవిస్తారు.

ఈ వ్యాసము యొక్క టైటిల్‌పై నేను కేంద్రీకరించినప్పుడు పై శిక్షణ కార్యక్రమములో నేను నేర్చుకొన్న దానికిని, సామెతలు 6:9లో చెప్పబడిన దానికిని సంబంధమున్నట్లు గమనించాను. యితరుల మనస్సులో కావాలని ఏదో ఒకటి నాటుట, అయితే ఈ నాటేది ఏమిటో అను విషయంలో గొప్ప వ్యత్యాసమున్నది.

సామెతలు 6:19లో యెహోవాకు అసహ్యములైన వాటిలోని ఆఖరి రెండు సంగతులు చెప్పబడియున్నవి. అందులో "అన్నదమ్ములలో జగడములు పుట్టించు వానిని'' గూర్చి ఆఖరిగ చెప్పబడి యున్నది. ఈ మాటలను జాగ్రత్తగా పరిశీలించితే చాలా విచారకరమైన సంగతిని గూర్చి తెలిసికొంటాము. "బుద్ధి పూర్వకముగా సహోదరులలో భేదాభిప్రాయములు, కలహములు, తగాదాలు కల్పించుటకు ప్రచారము చేయు వానిని గూర్చి చెప్పబడియున్నది. ఈ మాటలు వ్రాయక కొన్ని వచనములకు ముందు సొలొమోను పనికిమాలిన వానిని గూర్చి దుష్టుడైన వానిని గూర్చి 6:12-15లో చెప్పియున్నాడు. ఇట్టివాడు దేవునికి అసహ్యుడంటే ఆశ్చర్యమేమైనా యున్నదా?

యిది చాల విచారకరము. గాని లోకంలో ఈ విధమైన ప్రవర్తన గల వారిని కనుగొనుట ఆశ్చర్యము కాదు. అయితే క్రీస్తు సంఘములో కూడ యిట్టి వారున్నారు గనుక అది మరింత ఆందోళనకరము. మొదటి శతాబ్దము నుండి యిట్టివారు సంఘములో యున్నారు. సహోదరులలో భేదములను, జగడములను పుట్టించువారి యొక్క పేర్లను అపొ.పౌలు, యోహాను కూడ తమ పత్రికలలో చెప్పియున్నారు. పౌలు తిమోతికి హెచ్చరిక చేస్తు క్రైస్తవులందరు

సత్యమును గ్రహించాలని, తెలిసికోవాలని, సత్యమునకు భిన్నమైన వాటిని మనస్కరింపరాదని చెప్పాడు. "విను వారిని చెరుపుటకే గాని మరి దేనికిని పనికిరాని మాటలను గూర్చి వాదము పెట్టుకొనవద్దని" హెచ్చరించాడు. "అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవై యుండుము. అట్టి మాటలాడువారు మరియెక్కువగా భక్తిహీనులగుదురు. కొరుకు పుండు ప్రాకినట్టు వారి మాటలు ప్రాకును. వారిలో హుమెనైయును, ఫిలేతులు ఉన్నారు" (2తిమో 2:14-19).

తరువాత భక్తుడైన యోహాను గాయునకు వ్రాసిన పత్రికలో దియొత్రెఫే అను వానిని గూర్చి ప్రత్యేకముగా చెప్పాడు. "వాడు మమ్మును గూర్చి చెడ్డ మాటలు వదరుచు" సంఘములో కలతలు రేపుచున్నాడని తెలయజేసాడు. అతడు సంఘములో ప్రాముఖ్యతను కోరుచుండెను (3యోహాను 1:9-10). దేవుని ప్రజల మధ్యనే చిచ్చుపెట్టడానికి ప్రయత్నించువాడని దేవుని గ్రంథములో చెప్పబడితే అది ఎంత ఘోరము!

క్రైస్తవులుగా మనం ఒకరినొకరు ప్రోత్సాహించుకొనుటకు ప్రయత్నించాలి. ఒకరినొకరు హెచ్చరించుకోవాలి. ఒకరికొకరు క్షేమాభివృద్ధి కలుగజేసికోవాలి. అందరము కలిసి పరలోకానికి వెళ్లాలి. క్రైస్తవ సోదర సోదరీలను నిరుత్సాహ పరచుటకుగాని, కించపరచడానికి గాని చూడకూడదు. "మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంట కోయును, ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మ నుండి నిత్యజీవమను పంట కోయును. మనము మేలు చేయుట యందు విసుగక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగిన కాలమందు పంట కోతుము. కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరిన వారి యెడలను మేలు చేయుదము" (గలతీ 6:7-10).

సహోదరుల మధ్య జగడములు పుట్టించువారు అందరి యెడల ఏ విధమైన మేలు చేయుట లేదు. సరిగదా అట్టి వారు తమ స్వార్ధ స్వభావమును, దేవుని వాక్యము యెడల నిర్లక్ష్య భావమును తెలుపుచున్నారు. "ఏలయనగా మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచ కార్యమును ఉండును. అయితే పై నుండి వచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధాన కరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది. కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది. పక్షపాతమైనను వేషధారణ యైనను లేనిదియునై యున్నది. నీతి ఫలము

సమాధానము చేయువారికి సమాధాన మందు విత్తబడును" (యాకోబు 3:16-18). "ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలుగు చున్నది; ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును, దేవుడు ప్రేమ స్వరూపి. ప్రేమ లేని వాడు దేవుని ఎరుగడు" (1యోహాను 4:7-8).

దేవుని కుటుంబములో సహోదరు లుగా యుండుట, క్రీస్తు సంఘములో సభ్యులుగా యుండుట ఒక గొప్ప దీవెన. మనం దేవుని వలన పెంచబడి, సంరక్షింపబడుచున్నాము గనుక "సహోదరులు ఐక్యత కలిగి యుండుట ఎంత మేలు! ఎంత మనోహరము!" (కీర్తనలు 133:1).

– కోరి విల్సన్



# SIX THINGS NOT FOUND AT THE JUDGEMENT

The Bible speaks often of the moment of reckoning, when the righteous and wicked dead (John 5:28-29) and all living (Matthew 25: 31-33) will stand before the King of kings to give account for the conduct of the body (2 Corinthians 5:lO).

As we attempt to paint a mental picture of the Judgment Day, some things should not be envisioned because they will not be there. There will not be any

- Unbelievers (Philippians 2:10; Revelation 1:5-7).
- Material possessions (2 Peter 3:10).
- Mistrials (Acts 17:31).
- Secrets (Romans 2:16).
- Baptisms (Matthew 25:31-46).
- Invitation songs (Matthew 25:10).

There will be a righteous Judge who will give a fair trial to every individual.

All will give an account. An eternal sentence will be handed down based upon one's life and acceptance or rejection of Christ's sacrifice.

# తీర్పునాడు నీవేమి చెబుతావు?
## (What will you say at the Judgement?)

*- Satya Vakku*



భక్తి భావములు గల ప్రతివాడు తీర్పును గూర్చి ఎరిగియున్నవాడే, దేవునితో మానవుడు సమావేశమయ్యే ఈ సంఘటనను గూర్చి బైబిలు విశదముగా బోధించుచున్నది. యేసు ఈ లోకంలో యున్నప్పుడు రాబోవు తీర్పును గూర్చి బోధించారు.

"మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసియుండును. నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పు పొందుదువు. నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు పొందుదువు" (మత్తయి 12:36,37).

"తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు గాని తండ్రిని ఘనపర్చునట్లుగా అందరు కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు" (యోహాను 5:22).

"నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువా డొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48). అపొస్తులుడైన పౌలు కూడ తీర్పును గూర్చి ఇట్లు

చెప్పాడు.

"ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి, చూడనట్లుగా ఉండెను. ఇప్పుడైతే అంతటను అందరును మారు మనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు" (అపొ. కా. 17:30,31).

"ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింధీ 5:10). "దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు యెదుటను.. నేను అనబెట్టి చెప్పుదేమనగా" (2తిమో 4:1,2). "మనుష్యులొక్క సారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27).

అపొస్తలులైన పేతురు యోహానులు కూడ తీర్పును గూర్చి ఇట్లు హెచ్చరించిరి.

"భక్తులను శోధనలో నుండి తప్పించుటకును.. శిక్షలో ఉంచబడిన వారిని తీర్పు దినము వరకు కావలిలో ఉంచుటకును ప్రభువు సమర్థుడు" (2 పేతురు 2:9).

తీర్పు దినము యొక్క దృశ్యాన్ని భక్తుడైన యోహాను ఇట్లు వర్ణించాడు :

"మరియు ధవళమైన మహా సింహాసనమును దాని యందు ఆసీనుడై యున్న యొకనిని చూచితిని; భూమ్యాకాశములు ఆయన సముఖము నుండి పారిపోయెను; వాటికి నిలువ చోటు కనబడకపోయెను. మరియు గొప్ప వారేమి కొద్ది వారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము యెదుట నిలువబడి యుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను. ఆ గ్రంథముల యందు వ్రాయబడి యున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి" (ప్రకటన 20:11-13).

– సత్యవాక్కు

# ఎవడును అతిశయింపకుండునట్లు

## (That No One Should Boast)

*- Cecil May*

క్రియల ద్వారా రక్షణకును, కృప ద్వారా రక్షణకును గొప్ప వ్యత్యాసమున్నది. "నేనేమి చేసానో చూడు! అను దానికిని "దేవుడు నాకేమి చేసాడో చూడు" అను దానికిని మధ్య యున్న తేడా అది.

మనము విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నాము. మన విశ్వాసము యొక్క యదార్థతను తెలియజేయు క్రియలున్నవి (యాకోబు 2: 21–24). గాని మన క్రియలు పాపమును తీసివేయలేవు, క్రియల ద్వారా రక్షణను సంపాదించుకోలేము. అట్లయితే మనం మన క్రియలను గూర్చియే అతిశయ పడుదుము.

"మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు, ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలు లేదు" అని అపో.పౌలు చెప్పాడు (ఎఫెసీ 2:8–9). "అబ్రాహాము క్రియల మూలముగా నీతిమంతుడని తీర్చబడిన యెడల అతనికి అతిశయ కారణము కలుగును గాని అది దేవుని యెదుట కలుగదు" (రోమా 4:2).

నేను దేనియందును అతిశయపడను, యీవులు కాదు, శక్తి కాదు, జ్ఞానము కాదు గాని క్రీస్తు నందే అతిశయ పడుదును. ఆయన మరణ పునరుత్థానముల యందు అతిశయ పడుదును. ఒకటి మాత్రమే నేనెరుగుదును. ఆయన గాయములు నా విమోచన క్రయ ధనమును పూర్తిగా చెల్లించెను. "అయితే మన ప్రభువైన యేసు క్రీస్తు సిలువ యందు తప్ప మరి దేని యందును అతిశయించుట నాకు దూరమవును గాక; దాని వలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడియున్నాము" (గలతీ 6:14).

- సీసెల్ మే



# ఎస్తేరు
## (Esther)

*- Frank Chesser*



**మొదటిగా, తన బాల్యదశలోనే తల్లిదండ్రులను ఆమె కోల్పోయినది**

ఒక బాలిక తన జీవితంలో తల్లిదండ్రులను కోల్పోవుట గొప్ప దుర్ఘటన. తన బంధువైన మొర్దెకై యొుక్క ప్రేమకు ఆమె కృతజ్ఞత కలిగియుండినను, తల్లిదండ్రులతో పెంచ బడుట కంటే మించిన సంతోషం మరొకటి లేదు.

**రెండవది, ఆమె దేవతార్చన చేయు వాతావరణములో పెరగవలసి వచ్చినది.**

తన పూర్వీకులు విగ్రహారాధన చేయుట వలన దేవుడు యూదా దేశము మీదికి బబులోను ద్వారా తన తీర్పును రప్పించెను. వారిని తదుపరి పర్షియా దేశము ఓడించెను. హామాను చేసిన దుష్ట తలంపులను గూర్చి రాజైన అహష్వేరోషు యొక్క స్పందనను బట్టి

ప్రతి యుగంలోను అసాధారణమైన వ్యక్తులుంటారు. ఎస్తేరు ఒక అసాధారణ మైన వ్యక్తి. పర్షియా దేశపు రాణి కాక ముందు తన జీవితంలో ఆమె కనీసం నాలుగు ప్రతికూల సంగతుల నెదుర్కొన వలసి వచ్చినది.

ఆ రాజ్యము యొక్క దేవతార్చన తత్వాన్ని మనం గ్రహించవచ్చును. హామాను యూదులను హతమార్చుటకు సంకల్పించగా రాజు అతనితో, "నీ దృష్టికి ఏది అనుకూలమవో అది ఆ జనులకు చేయునట్లుగా వారును నీకు అప్పగింపబడియున్నారని" చెప్పెను (ఎస్తేరు 3:11). వెంటనే "యౌవనుల నేమి, వృద్ధులనేమి, శిశువులనేమి, స్త్రీల నేమి యూదులనందరిని ఒక్కదినమందే బొత్తిగా నిర్మూలము చేయుటకు రాజ్య సంస్థానములన్నిటికీ తాకీదులు పంపబడెను" (ఎస్తేరు 3:13). "అంతట రాజును హామానును విందుకు కూర్చుండిరి" (ఎస్తేరు 3:15).

## మూడవదిగా, ఆమె జీవితం సాధారణంగా నడువలేదు

యూదులలోని ప్రతి స్త్రీ యొక్క ముఖ్య గమ్యము - వివాహము, కుటుంబము మరియు తన స్వంత గృహము. ఎస్తేరు వీటిని గూర్చి తప్పక కలలు కనియుయుండును. గాని ఆమె రాజు యొక్క కోటలోని అంతఃపురమునకు చేర్చబడెను. దేవతార్చన చేయు కోటలలో రాజుకు ఇష్టములేని స్త్రీలు ఏకాంత జీవితం జీవిస్తారు.

అది వారికి అసాధారణం కాదు. రాణియైన తరువాత కూడ తాను "నేటికి ముప్పది దినముల నుండి రాజు నొద్దకు ప్రవేశించుటకు పిలువబడలేదని" మొర్దెకైతో చెప్పెను (ఎస్తేరు 4:1).

## నాల్గవదిగా, తన కన్యత్వమును విగ్రహారాధన చేయు రాజుకు అప్పగించుటకు ఆమె బలవంతము చేయబడెను

ఎస్తేరు లాంటి యువతులకు కన్యత్వమే గొప్ప ప్రశస్తమైన సంపద. తన యిష్ట ప్రకారము వివాహమాడిన పురుషుని కొరకు ఆమె దానిని భద్రముగా కాపాడుకొనును. గాని ఆమె తన యింటి నుండి కొనిపోబడి అహష్వేరోషుకు తానొక వస్తువు వలె సమర్పించబడెను. ఆమె అతనిని ఎన్నడు చూడలేదు, ప్రేమించలేదు. అతని గూర్చి ఏ విధమైన భావములు ఆమెకు లేవు.

గాని ఎస్తేరు అనాటి ప్రపంచములో గొప్ప శక్తివంతమైన దేశపు రాణి ఆయెను. అనేక శోధనల నెదుర్కొనెను. అహష్వేరోషు తన రాజ్యములో సగము మట్టుకు ఆమెకు యిచ్చుటకు సంసిద్ధుడాయెను (ఎస్తేరు 5:3). హామాను మరణించిన తరువాత అతని సంపద అంతయు ఆమెకు ఇయ్యబడెను (ఎస్తేరు 8:1). ఈ రీతిగ ఎస్తేరు అనుదినం గొప్ప నాశనకరమైన శక్తులతో జీవించవలసి వచ్చెను. రాజకీయ శక్తి, విస్తారమైన సంపద, గొప్ప లౌకిక ప్రఖ్యాతి. వీటి వలన నాశనమొందిన వారు కోకొల్లలు. అయితే వీటికి భిన్నముగా ఎస్తేరు యొక్క ప్రవర్తనను గమనించుము.

### మొదటిగా, ఆమె సాధువైనట్టియు, విధేయత కలిగినట్టియు స్వభావమును ప్రదర్శించెను

షూషను అంతఃపురములో సౌందర్య వంతులైన యువతులు చేర్చబడిరి, ఆ కన్యకలలో దేని యందు రాజు యిష్ట పడునో ఆమె ఆ దేశపు రాణియగును. వారిలో చాల మంది నంవన్నుల గృహముల నుండి వచ్చియుందురు. స్వార్ధపరులు, గర్విష్టులు కావచ్చును. అంతఃపురములో నుండి రాజు ఇంటి లోనికి వెళ్లవలసిన సమయమందు ఒక్కొక్క స్త్రీ యేమేమి కోరునో అది ఆమెకియ్యబడెను (ఎస్తేరు 2:13). అయితే ఎస్తేరు రాజునొద్దకు వెళ్లవలసిన వంతు వచ్చినప్పుడు స్త్రీలను కాయు రాజు యొక్క షండుడైన హేగే నిర్ణయించిన అలంకారము గాక ఆమె మరి ఏమియు కోరలేదు (2:15).

### రెండవదిగా, ఆమె వ్యక్తిత్వము అపురూపమైనది

"ఎస్తేరును చూచిన వారందరికి ఆమె యందు దయ పుట్టెను" (2:15). దైవానుగ్రహమా? అవును.

### మూడవదిగా, ఆమె గౌరవప్రదమైన విధేయతను కనుబరచెను

రాణిగా ఆమెకు కిరీటము ధరింప బడినను "ఎస్తేరు మొర్దెకై యొక్క పోషణ మందున్న కాలమున చేసినట్టుగానే ఇప్పుడును అతని మాటకు లోబడు చుండెను" (2:20). ఆమె పర్షియా దేశపు మహారాణి! ఆమె శక్తివంతమైనది, సంపద గలది, ప్రఖ్యాతి గాంచినది. ఆమె మొర్దెకైను మరచిపోవుట చాలా సులభం, అతనిని చిన్న చూపు చూడవచ్చును. గాని ఎస్తేరు అట్లు చేయలేదు.

### నాల్గవదిగా, తన ప్రజల నిమిత్తము ఆమె తన ప్రాణమును సహితము కోల్పోవుటకు సంసిద్ధురాలాయెను

"నేను రాజునొద్దకు ప్రవేశించుదును; నేను నశించిన నశించెదను" అని ఆమె చెప్పెను. ఏలయనగా రాజునొద్దకు పిలువబడకుండా ప్రవేశించుట చట్ట విరుద్ధము" (4:16). ఆమె తన శక్తిని, స్థానమును, సంపదను, ప్రఖ్యాతిని చివరకు తన ప్రాణమును సయితము త్యాగము చేయుటకు సిద్ధపడెను.

ఒక వ్యక్తి జీవిత విషాదముల నుండి, దేవతార్చన నుండి లేచి గొప్ప విపత్తుల నెదుర్కొని, ఈ లోకమునకు ఆశీర్వాద కారకురాలు కాగలదనుటకు ఎస్తేరు సజీవ సాక్షి!

– ఫ్రేంక్ చెస్సర్

# యెఫ్తా యొక్క కుమార్తె

## (Jephtha's Daughter)

***- Erick Lyons***



న్యాయాధిపతులు 11:29–40లో వ్రాయబడిన యెఫ్తాను గూర్చియు అతని కుమార్తెను గూర్చియు బైబిలు విద్యార్థులందరు ఎరిగియే యుందురు. యెఫ్తా ఇశ్రాయేలీయుల యొక్క న్యాయాధిపతి కాగా "యెహోవా ఆత్మ యెఫ్తా మీదికి రాగా అతడు గిలాదులోను, మనష్షేలోను సంచరించి గిలాదు మిస్పే నుండి అమ్మోనీయుల యొద్దకు సాగెను" (న్యాయా 11:29).

"అప్పుడు యెఫ్తా యెహోవాకు మ్రొక్కు కొనెను, ఎట్లనగా నీవు నా చేతికి అమ్మోనీయులను నిశ్చయముగా అప్పగించిన యెడల, నేను అమ్మోనీయుల నుండి క్షేమముగా తిరిగి వచ్చునప్పుడు నన్ను ఎదుర్కొనుటకు నా యింటి ద్వారము నుండి బయలుదేరివచ్చునదేదో అది యెహోవాకు ప్రతిష్ఠితమగును; మరియు దహన బలిగా దానిని నర్పించె దననెను" (న్యాయా 11:30,31). యెఫ్తా అమ్మోనీయులను ఇశ్రాయేలీయుల యెదుట నిలువకుండ అణచివేసెను. అయితే అతడు తన యింటికి తిరిగి వచ్చినప్పుడు అతని కుమార్తె అతని

ఎదుర్కొనెను (న్యాయా 11:32-34). అనగా అతని మాట ప్రకారము అమె యెహోవాకు ప్రతిష్ఠితమాయెను, మరియు దహనబలిగా అతడామెను అర్పించబద్ధుడాయెను. "అతడు తాను మ్రొక్కుకొనిన మ్రొక్కుబడి చొప్పున ఆమెకు చేసెను" అని న్యాయా 11:39లో వ్రాయబడియున్నది.

యెఫ్తా తన కుమార్తెను అక్షరార్ధముగా దహనబలిగా అర్పించెనా? అది సాధ్యమా? (న్యాయా 11:29-40). అవును అది సాధ్యమే. (విచారం యేమంటే చరిత్రలో అనేక మంది పిల్లలు శక్తివంతమైన నాయకుల వలన బలి అర్పించబడ్డారు. వారిలో యూదాను పాలించిన దుష్ట రాజులు కూడ లేకపోలేదు (2 దినవృ 28:1-3; 33:6-9). అయితే యెఫ్తా నిజముగా తన కుమార్తెను బలిగా యిచ్చి యుంటే అతడొక ఘోరపాపము చేసిన వాడగును. ఏలయనగా మానవులను దహనబలిగా అర్పించుటను దేవుడు ఖండించారు (ద్వితీయ 12:31;18:10). ఇంకా యేమంటే యెఫ్తా తన కుమార్తెను దహనబలిగా దేవునికి అర్పించియుంటే తన చర్యలకు దేవుని అనుమతి లేకుండా చేసియుండెను (ఈ విషయంలో దేవుని మౌనము ఆయన అంగీకారము కాదు).

యెఫ్తా యొక్క సమస్యకు శ్రేష్టమైన జవాబు యేమంటే కొన్ని సార్లు "ఆ బలి" అలంకార రీతిగా అర్పించబడుచుండెను. ఆధునికంగా మనం మన సమయాన్ని, ధనాన్ని, నిద్రను, శక్తిని సత్క్రియల కొరకు త్యాగం (బలి యిచ్చుచున్నట్లు) చేయుచున్నట్లు చెబుతూ యుంటాము. యిట్టి అలంకార రూపకమైన బలియాగము పూర్వము ఇశ్రాయేలులో కూడ యుండెనని గమనించుము. ముందు నుండే, ఇశ్రాయేలీయులు ఐగుప్తులో పదియవ తెగులు (జ్యేష్ఠ సంతానము మరణము) తరువాత, ఇశ్రాయేలు ప్రజలు దేవునికి జంతువులను మనుష్యులను కూడ అర్పించారు. "ఇశ్రాయేలీయులలో మనుష్యుల యొక్కయు పశువుల యొక్కయు ప్రథమ సంతతి అనగా ప్రతి తొలిచూలు పిల్లను నాకు ప్రతిష్ఠించుము, అది నాదని" యెహోవా దేవుడు చెప్పెను (నిర్గమ 13:27). ఒక విధముగా "మగదైన ప్రతి తొలిచూలు పిల్ల" యెహోవాకు బలిగా అర్పించబడెను" (నిర్గమ 13:15).

అయితే మగదైన తొలిచూలు దేవునికి ప్రత్యేకముగా ఎట్లు అర్పించబడిరి? వారందరు అక్షరార్ధముగా దేవునికి దహనబలిగా అర్పించబడిరా? పవిత్ర జంతువుల తొలి మగ సంతానము దహనబలిగా అర్పించబడేది గాని గాడిద లాంటి అపవిత్రమైన జంతువుల తొలిపిల్లను వెల యిచ్చి విడిపించి దానికి ప్రతిగా గొర్రెపిల్లను ప్రతిష్ఠింపవలెను (నిర్గమ 13:13; సంఖ్యా 18:15). అనగా ఆ గాడిద బలియై మరణించకుండా దాని స్థానముననే వేరొకటి అర్పించవలెను.

ఇశ్రాయేలీయులలో తొలిచూలు మగపిల్లను బలిగా అర్పించుటకు బదులు (నిర్గమ 13:2; 12-16; 22:29-30), దేవుడు లేవీయులను తన సేవార్థమై ప్రత్యేక పరచెను. "లేవీయులు యెహోవా సేవ చేయువారవుటకు" ప్రతిష్ఠార్పణముగా వారు ప్రతిష్ఠింపబడిరి (సంఖ్యా 8:11).

దేవుడిట్లు చెప్పారు : "ఇశ్రాయేలీయులలో నుండి లేవీయులను నా వశము చేసికొనియున్నాను. ప్రతి తొలిచూలియు నాది గనుక లేవీయులు నా వారై యుందురు. ఐగుప్తు దేశములో ప్రతి తొలిచూలును నేను సంహరించిననాడు మనుష్యుల తొలిచూలుల నేమి పశువుల తొలిచూలులనేమి ఇశ్రాయేలీయులలో అన్నింటిని నా కొరకు ప్రతిష్ఠించు కొంటిని, వారు నా వారైయుందురు. నేనే యెహోవాను" యని ఆయన చెప్పెను (సంఖ్యా 3:12,13).

పవిత్ర జంతువులు దేవునికెట్లు అర్పించబడెను? దహనబలిగా, అక్షరార్ధముగా ప్రజలలో తొలచూలు మగవారు దేవునికెట్లు అర్పించబడిరి? అక్షరార్ధముగా బహనబలిగా గాక, త్యాగపూరితమైన సేవ చేయుట ద్వారా అర్పించబడిరి (రోమా 12:1).

లేవీయులు దేవుని సేవార్థమై ప్రతిష్ఠింపబడుట ఒక విధమైన అర్పణయని లేవీకాండము 8వ అధ్యాయము తెలియజేయుచున్నది. దేవుడు మోషేకు ఈలాగు సెలవిచ్చెను : "నీవు యెహోవా సన్నిధికి లేవీయులను తోడుకొని వచ్చిన తరువాత ఇశ్రాయేలీయులు తమ చేతులను ఆ లేవీయుల మీద ఉంచవలెను.

లేవీయులు యెహోవా సేవ చేయువారవుటకు అహరోనును ఇశ్రాయేలీయులును ప్రతిష్ఠార్పణముగా వారిని యెహోవా సన్నిధిని ప్రతిష్ఠింపవలెను. లేవీయులు ఆ కోడెల తల మీద తమ చేతులుంచిన తరువాత నీవు లేవీయుల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు యెహోవాకు వాటిలో ఒక దానిని పాప పరిహార్థ బలి గాను, రెండవదానిని దహనబలిగాను అర్పించి అహరోను ఎదుటను అతని కుమారుల యెదుటను లేవీయులను నిలబెట్టి యెహోవాకు ప్రతిష్ఠార్పణముగా వారిని అర్పింపవలెను. అట్లు నీవు ఇశ్రాయేలీయులలో నుండి లేవీయులను వేరుపరచవలెను.

లేవీయులు నా వారై యుందురు. తరువాత నీవు వారిని పవిత్ర పరచి ప్రతిష్ఠార్పణముగా వారిని ప్రతిష్ఠించునప్పుడు లేవీయులు ప్రత్యక్ష గుడారములో సేవ చేయుటకై లోపలికి వెళ్ళవచ్చును. ఇశ్రాయేలీయులలో వారు నా వశము చేయబడినవారు, తొలిచూలియైన ప్రతివానికి అనగా ఇశ్రాయేలీయులలో ప్రథమ సంతాన మంతటికిని ప్రతిగా నేను వారిని తీసికొనియున్నాను. ఏలయనగా మనుష్యులలోను, పశువుల

లోను, ఇశ్రాయేలీయులలో తొలిచూలి యైన ప్రతివానికి మారుగా వారిని నా కొరకు ప్రతిష్ఠించుకొంటిని. ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతి వానికి ప్రతిగా మారుగా లేవీయులను తీసికొని యున్నాను" (సంఖ్యా 8:10–18).

### సాదృశ్యముగా అర్పించబడెను

లేవీయులు సాదృశ్యముగా దేవుని యెదుట అర్పించబడినట్లు యెఫ్తా కూడ తన కుమార్తెను సాదృశ్యముగా దేవునికి అర్పించియుండ వచ్చుననునది దృఢము. ఆమె ప్రత్యక్ష గుడారము దగ్గర దహన బలిగా అర్పించబడియుండవచ్చును. ఎట్లునగా ఆమె ప్రత్యక్ష గుడారము యొక్క ద్వారము యొద్ద సేవచేసే సేవకురాండ్ర లలో ఒకతెగా అర్పించబడెను (నిర్గమ 38:8; 1 సమూ 2:22). కొన్ని శతాబ్దముల తరువాత అన్నా వలె యెఫ్తా యొక్క కుమార్తె కూడ "దేవాలయము విడువక ఉపవాస ప్రార్థనలతో రేయింబవళ్లు" బహుశ ఆమె సేవ చేయుచుండెను (లూకా 2:36–38).

యిట్టి సాదృశ్య రూపక అర్పణ వాస్తవము. ఏలయనగా యెఫ్తా యొక్క కుమార్తె గాని ఆమె చెలికత్తెలు గాని ఆమె మరణమును గూర్చి యెన్నడును ప్రలాపించలేదు. వారు ఆమె మరణమును గూర్చి కాదు గాని తన కన్యత్వమును గూర్చి ప్రలాపించెను (న్యాయాధి 11:38). నిజానికి ఆమె కన్యత్వమును గూర్చి మూడు మారులు ప్రస్తావించ బడెను (11:37–39). యెఫ్తా తాను మ్రొక్కుకొనిన మ్రొక్కుబడి చొప్పున ఆమెకు చేసినను దానికి ముందే ఆమె కన్యత్వమును గూర్చి ప్రలాపించినట్లు ఆఖరిగ ప్రస్తావించబడెను. మరియు ఆమె పురుషుని ఎరుగనేలేదు.

యెఫ్తా నిజంగా ఆమెను చంపి దహన బలిగా అర్పించియుంటే ఆమె కన్యత్వమును గూర్చి పదే పదే ప్రలాపించుట అర్థరహితము. సరిగదా యెఫ్తా యొక్క కుమార్తె దేవుని ఆలయ ద్వారము దగ్గర పనిచేయుచుయుండుటకు అర్పించబడిన యెడల, తన శేషజీవితమంతయు ఏకాకిగా, బిడ్డలు లేనిదానిగా దేవుని సేవ చేయుట కర్పించబడెననుటలో అర్థమున్నది. గనుక తాను, తన చెలికత్తెలు కూడ ఆమె యొక్క కన్యత్వమును గూర్చి ప్రలాపించుట యోగ్యమే.

బైబిలు సంగతులను, బైబిలునే జవాబిచ్చుటకు మనస్సు సహకరించిన యెడల యెఫ్తా కుమార్తె యొక్క సాదృశ్య రూపక అర్పణను మనము సరిగా గ్రహించుకోగలము!

– ఎరిక్ లాయెన్స్



# ఇస్కరి యోతు యూదా

## (Judas, Iscariot)

*- Owen D.Olbricht*

ఇస్కరి యోతు మనకు మంచి మాదిరి కాకపోయినను అతని జీవితము నుండి మనము కొన్ని మంచి పాఠము లను నేర్చుకొనగలము.

### మంచి ఆరంభము

అతడు హెబ్రీయుడు, ఇశ్రాయేలీయు డుగా జన్మించాడు. వారు దేవుని ప్రత్యేక ప్రజలు. అతని తండ్రి పేరు సీమోను. యూదులలో సాధారణముగా కనబడు మంచి పేరే అది (యోహాను 6:71; 13:1,26). అతడు కిరియోతు వాస్తవ్య డగుట వలన ఇస్కరి యోతు అనే పదము బహుశ కలిగెను (యెహోషువ 15:25; యిర్మియా 48:41). అది దక్షిణ యూదా ప్రాంతములోనిది. 'ఇష్', 'కెరియోతు' అను రెండు పదముల నుండి ఇస్కరియోతు వచ్చినది. ఇస్కరియోతు అనగా కెరియోతు నుండి వచ్చినవాడని యర్థము.

యేసు యొక్క పరిచర్య ప్రారంభము లోనే ఇస్కరియోతు యూదా ఆయన శిష్యులలో ఒకడాయెను. యేసు యొక్క శిష్యుడుగా అతడు బహుశా బాప్తిస్మము పొందియుండెను. సరిగదా యేసు యొక్క శిష్యుడుగా ఇతరులకనేకులను బాప్తిస్మ మిచ్చి యుండెను (యోహాను 4:1). రాత్రంతయు ప్రార్ధనలో గడిపిన తరువాత యేసు తన అపొస్తలులను పిలిచెను. వారిలో యూదా ఇస్కరియోతు కూడ యుండెను (మత్తయి 6:13).

### యేసు యొక్క పరిచర్యలో

ఈ అపొస్తలులు ఆయనతో కూడ యుండునట్లును, సువార్త ప్రకటించుటకు నేర్చుకొనునట్లును యేసు వారిని పిలిచెను (మార్కు 3:14). దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుటకును ఆయన వారిని పిలిచెను (మత్తయి 10:7). యేసు యిచ్చిన ఆజ్ఞ చొప్పున ఈ అపొస్తలులు వెళ్లి వారు చేసినదంతయు తిరిగివచ్చి ఆయనకు తెలియజేసిరి (మార్కు 6:30; లూకా 9:10). అతడు యేసు చెప్పిన ఉపమానము లన్నిటిని బహుశ వినియుండెను (మత్తయి 13:10-43). ఆయన అయిదువేల మందికి, నాలుగు వేల మందికి అద్భుతముగా ఆహారము పెట్టుట అతడు చూచాడు (మత్తయి 14: 13-12; 15:32-38). మరియు ఆయన నీళ్ల మీద నడుచుట చూచాడు (మత్త 14:22-23). యేసే క్రీస్తని పేతురు ఒప్పుకొనినప్పుడు బహుశా

అతడు అక్కడే యున్నాడు (మత్తయి 16:16–18). ప్రార్థన చేయుట ఎట్లో యేసు తన శిష్యులకు నేర్పినప్పుడు ఇస్కరియోతు అక్కడేయున్నాడు (లూకా 11:1–4). లాజరును సమాధిలో నుండి లేపినప్పుడు అతడు అక్కడే యున్నాడు (యోహాను 11:7–27).

అతడు దొంగయైనను డబ్బు సంచి అతని యొద్దనే ఉంచబడేది (యోహాను 12:6; 13:29). శిష్యుల యొక్క అర్థికావుసరములు తీర్చుటలో చొరవ చూపించినందుకు బహుశా వారి డబ్బు సంచి యూదా యొద్దనే ఉంచబడేది. యేసు అతని పాదములు కడిగారు (యోహాను 13:5), గాని పస్కాను భుజించిన తరువాత ప్రభు రాత్రి భోజనమునకు ముందేఅతడు వెళ్లి పోయాడు (మత్తయి 26:20–28; మార్కు 14:17–25; లూకా 22:14–23; యోహాను 13:2). దీని కంటే ముందే అతడు యూదుల నాయకులతో యేసును అప్పగించుటకు ఒప్పందము కుదుర్చు కొన్నాడు.

## యేసును అప్పగించుట

లాజరు, మార్తల యొక్క సహోదరి యగు మరియ మిక్కిలి విలువైన అచ్చ జటా మాంసి అత్తరుతో యేసు యొక్క పాదములు కన్నీళ్లతో తుడిచి ఆయన తల మీద ఆ అత్తరును పోసెను. ఒక సంవత్సర కాలము జీతముతో ఆ అత్తరు విలువ సమానము. దానిని ఇస్కరియోతు చూచి ఈ అత్తెరెందుకు మూడు వందల దేనారములకు అమ్మి బీదలకియ్య లేదనెను (యోహాను 12:1–7).

ఈ సంఘటన తరువాత యూదులతో యేసును అప్పగించుటకు ఒప్పందము కుదుర్చుకొనుటకు యూదా నిష్క్రమించె నని మార్కు తెలియజేసాడు (మార్కు 14:10,11). యేసు అతని మందలించిన తరువాత అతడా పనికి పూనుకొనెననుట సాధ్యమే. మరియు ధనాశ కూడ అతని చర్యకు కారణమై యుండెను. తానను కొన్నట్లుగా యేసు ఇశ్రాయేలీయులకు రాజ్యము నప్పగింపబోవుట లేదని యూదా తలంచి ఆయనకు ద్రోహము చేసెనని కొందరు తలంతురు (మత్తయి 20:20–23; 24:21; అపొ.కా. 1:6). ఇట్లనేకరీతులుగా మనం ఊహించుకొన వచ్చును. గాని నిజానికి అతడెందుకు యేసుకు ద్రోహము చేసాడో మనకు తెలీదు (లూకా 22:3; యోహాను 13:2,27).

ప్రధాన యాజకులు, శాస్త్రులు కూడ యేసును చంపవలెనని ఏకీభవించిరి గాని ఆయన జన సమూహముల నుండి వేరుగా. యున్నప్పుడా పని గావించ తలంచిరి (మత్తయి 26:2–5). యేసుకు సన్నిహితముగా యున్న వారే ఆ పని చేయుటకు వీలగును. యూదా తనకు తానే వారికి సహాయపడుటకు ముందుకు వచ్చినందున యూదుల నాయకులు సంతోషించిరి. యేసును వారికి అప్పగిం

చుటకు వారు కేవలం ముప్పది వెండి నాణెములకే కుదుర్చుకొనిరి (మత్తయి 26:15–16). అట్లగునని ముందుగానే ప్రవచింపబడెను (జెకర్యా 11:12–13).

యేసు అపొస్తలుల పాదములు కడిగిన తరువాత వారిలో ఒకడాయనను అప్పగించునని ప్రభువు వారికి చెప్పెను (మత్తయి 26:20–25; 14:17–21; లూకా 22:21–23). వారు యూదాను శంకించలేదు. పేతురడిగిన ప్రశ్నకు జవాబిస్తు యేసు, "నేనొక ముక్క ముంచి యెవనికిచ్చెదనో వాడే అని చెప్పి" దానిని ఇస్కరియోతు యూదాకిచ్చెను (యోహాను 13:21–26). తదుపరి వెంటనే యూదా అక్కడ నుండి నిష్క్రమించెను (యోహాను 13:27–29).

యేసు జన సమూహములతో కాకుండా ఒంటరిగా యుండునప్పుడా యనను అప్పగించుటకు యూదా నిశ్చయించకొనెను (లూకా 22:6). అది ఒలీవల కొండపై గెత్సమనే వనములో జరిగెను (మత్తయి 26:36; యోహాను 18:1). యేసు ఆ వనములో ప్రార్థన ముగించుకొనిన వెంటనే యూదా ప్రధాన యాజకులతోను, అధికారులతోను, సాయుధులైన మరికొందరితోను యూదా వచ్చెను. యేసును ముద్దు పెట్టుకొని అతడాయనను వారికప్పగించెను (మత్తయి 26:49; మార్కు 14:45; లూకా 22:48).

యిది జరిగిన తరువాత యూదా ఎక్కడికి పోయెనో యేమి చేసెనో వెంటనే మనకు తెలియదు. యేసుకు విమర్శ జరుగుచుండగా అతడక్కడ యుండెనా? ఆయనకు మరణశిక్ష విధింపబడెనని అతడెట్లెరిగెను?

## యూదా మరణము

యేసును సిలువ వేయవలెనని పిలాతు తీర్పు ఇయ్యకముందు ఆయనకు జరుగుచున్న విమర్శ యొక్క పర్యవసాన మెట్లుండునో యూదా గ్రహించుకొనెను. యేసును అప్పగించినందున అతడు మారు మనస్సు పొందలేదు గాని అతడు దానిని గూర్చి చింతించెను. అతడు తన హృదయములోనికి సాతాను ప్రవేశించు నట్లు వానికి తావిచ్చెను.

యేసును అప్పగించుటకు తానెవరితో ఒప్పందము చేసికొనెనో వారి యొద్దకు అతడు వచ్చి వారిచ్చిన ముప్పది వెండి నాణెములను తిరిగి యిచ్చుటకు ప్రయత్నించాడు. దానిని వారంగీకరించ నందున దేవాలయములో వాటిని పడవేసి పోయి ఉరి వేసుకొని చచ్చెను (మత్తయి 29:3–5). ప్రధాన యాజకులు ఆ డబ్బును కానుకల పెట్టెలో వేయుటకు నిరాకరించిరి. ఏలయనగా అది రక్తపు క్రయధనము. దానితో పరదేశులను పాతి పెట్టుటకు ఒక పొలమును కొనిరి (మత్తయి 27:7–9). ఆ పొలము అకెల్దమ అనబడియున్నది; దానికి రక్త భూమి యని అర్థము. అతడు ఉరిపోసు

కొన్నప్పుడు తలక్రిందులుగా పడి నడిమికి బద్ధలైనందున అతని పేగులన్నియు బయటికి వచ్చి చచ్చెను (అపొ.కా.1: 18–19).

### గమనించదగిన అంశములు

యూదా ఇస్కరియోతు జీవితము నుండి మనము కొన్ని పాఠములను నేర్చు కొనవచ్చును.

1) దేవుని భవిషత్ జ్ఞానమునకు యూదా ఒక ఉదాహరణగా యున్నాడు. దావీదు ద్వారా యూదా యేసును అప్పగి స్తాడని దేవుడు ముందుగానే మనకు తెలియపరచారు (కీర్తన 41:9; యోహాను 13:18). అతని స్థానమును వేరొకడు భర్తీ చేయునని ముందుగానే దేవుడు తెలియజేసారు (కీర్తన 69:25; అపొ.కా. 1:20). యేసును అప్పగించుటకు అతడు పొందిన సొమ్మును గూర్చి, దానితో కొనబడే అకెల్దమ అను పొలమును గూర్చి ముందుగనే ప్రవచింపబడెను (జెకర్యా 11:12,13; అపొ.కా.1:19).

2) ప్రజల యొక్క హృదయాలోచన లను, సంకల్పములను యేసు ఎరిగి యుండెను. యూదా ఆయనను అప్పగించునని యేసు ఎరిగియుండినను ఆయన అతని అపొస్తలుడుగా యుండుటకు పిలిచెను. అతడాయనకు విరోధియైన 'సాతాను' అని ఆయన ఎరిగియుండెను (యోహాను 6:70). "తన్ను అప్పగింపబోవు వాడెవడో మొదటి నుండి యేసునకు తెలియును" (యోహాను 6:64). యేసు తన అపొస్తలుల పాదములు కడుగుచుండగా తన్ను అప్పగింపబోవు వాడెవరో ఆయన ఎరిగి యుండెను (యోహాను 13:11).

3) ప్రతివాడు యేసును గూర్చి ఎట్లు స్పందించాలో తానే నిశ్చయించు కొనవలెను. యేసు యొక్క బోధలను ఆయన చేసిన మహత్కార్యములను అపొస్తలులు తిలకించిరి. వారాయన యెడల నమ్మకముగా యుండిరి. సాతాను యొక్క శోధనను యూదా కూడా ఎదిరించియుంటే అతడు కూడా నమ్మకస్థునిగానే యుండేవాడు. అయితే తన నిశ్చయతను దేవుడు కాదుగాని సాతానే ప్రోత్సహించెను. ఏలయనగా కీడు చేయుటకు దేవుడెవరిని శోధించరు (యాకోబు 1:13–15).

4) ప్రజలు గైకొనే నిర్ణయాలను దేవుడెరిగి యున్నారు. గనుక ఆయన చిత్తము నెరవేర్చువారిని ఆయన ఎంచు కొనును (ఫిలిప్పీ 2:12–13). ఆయన ప్రతి వానికి స్వేచ్ఛ నిచ్చారు గనుక ఏ విషయములోను ఆయన ఎవరినీ బలవంతము చేయరు (యెహోషువా 24:15). దేవుని యొక్క భవిష్యత్ జ్ఞానమును బట్టి ఎవరాయన చిత్తము నెరవేర్చుదురో వారిని ఆయన ఎంచు కొనును. తల్లి గర్భమున పడకముందే ఆయన పౌలును తన పని కొరకు ఎంచు కొనెను (గలతీ 1:15). అతడాయన

చిత్తమునకు అవిధేయుడు కాడని ఆయన ఎరుగును (అపొ.కా.26:19).

5) ఎవడైనను దేవుని చిత్తమునకు వ్యతిరేకియైన యెడల అట్టివాడు జన్మించకుండుటయే వానికి మేలు. యేసు ఇట్లు చెప్పారు : "మనుష్య కుమారుని గూర్చి ఆయన పోవుచున్నాడు గాని యెవని చేత మనుష్య కుమారుడు అప్పగింపబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమ; ఆ మనుష్యుడు పుట్టియుండని యెడల వానికి మేలు" (మత్తయి 26:24). యూదా తన అతిక్రమము వలన తప్పిపోయి పోగొట్టుకొనెను. అతడు తన చోటికి నిత్య శిక్షకు పోయెను (అపొ.కా. 1:25).

6) ప్రతివానిని అపవాది శోధించునని గమనించాలి. యూదా అనుకరించడానికి యేసు ప్రభువు, అపొస్తలులు యుండిరి. అయినను అతడు యేసుకు విరోధముగా తిరిగాడు. అందువలన పౌలు క్రైస్తవులకు ఈ హెచ్చరిక యిచ్చుచున్నాడు : "తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" (1కొరింథీ 10:12). పడిపోయినవాని ఉదాహరణ ఇస్కరియోతు యూదా (అపొ.కా.1:25).

7) ఒకడు ఎంత గొప్ప బోధ విన్నను, ఎంత మంది మంచివారితో యున్నను, ఎన్ని మంచి కార్యములు చేసినను, అతనిని అపవాది శోధించడనే నిర్ధారణ యేమీ లేదు. అందువలన మన హృదయములను జాగ్రత్తగా కాపాడుకొనవలెను (సామె 4:23). యితరుల హృదయములో ఏమున్నదో మనకు తెలీదు. యూదా యొక్క మనస్సులో ఏమున్నదో అపొస్తలులకు కూడ తెలియదు.

మనము యేసు యొక్క బోధకు హృదయపూర్వకముగా లోబడాలి, ఆయన యందు సంపూర్ణ విశ్వాసముంచాలి (యోహాను 8:24), పాపముల విషయమై మారుమనస్సు పొందాలి (అపొ.కా.3:19). పాపక్షమాపణ నిమిత్తము నీటిలో ముంచడము పొందాలి (అపొ.కా. 2:38; 22:16). క్రీస్తు కొరకు మరణము వరకు నమ్మకముగా జీవించాలి (రోమా 6:4; 1కొరి 15:58). అప్పుడు నిత్య రక్షణ మనదగును.

– ఆవెన్ ఆల్‌బ్రయిట్

